ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-5-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 94 పేజీలు: 12 వెల: 6.50

విదేశాల్లో నిర్మించే సినిమాలపై 100% సుంకం: ట్రంప్

స్వల్పశ్రేణి క్షిపణి పరీక్షించిన పాకిస్థాన్ 9లో

## అకాల వర్ష బాధితులైన రైతులను ఆదుకుంటాం


సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

- పిడుగుపడి మృతిచెందిన వారికీ సాయం
- రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి
- మరో రెండు రోజులు అప్రమత్తం
- 2224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం
- కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గుర్రై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సిఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సిఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సిఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలుతీసుకోవాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనేవిడుదల చేయాలన్నారు.

**2,224 హెక్టార్లలో వరిపంట నష్టం**

అకాలవర్షాలతో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికా >>2

## భారత్‌కు రష్యా మద్దతు



### ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడిన పుతిన్

**మాస్కో, మే 5:** భారత్–పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ కాల్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోడీ, పుతిన్ పునరుద్ఘాటించారు. ఈ నెల 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై రష్యా అధ్యక్షుడికి మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ యేడాది రెండు దేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది.

పహల్గాంలోని బైసరన్ లోయలో గత నెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి తాము బాధ్యులమని పాక్ కేంద్రంగా ఉన్న లష్కరే తోయిబాకు చెందిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' బాధ్యత >>2

## సింహాచలం దుర్ఘటన: ఏడుగురు అధికారుల సస్పెన్షన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సింహాచలం దేవస్థానం దుర్ఘటనపై కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధారించిన కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దేవాదాయ, పర్యాటక శాఖకు చెందిన ఏడుగురు అధికారుల సస్పెన్షన్‌కు ఆదేశించింది. కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ప్రభుత్వ నిర్ణయించింది. కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణతో పాటు, ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలకు నిర్ణయం తీసుకుంది.

సింహాచలం దేవస్థానం ఇఇ సుబ్బారావు, ఇఇ శ్రీనివాసరాజు, ఎపిటిడిసి ఇఇ రమణ, సింహాచలం దేవస్థానం డిప్యూటీ ఇఇ కెఎస్ఎన్ మూర్తి, ఎపిటిడిసీ డిప్యూటీ ఇఇ ఎబివిఎల్‌ఆర్ స్వామి, ఎపిటిడిసీ ఎఇ మదన్ మోహన్, సింహాచలం దేవస్థానం జెఇ బాబ్జీలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

సింహాచలంలో గోడకూలిన ఘటనపై త్రిసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. కమిషన్ చైర్మన్, పురపాలక >>2

## 'గ్రీన్ ఎనర్జీ'లో భారీగా ఉపాధి కల్పన

### రాష్ట్రంలో 20 చోట్ల అత్యాధునిక ష్నైడర్ శిక్షణ కేంద్రాలు

### అనంతపురంలో పరిశోధన కేంద్రం

### మంత్రి లోకేష్ సమక్షంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ ఒప్పందం


సోమవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో ష్నైడర్‌తో ఎపిఎస్ఎస్డీసి అవగాహన ఒప్పందంచేసుకుంటున్న దృశ్యం

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఎపి ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ నడుమ ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఒయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి, 2027వరకు ప్రభుత్వ ఐటిఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేస్తారు. ఈ ల్యాబ్‌లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ. 5కోట్లు ఖర్చుచేస్తుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది.

మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి మేరకు రూ.15 కోట్ల అంచనాతో మంగళగిరిలో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కు కంపెనీ అంగీకారం తెలిపింది. అనంతపురంలో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేయనున్నారు, అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం చేస్తుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్‌శిలీ లంక, చిత్తూరు), 9ప్రభుత్వ ఐటిఐలు (అరకు, రాజమండ్రి (బాలికలు), నర్సీపట్నం,నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (బాలికలు), కడప (మైనారిటీలు),శ్రీశైలం), 7ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, >>2

## నేడు ఎపి ఇసెట్ పరీక్ష

### ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతి లేదు

**అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జెఎన్‌టియుఎ నిర్వహిస్తున్న ఎపిఇసెట్-2025 పరీక్ష మంగళవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జెఎన్‌టియుఎ విసి, ఎపిఇ సెట్ చైర్మన్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఎ సమావేశ మందిరంలో సోమవారం జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, పిఆర్‌ఒ ఓం ప్రకాష్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్ రావు మాట్లాడుతూ.. ఎపిఇ సెట్ 2025 పరీక్షల నిర్వహణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నిబంధనలను పాటించాలన్నారు. ప్రధానంగా ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదని గుర్తుంచుకోవాలన్నారు. రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 :00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఒక సెషన్, >>2

## నేడు, రేపు కోస్తా జిల్లాల్లో వానలు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ బెంగాల్ నుండి ఒడిశా తీరం మీదుగా ఉత్తర కోస్తా(ఏపీ)వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల సోమవారం అక్కడక్కడ వానలు పడ్డాయి. మంగు(ముసురు) వాతావరణం పలుప్రాంతాల్లో ఉన్నాయి.దాంతో నిన్నటి భారీ వానకు పంటలు దెబ్బతిన్న రైతులు ఆందోళనకు గురయ్యారు. అయితే వానలు పడకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.అయితే మంగళ,బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు,మిగిలిన చోట తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయవచ్చని తెలిపింది.

## కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ'

### స్పష్టం చేసిన వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సొంత భూమి ఉన్న రైతులే కాదు, కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ పథకం కింద సాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. ఒక్కో రైతు కుటుంబానికి 3 విడతల్లో రూ.20 వేల చొప్పున అందజేయ నున్నట్లు వివరించారు.ఇందుకు సంబంధించి కీలకంశాలను కచ్చితంగా పాటించాలన్నారు. వాటన్నింటిని ఆయన వ్యవసాయశాఖ ద్వారా విడుదల చేసిన సమాచార పత్రంలో వివరించారు.. పీఎం కిసాన్ కింద ఇచ్చే రూ.6 వేలతో కలిపి ఈ మొత్తాన్ని జమ చేయనుంది. అటవీ భూములపై హక్కు కలిగిన వారినీ అర్హులుగా గుర్తించనుంది. వ్యవసాయ ఉద్యాన పట్టు సహాయకులతోపాటు తహసీల్దారు మండల వ్యవసాయాధికారి తమ పరిధిలోని రైతుల వివరాలను పరిశీలించి ధృవీకరించి అర్హుల జాబితాలను ఈ నెల 20 లోగా అన్నదాత సుఖీభవ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించింది. పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ శాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. భర్త భార్య పిల్లలతో కూడిన కుటుంబం యూనిట్‌గా పథకం అమలు చేయనుంది. పిల్లలకు వివాహమైతే వారిని ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి సాయం అందిస్తారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టుకు సంబంధించిన పంటల సాగుదారులకూ >>2

## రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'



### భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ కీలక ఆదేశాలు

### యుద్ధ సన్నద్ధతకు సంకేతాలు!


**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో మే 7న మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. ఈ డ్రిల్ సమయంలో తీసుకోవలసిన చర్యలలో వైమానిక దాడుల హెచ్చరిక సైరన్‌లను అమలు చేయడం, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి పౌర రక్షణ అంశాలపై పౌరులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఉన్నాయి. క్రాష్ బ్లాక్అవుట్ చర్యలు, కీలకమైన ప్లాంట్లు మరియు సంస్థాపనలను ముందస్తుగా మభ్యపెట్టడం మరియు తరలింపు ప్రణాళికలను నవీకరించడం మరియు వాటి రిహార్సల్ వంటి ఇతర చర్యలు ఉన్నాయి. ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు, ఎక్కువగా పర్యాటకులు మరణించడంతో, భారతదేశం ప్రతిఘటనల కోసం తన ఎంపికలను పరిశీలిస్తున్నందున, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి రక్షణ అధికారులతో సహా ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా హోంశాఖ అన్ని రాష్ట్రాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఈనెల 7వ తేదీ ఈ డ్రిల్ >>2

## లిక్కర్ కేసు: ముగ్గురు నిందితులకు చుక్కెదురు

**విజయవాడ,మూ5,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురు దెబ్బతగిలింది. వారికి ముందస్తు బెయిల్ ఇవ్వడానికి సుప్రీం కోర్టు అంగీకరించలేదు. ఈ కేసులో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న కృష్ణమోహనరెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పకు మధ్యంతర ఉపశమనానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. తమకు ఈకేసులో సంబంధంలేకున్నా ఇరికించారని వీరు అత్యున్నత న్యాయస్థానంలో తమ న్యాయవాదుల ద్వారా వాదించారు. కేసుపై హైకోర్టులో 7వ తేదీన విచారణ ఉన్నందున జోక్యం చేసుకోవడానికి సుప్రీం కోర్టునిరాకరించింది. ఈ కేసుతదుపరి విచారణ 8వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.అదే రోజు మిథున్‌రెడ్డి బెయిలుపైన విచారణ చేస్తామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

## సంతృప్తి పెంచే పథకాలు అమలు

### యేడాదిలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టు: మంత్రి పార్ధసారధి



**సచివాలయం,మే 5,ప్రభాతవార్త :** ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా ప్రభుత్వపథకాల అమలు తీరును మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల,గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజలు సంతృప్తి,ప్రభుత్వ సేవలను ఎంత మెరుగ్గా అందించబడుతున్నాయి అనే ఆలోచనలతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆర్టీజిఎస్,ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరుపై ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.అధికారులు ప్రజలను ఏ విధంగా అయిన ఇబ్బందులకు గురిచేస్తున్నారాఅనే పలు అంశాలపై ఐవిఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా కొన్ని వేలమంది లబ్దిదారులను ఇంటర్యూ చేసి నివేదికలను సేకరించడం జరుగుతుందన్నారు.గత కొన్ని మాసాలుగా సేకరించిన నివేదికలను పరిశీలిస్తే ప్రజల సంతృప్తి స్థాయి క్రమేణా పెరుగుతూ వస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయ దృక్కోణంలో కొంతమంది లబ్దిదారుల ప్రవర్తన ఏ విధంగా ఉన్నా సరే,వారిని శాంతపరుస్తూ వారి సంతృప్తి స్థాయిని కూడా మెరుగుపర్చాల్సిన బాద్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.


**ప్రాజెక్టు 5.00లక్షలు**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదేళ్ళలో 20లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని,ఆ >>2

## పిల్లల పుస్తకాల మోత బరువు తగ్గింపు!

### ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు

**విజయవాడ.మే5,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి రూపు మారిన కొత్త పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రాలకు చేరాయి. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నారుల పుస్తకాల సంచి (బ్యాగ్) బరువును తగ్గిస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగావిద్యాశాఖమంత్రి లోకేశ్‌హామీ ఇచ్చారు. అన్నట్లు అధికారంలోకి రాగానే ఆ దిశలో లోకేష్ చర్యలు తీసుకున్నారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పుస్తకాల బరువును తగ్గించేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రణాళిక రూపొందించింది. సెమిస్టర్ల వారీగా అన్ని పుస్తకాలను కలిపి ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురావాలని నిర్ణయించింది. అందులో >>2



జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకటని సోమవారం న్యూఢిల్లీలో రక్షన మంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

# పథకాలు అమలు

>>లక్ష్య సాధనలో భాగంగా ఏడాది కాలంలో 5లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు 5.00 లక్షల వినూత్నమైన కార్యాచరణను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోని గ్రాడ్యుయేట్స్ అందరికి ఒక స్కిల్ టెస్టు పెట్టి వారి స్కిల్స్‌ను అంచనా వేసి,అందుకు తగ్గట్టుగా వారికి రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో పరిశ్రమల్లో ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అయితే సైన్స్,ఇతర విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ అందజేయాల్సిన అవసరాన్ని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఇందుకై రియల్ టైమ్ ఎక్స్‌ట్రాక్షన్ ఆఫ్ జాబ్ డాటా యూజింగ్ యాప్స్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.

**రియల్ టైమ్ గవర్నెన్స్ ధరఖాస్తులు సకాలంలో పరిష్కారం...**

రియల్ టైమ్ గవర్నెన్సు,వాట్సాయాప్ గవర్నెన్సు అంశాలపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించడం జరిగిందని,జనవరి 30నుంచి ఏప్రిల్ 25మధ్యకాలంలో దాదాపు 73.1లక్షల ధరఖాస్తులు అందాయని,వాటిలో 36.38లక్షల దరఖాస్తులను విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని మంత్రి తెలిపారు.వారానికి దాదాపు 7లక్షల దరఖాస్తులు వస్తున్నాయని,వాటిలో 50శాతం వరకు విజయవంతంగా పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రైతులు ఎవరూ ఆందోళన చేందాల్సిన పనిలేదని,రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు.అన్నిజిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆదివారం కురిసిన వర్షం వల్ల ఏమైనా పంట,ఆస్తి,ప్రాణ నష్టాలు జరిగినట్లయితే మంగళవారానికల్లా సంబంధిత నివేదికను ప్రభుత్వానికి పంపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.విపత్తుల నిర్వహణ నియమ నిబంధనల మేరకు మానవ,పశు నష్టాలకు సంబందించి నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని విపత్తుల నిర్వహణ సంస్థను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# నేడు ఎపి ఇసెట్ పరీక్ష

>> మధ్యాహ్నం 2:00 నుంచి సాయంత్రం 5:00 వరకు రెండో సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు చేరుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి అభ్యర్థి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారం, బ్లూలేదా బ్లాక్ పాయింట్ పెన్ను, ఐడెంటీ కార్డును తీసుకెళ్లాలని ఇందులో ఏ ఒక్కటి లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లరాదని సూచించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు ఎట్టిపరిస్థితుల్లోనూ అభ్యర్థులను బయటకు పంపడం ఉండదని గుర్తించాలన్నారు.

# అధికారుల సస్పెన్షన్

>> శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ సిఎం చంద్రబాబుకు ప్రాథమిక నివేదిక అందించారు. ఏప్రిల్ 30 తేదీన చందనోత్సవం రోజు భారీ వర్షానికి సింహాచలంలో గోడకూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు.తాత్కాలికంగా నిర్మించిన గోడకు పునాది కూడా లేదని కమిషన్ ప్రాథమిక నివేదికలో పేర్కొంది. భారీ వర్షం కారణంగా పెద్ద ఎత్తున నీరు, బురద చేరి బరువు కారణంగా గోడ కూలినట్టు కమిషన్ అభిప్రాయపడింది. గోడ దిగువకు నీరు వెళ్లేందుకు లీప్ హోల్స్ కూడా లేవని నివేదికలో వెల్లడించారు.

# రేపు రాష్ట్రాల్లో 'మాక్ డ్రిల్స్'

>> నిర్వహించాలని సూచించింది. 1971 యుద్ధసమయంలోనే ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించింది. వైమానిక దాడుల హెచ్చరిక సైరన్లు, పౌరులు, విద్యార్థులకు స్వీయరక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్‌ఔట్ కార్యాచరణ, యుద్ధ సన్నద్ధత చర్యల్లో ముందుగానే ఆప్రాంతాలనుంచి పౌరులను ఖాళీచేయించడం వంటి రిహార్సల్స్ నిర్వహించాలని సూచించింది. ఇప్పటికీ పాకిస్థాన్ సరిహద్దుల్లో కాల్పుల విరమణను ఉల్లంఘించిందని, సరిహద్దుల్లోని భారత్ చెక్‌పోస్టులపై కాల్పులుజరుపుతున్నదని అధికారులు గుర్తించారు. అయితే అందుకు ధీటుగా భారత బలగాలు కూడా స్పందించినట్లు తేలింది. గడచిన 11 రోజులుగా ఇలా కాల్పులకు తెగబడుతోంది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌ప్రాంతంలో రాత్రివేళల్లో పూర్తిగా లైట్లను కూడా ఆర్పివేసారు. పంజాబ్ రాష్ట్ర విద్యుత్‌కార్పొరేషన్‌కు విన్యాసాల సమయాల్లో కరెంట్ కట్‌చేయాలని లేఖలురాసారు.ప్రధానిమోడీ ఇప్పటికే త్రివిధ దళాధిపతులతోసమావేశం నిర్వహించారు. హోం, రక్షణశాఖ మంత్రులతో భేటీ అయ్యారు. ఎన్ఎస్ఎ అజితధోబాల్‌తో కూడా చర్చలుజరిపారు. తాజాగా రక్షణశాఖ కార్యదర్శి రాజేష్‌కుమార్‌సింగ్‌తోకూడా సమావేశం కావడం యుద్ధసన్నద్ధతను సూచిస్తోంది. 1960లో జరిగిన సింధుజలాల ఒప్పందం ను తాత్కాలికంగా రద్దుచేసి జలాలను నిలిపివేసిన భారత్ 1965, 1971 యుద్ధసమయాల్లోను, 1999 కార్గిల్ వివాదంలోకూడా జలాలను నిలిపివేయలేదు. ఈసారి కఠిన కార్యాచరణ అమలుచేస్తోంది. 2003లో జరిగిన సిమ్లా ఒప్పందాన్ని కూడా పాకిస్థాన్ ఉల్లంఘిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంగించింది. వాస్తవాధీన రేఖవెంబడి ఇరుదేశాలు కూడా కాల్పుల విరమణ పాటించాలని నాటి ఒప్పందంలో సారాంశం.

# వర్క్‌ఫ్రం హోం ఉద్యోగాల కల్పన వేగవంతం చేయాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితులు ఉండకూడదని, ప్రభుత్వ సేవలన్నీ పౌరులకు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కార్యకలాపాలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలు ప్రభుత్వం నుంచి అన్ని సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేలా విస్తృతంగా దీని గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం అన్ని సేవలు కూడా ప్రజలు ఎలాంటి అవరోధాలు లేకుండా ఆన్‌లైన్‌లో పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ కూడా ఈ దిశగా తమ కార్యకలాపాలను మెరుగుపరచుకోవాలన్నారు. డేటా లేక్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. డ్రోన్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు కల్పించాలని, ప్రజలు డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా ఎన్ని యూస్ కేసెస్ అందించగలమనేది ప్రజలకు వివరించి వారు ఆయా సేవలు పొందగలిగే ఏర్పాట్లు చేయాలన్నారు. యూస్ కేసెస్ అందించే సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో ఒక వర్క్‌షాపు పెట్టి ప్రభుత్వ శాఖలు, అధికారులకు కూడా దీనిపైన అవగాహన పెరిగేలా చేయాలని సూచించారు. దోమల నివారణకు పురపాలక శాఖ, ప్రజారోగ్య శాఖలు డ్రోన్‌లను ఎక్కువగా వినియోగించాలని సీఎం ఆయా శాఖల అధికారులకు సూచించారు. వర్క్‌ఫ్రం హోం కార్యక్రమం కూడా వేగవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీన్ని నిరంతరం ప్రమోట్ చేస్తూ ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. రాబోయే మూడు సంవత్సరంలో ఎన్ని ఉద్యోగాలు అందుబాటులోకి రాగలవు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించగలం, వారికి ఎలాంటి నైపుణ్యాలు అవసరమనేదానిపై సమగ్ర కసరత్తు చేయాలన్నారు. అవసరమైతే ఒక కన్సల్టెన్సీ కూడా నియమించుకోవాలని సూచించారు. వర్క్‌ఫ్రం హోం చేయడానికి అందుబాటులో ఉన్న మానవ వనరులకు నైపుణ శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ డేటా లేక్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 273 రకాల సేవలు అందిస్తున్నామని, జూన్ 12వ తేదీలోపు 370 నుంచి 380 సేవలను అందిస్తామని చెప్పారు. ఆర్టీజీఎస్‌లో అవేర్ హబ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను అధ్యయనం చేసి సేవలు అందజేస్తామని తెలిపారు.

# పిల్లల పుస్తకాల మోత బరువు తగ్గింపు!

>> భాగంగా ఒకటి, రెండు తరగతులకు సంబంధించి మొదటి సెమిస్టర్ లో అన్ని సబ్జెక్టులను కలిపి కేవలం ఒకే పాఠ్యపుస్తకంగా తీసుకురానున్నారు. దీనికి అదనంగా మరో వర్క్‌బుక్ సైతం ఉంటుంది. ఇక రెండో సెమిస్టర్‌లోనూ అన్ని సబ్జెక్టులకు కలిపి ఒక పాఠ్యపుస్తకంగా ఇస్తారు. అలాగే వర్క్‌బుక్ ఉంటుంది. దీనిపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో నిర్వహించిన చర్చల్లో పాఠశాల విద్యాశాఖ అధికారులు వచ్చే సంవత్సరం నుంచి అమలు చేయనున్న పలు అంశాలను వివరించారు. 3-5 తరగతులకు మొదటి సెమిస్టర్‌లో భాష సబ్జెక్టులు అన్నీ కలిపి ఒక పుస్తకం, వర్క్‌బుక్, ఇతర సబ్జెక్టులన్నీ కలిపి మరో పుస్తకం, వర్క్‌బుక్ ఇస్తారు. 9, 10 తరగతుల్లో ప్రస్తుతం ఉన్న హిందీ పాఠ్యపుస్తకాన్ని తొలగించి, రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి రూపొందించిన పాత పుస్తకాన్ని తీసుకొస్తారు. అందుకు అనుగుణంగా 1,2 వ తరగతులకు సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్య పుస్తకంలో, అదే విధంగా దానికి సంబంధించిన వర్క్ బుక్‌లను కలిపి మరొక దానిలో నూతనంగా ముద్రించారు. అంటే ఇక మీదట విద్యార్థులకు రెండు పుస్తకాలు మాత్రమే తమ సంచిలో తీసుకెళ్లాల్సి ఉంటుంది.



సోమవారం పోలవరం ప్రాజెక్టు వద్ద పరిశీలిస్తున్న అంతర్జాతీయ నిపుణుల బృందం

# పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన అంతర్జాతీయ నిపుణుల బృందం

**విజయవాడ,మే 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. ఇక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ బృందం తగు సూచనలు సలహాలను జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు ఇవ్వనుంది. అంతర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి,సీన్ హించ్ బెర్డర్,జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటు పిపిఎ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం,కేంద్ర జల సంఘం అధికారులు,సరబ్జిత్ సింగ్ భక్షి,రాకేష్,అశ్వనీకుమార్ వర్మ,గౌరవ్‌తివారీ,హేమంత్ గౌతం,సిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్‌కుమార్ సోలంకి పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రాజెక్ట్ సిఇ కె.నర్సింహమూర్తి,ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు పనుల పురోగతిని వారికి వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు,ఎగువ కాఫర్ డ్యాం పటిష్టతపై ఆరా తీశారు.కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఎపి ప్రభుత్వం లేఖ రాసింది. ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో పేర్కొంది. పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో వివరించింది. ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఎపి ఇఎన్‌సి కోరారు. ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# భారత్, బంగ్లా మత్స్యకారులు పరస్పరం సహకరించుకోవాలి

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఇటీవల జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత , డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టుచేశారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్య కారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సిఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ,కేంద్రమంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.తమిళనాడు సిఎం స్టాలిన్ ఈ అంశంపై ఇప్పటికే పరిష్కార దిశలో వ్యవహరిస్తున్నారనే విశ్వసిస్తున్నామన్నారు.

# 8న విశాఖలో తలసేమియా రన్

## పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి



**విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమోతోంది. 2025జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ 'తలసేమియా రన్‌వైజాగ్' ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్‌లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్‌లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా పేర్లు నమోదు చేసుకోవచ్చు. ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు +919652974235/ 9100433499 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

# 'అన్నదాత సుఖీభవ'

>> పథకం వర్తిస్తుంది. ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో ఉన్నవారికి పథకం వర్తించదు. తాజా, మాజీ లోక్‌సభ్, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్ పర్సన్లు తదితర రాజ్యాంగబద్ధ పదవులు నిర్వహించిన/నిర్వహించే వారు అర్హులు కాదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, కార్యాలయాలు, శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు స్థానిక సంస్థల్లో శాశ్వత ప్రాతిపదికన పనిచేసేవారికి పథకం వర్తించదు. నెలకు రూ.10 వేలు, ఆపైన పెన్షన్ తీసుకునే వారూ అర్హులు కాదు. మల్టిటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4 గ్రూప్ డి ఉద్యోగులకు మినహాయింపు ఇచ్చారు. వైద్యులు, ఇంజినీర్లు న్యాయవాదులు ఛార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్కిటెక్టులు, నమోదైన ఇతర వృత్తి నిపుణులూ అర్హులు కాదు. గత సంవత్సరంలో పన్ను చెల్లించిన వారూ పథక ప్రయోజనాలు అందుకోలేరు. వ్యవసాయ భూముల్ని వ్యవసాయేతర భూములుగా మార్చినా పథకం వర్తించదు. పిఎం కిసాన్‌నూ సంతృప్తికర స్థాయిలో అమలు చేసేందుకు వీలుగా జాబితాలను నవీకరించాలని కేంద్రం ఆదేశించింది. మే ఆఖరులోగా ఈ జాబితాలనూ సిద్దం చేయనున్నారు. చనిపోయిన వారిపేర్ల తొలగింపు, భూ రికార్డులకు అనుగుణంగా లబ్దిదారుల నమోదు రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాలు సరిదిద్దాలి. గిరిజనశాఖతో సమన్వయంచేసుకుంటూ అటవీహక్కులచట్టం, ఆది వాసీ గిరిజనులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించింది.

**ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తాం**

రాష్ట్రంలోని ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనలో పండించిన పంటలకు మద్దతు ధర కల్పించకుండా రైతుల నుంచి కమీషన్లు తీసుకున్న నీచ చరిత్ర వైకాంగ్రెస్ పార్టీ నేతలది అని ఒక ప్రకటనలో విమర్శించారు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలన్నా వైఎస్సార్సీ నేతలకు జె ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి గతంలో ఉందని ఆరోపించారు. నేడు పంటలను నేరుగా అమ్ముకోవడంతోపాటు 24గంటల్లోపు చెల్లింపులు చేస్తూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మార్కెట్‌లో ధర తక్కువ ఉన్న పంటలకు మార్క్‌ఫెడ్, ఇతర శాఖలద్వారాకొనుగోలు చేస్తూ రైతులను ఆదుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షపాతంగా వ్యవహరిస్తోందన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు.ఏ ఒక్క రైతుకు నష్టం జరుగనివ్వమన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 06-05-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
నవమి ఉ.8.40
మఖ మ.3.55
వర్జ్యం రా.12.43-రా.2.29
దు.ఉ.8.15-9.06, 2) ఉ.11.36-మ.12.27
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో కొత్త బాధ్యతలు పెరిగినాయి. సమర్థవంతంగా నిర్వ హిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు నిలకడగా ఉండవు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:**వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**సింహం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** సంతానం విద్యావకాశాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**తుల :**వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో పురోభివృద్ధి సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** కుటుంబంలో కొన్ని చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వాహనసౌఖ్యం.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. ఉద్యోగాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. ధన, వస్తు లాభాలు.

**మీనం :** స్థిరాస్తి అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగాలలో గందరగోళం తొలుగుతుంది. వ్యాపారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రైతులను ఆదుకుంటాం

>> రులు సిఎంకు వివరించారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సిఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

**అధికారులు మానవీయ కోణంతో పనిచేయాలి**

విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మానవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్‌హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

**విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినంద**

అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలకు సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి తోటలు నేలకొరిగాయి. మొక్కజొన్న రైతులు నిండా మునిగారు. భారీ గాలులు వీయడంతో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ఆర బెట్టిన పసుపు పంట వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ఈ విషయంలో రైతులకు ప్రయోజనం కలిగించే దిశలో చర్యలు ఉండాలన్నారు. అలాగే తడిసిన ధాన్యం కొనుగోళ్లపై నిర్ణయంతీసుకుంటాం. 24శాతం తేమఉన్నా ధాన్యం కొనుగోళ్లుచేసేలా మిల్లర్లకు కచ్చితమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం మిల్లరు ద్వారానే కొనుగోలు చేయించాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు వ్యవహరించాలి. ప్రభుత్వానికి, రైతాంగానికి మధ్య వారధిలా మారాలి. అంతే తప్ప మబ్బులు పట్టాయని హడావుడి చేసి, ప్రభుత్వం ఇచ్చిన గోతాలు రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోం. రైతులకు అండగా నిలబడితే మీతోపాటు కలిసి నడుస్తాం. ఎటువంటి సమస్య తలెత్తినా క్షేత్రస్థాయిలో పని చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# భారీగా ఉపాధి కల్పన

>> అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ మేనేజింగ్ డైరెక్టర్ దినిపీ జి.గణేష్ కుమార్, ఏపీఎస్ ఎస్ డీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్, ష్నైదర్ ఎలక్ట్రిక్ ఇండియా కంట్రీ హెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శర్మ, సీనియర్ జనరల్ మేనేజర్ రిచా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 61వ రోజు ప్రజాదర్బార్**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకానికి మొదటి రోజు నుంచి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు ఉదయం ఉండవల్లి నివాసంలో 61వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలు విన్నవించేందుకు వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సామాన్యులు ఉండవల్లి నివాసానికి తరలివచ్చారు. పెన్షన్, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, వైద్య, ఆర్థికసాయం కోసం పెద్దఎత్తున ప్రజాదర్బార్‌కు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా విన్నపాలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని అంబేద్కర్ యూనివర్సిటీలో పనిచేస్తుండగా తన భర్త విద్యుత్ షాక్‌కు గురై 2020లో మరణించాడని, కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని చిలకపాలెం గ్రామానికి చెందిన డి.రేవతి మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, తన ఇద్దరు పిల్లల చదువుల కోసం తనకు ఏదైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# భారత్‌కు రష్యా మద్దతు

>> ప్రకటించుకుంది. దీని భారత్ ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఇక ఈ ఘటన తర్వాత పాక్ నడ్డి విరిచేలా భారత ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఈ నేపథ్యంలో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రికత్తలు నెలకొన్నాయి. ఈ ఉద్రిక్తతల వేళ.. ఐరాస భద్రతా మండలిలో సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలోనే పుతిన్ ఫోన్ చేశారు. ఇంతకుముందు పహల్గాం ఘటన తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ప్రధాని మోడీకి పుతిన్ లేఖ రాశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి క్రూరమె

6-5Pg3exHMNWJQE.qxd:6-5Pg3exHMNWJQE.qxd 06/05/25 11:57 PM Page 1



# టెక్ హబ్‌గా ఆంధ్ర..

## సిఇఒలా సిఎం చంద్రబాబు!



- తాను సైతం ఆశ్చర్యపోయానన్న ప్రధాని మోడీ
- క్వాంటమ్ వ్యాలీగా అమరావతి, సైబరాబాద్‌కి దీటుగా విశాఖ,
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..

**విశాఖపట్నం, మే5, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక విశిష్ట వ్యక్తిత్వం ఆయనది. రాజకీయవేత్తలే కాదు, ఉన్నతాధికారులు సైతం ఆయనను ముఖ్యమంత్రిగా కన్నా సీఈవోగా పోలుస్తారు. ఇది ఆయన పరిపాలనా శైలిని, విజన్‌ని చూపిస్తుంది. సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా, చంద్రబాబు రాష్ట్రాన్ని ఒక సంస్థలా నడిపే విధానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హైదరాబాద్‌ను సమాచార సాంకేతిక హబ్‌గా మార్చడం, అమరావతి రాజధాని నిర్మాణ ప్రణాళికలు ఆయనలోని సీఈవో ఆలోచనలను ఎత్తి చూపుతాయి. అలాగే ఆయన తెచ్చిన ఆర్థిక సంస్కరణలు, సాంకేతికతపై దృష్టి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రత్యేక శైలి చంద్రబాబును రాజకీయ నాయకుడిగా కన్నా సీఈవోగానే ఫోకస్ చేస్తాయి. పాలనలో ఈగవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, సాంకేతికతను విస్తృతంగా వినియోగించారు. 1990ల చివరిలో హైదరాబాద్‌లో సైబరాబాద్ నిర్మాణం, మైక్రోసాఫ్ట్ వంటి అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం ఆయన ప్రత్యేకతను చాటుతాయి. అమరావతి శంకుస్థాపన కార్యక్రమం, విద్యుత్ సంస్కరణలు కూడా ఆయన దీర్ఘకాలిక లక్ష్యాలను, విజన్‌ను సూచిస్తాయి. చంద్రబాబు సీఈవో శైలి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆయన వినూత్న ఆలోచనలు, సాంకేతికతపై దృష్టి రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయి. టెక్ హబ్‌గా ఆంధ్రా ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు టెక్ హబ్‌గా మారిపోతుంది. స్టార్టప్‌లు, ఐటీ కంపెనీలను తేవడంలో సీఎం చంద్రబాబుకు ఉన్న అనుభవం, పరిచయాలు రాష్ట్ర రూపురేఖలను మార్చేస్తున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా టెక్ సీఈవోగా మారి దేశవిదేశాల్లో టెక్నాలజీని, నూతన ఆవిష్కరణలను ప్రమోట్ చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి), ఎడ్జ్ కంప్యూటింగ్, లేదా అమీబా వంటి టెక్నాలజీలకు ఏపీని హబ్‌గా తయారు చేస్తున్నారు. సైబర్ హైదరాబాద్‌లా అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా మారుస్తామని కూడా సీఎం చంద్రబాబు తరచుగా చెబుతున్నారు. చంద్రబాబు గంటల తరబడి ల్యాప్‌ట్యాప్‌ను, మొబైల్‌ను వాడకపోయినా కానీ రాష్ట్ర ఐటీ యంత్రాంగానికి మాత్రం చెమటలు పట్టిస్తు న్నారు. తాజాగా అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమంలో ప్రధాని మోదీ సైతం చంద్రబాబును ఆకాశానికి ఎత్తేసిన విషయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా తాను తొలిసారి బాధ్యతలు స్వీకరించినప్పుడు చంద్రబాబు విజన్ చూశానని, ఆయ సైబరాబాద్‌ను నిర్మిస్తున్నప్పుడు ఆశ్యర్య పోయానని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ సంస్థలా సచివాలయం! ప్రస్తుతం వెలగపూడిలోని ఏపీ సచివాలయం ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు రూమ్‌ను తలపిస్తోందని పెట్టుబడిదారులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ సంస్థకు సీఈవోగా కనిపిస్తున్నారంటున్నారు. ప్రజలకు సేవలను అందించడంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా ఉత్తమంగా ఉపయోగించుకోవాలో చంద్రబాబు అధికారులకు తరుచూ చెబుతుంటారు. ఎంతోమంది రాజకీయ నాయకులు పేదరికం, నిరుద్యోగం, అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడుతుంటారు. కానీ సీఎం చంద్రబాబు మాత్రం ఏఐ వంటి టెక్నాలజీలపై ఫోకస్ పెట్టి, సాంకేతికతతో సంక్షేమాన్ని అర్హులందరికీ అందించడం ఎలాగో చేసి చూపించారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత

## - వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణబాబు

**కుప్పం,మే 5 ప్రభాతవార్త** ప్రతి వ్యక్తి పుట్టుక నుంచి మరణించే వరకు వారి ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుంటుబసంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు పేర్కొన్నారు. సోమవారం ఆయన కుప్పంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్‌లతో కలసి కుప్పంలోని ఏరియా ఆస్పత్రిని పరిశీలించారు. గుడుపల్లె మండలం కనమనపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో రోగులకు నాణ్యమైన భోజనం, వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి వస్తున్న రోగుల వివరాలు, రక్త పరీక్షలపై వాకబు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో మోడల్ నియోజకవర్గంగా మార్చేలా టాటా హెల్త్ సంస్థ వారితో ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. త్వరలోనే కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఆరోగ్య స్థితిపై టాటా సంస్థ ద్వారా సర్వే చేపట్టి భ ద్ర పరచడం జరిగిందన్నారు. ఈ సమాచారం భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, ఏరియా ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా అత్యవసరమైన మందులు కొనుగోలు చేయాలని సూచించామని, కుప్పం ఏరియా ఆస్పత్రిలో అనస్తీషియా వైద్యుడి నియామకంపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో 3లక్షల జనాభా ఉన్నారని టాటా సంస్థ సర్వే సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం జరిగి ందన్నారు. 25మందిసిబ్బందితో కాల్ సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందని వీటిని స ంప్రదించి వైద్య సలహాలు పొందవచ్చన్నారు. కడ పి.డి. వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. వైద్య సూవల్లో లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. కుప్పంను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. కార ్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడల్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు, డిఎంహెచ్ఒ డా॥ సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, ఎంఎస్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



కుప్పం ఏరియా ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు

# ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

**శ్రీరంగరాజపురం, మే 5 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేయడానికి వెళ్ళి పనులు చేస్తున్న ఉపాధి కూలీలపై సోమవారం ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. ఒక్కసారిగా తేనెటీగలు కూలీలపై దాడి చేయడంతో కొంతమంది కూలీలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలంలోని ఏఎం పురం గ్రామ పంచాయతీ డిఆర్‌ఆర్ పురం పాపిరెడ్డిపల్లి దళితవాడకు చెందిన ఉపాధి కూలీలు ఉపాధి పనులు చేస్తుండగా తేనెటీగలు వారిపై ఒక్కసారిగా దాడి చేయడంతో ఈ ఘటన జరిగింది. ఎపిఒ లలిత వెల్లడించిన వివరాల మేరకు మండలంలోని దిగువ రిపుంజయరాజపురం దళితవాడకు చెందిన 27 మంది ఉపాధి కూలీలు సోమవారం ఉదయం 8 గంటలకు ఉపాధి పనులు చేయడానికి శెట్టి కాలువలోకి వెళ్ళారు. కూలీలు కాలువ పనులు చేస్తూ ముళ్ళపొదలు తొలగిస్తుండగా తేనెటీగలు ఒక్కసారిగా కూలీలపై దాడి చేసి చుట్టుముట్టి కుట్టివేశాయి. ఈ క్రమంలో 19 మంది కూలీలు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన కూలీలను సత్వరం ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి వారికి చికిత్స అందించారు. ఇందులో తేనెటీగల దాడిలో తీవ్రంగా గాయపడిన ఉపాధి కూలీలు అంజయ్య, జయచంద్ర, బాలకృష్ణయ్య, మహేంద్ర, శ్రీదేవి, సంపత్, నాగరాజమ్మలతో పాటు మరో ఏడు మందిని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి సమాచారం తెలిసిన వెంటనే కలెక్టర్ సుమిత్‌కుమార్ వారికి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.

# పార్కులను ప్లే, జిమ్ ఎక్విప్‌మెంట్‌తో ఆధునీకరిస్తాం

## మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలో ఆధునీకరించి ప్రారంభిస్తున్న ఒక్కొక్క పార్కులో పిల్లల కేరింతలు, ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతృప్తిగా ఉందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు రంగ నాయకుల పేటలోని తిక్కన పార్కును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికరాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు. మంత్రికి ఘన స్వాగతం పలికిన ముస్లింలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి సంకల్పం నెరవేరాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన తిక్కన పార్కులో రూ.30లక్షలతో ప్లే, జిమ్, ఎక్విప్‌మెంట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2018లోనే నెల్లూరు నగరంలో 100 పార్కుల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు, సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని పార్కుల్లో కూడా భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖాజానా ఖాళీగా ఉందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఇప్పుడిప్పుడే ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో పార్కులను అభివృద్ధి చేస్తామని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధుతాజా, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# మన్నవరం సమస్య పరిష్కరించండి

## కలెక్టర్‌కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్ధన

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు దీర్ఘకాలిక సమస్యలు తిష్టవేసి ఇబ్బందిగా మారిందని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే పరిష్కరించుటకు చొరవ చూపాలని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. సోమవారం ఎంఎల్ఏ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌ను కలసి నియోజకవర్గంలోని సమస్యలపై చర్చించారు. ఓ వైపు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, మరో వైపు సమాజానికి వెన్నుముక అయిన రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌తో సుధీర్ఘంగా చర్చించారు. అలాగే ఏడేళ్ళ నుంచి మూత పడ్డ స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి సంబంధించి చర్చించారు.

మన్నవరం భూముల స్వాధీనాన్ని పరిశీలించండి: శ్రీకాళహస్తి నియోజవర్గంలోని యువత సుమారు 6వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 6వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే మన్నవరం లోని భెల్ ప్యాక్టరీ లక్ష్యం నెరవేరలేదు కాబట్టి భూములను స్వాధీనం చేసుకొని ఇతర పరిశ్రమలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి కూడా ప్రతిపాదన వచ్చింది కదా నిర్ణయాలు వేగవంతం చేయాలని ఎంఎల్ఏ కోరారు. అంతేకాక నియోజకవర్గంలో పలు పరిశ్రమలకు భూములను కేటాయించారు. ఆ పరిశ్రమలు ప్రారంభించలేదు. ప్రారంభించని పారిశ్రామిక వెత్తలతో చర్చించి వెంటనే ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాలను సస్యశ్యామలం చేసే ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించి భూసేకరణ వివాదం చాలా కాలంగా ఆచరణకు నోచుకోవటం లేదని ఈ సమస్యను పరిష్కరించి తొండమనాడు చెరువును నింపి తద్వారా స్వర్ణముఖి నదిలోకి నీటిని విడుదల చేయటం గురించి కలెక్టర్‌తో చర్చించారు.

స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిష్టాత్మకం: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 1999లో దేవాదాయశాఖ మ్యాచింగ్ ఫండ్‌తో నిర్మించిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల గత ఏడేళ్ళుగా మూత పడింది. 2014 వరకు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించిన కళాశాల తరువాత రోజు రోజుకు వెనుకబడిందని వైకాపా హయాంలో దానిని పూర్తిగా మూసివేసారని ఈ కళాశాల పునఃప్రారంభానికి ప్రభుత్వం సంబంధిత సాంకేతిక శాఖ మంత్రి లోకేష్ జెఎన్‌టియుకు అప్పగించుటకు అనుమతించారన్నారు. కాబట్టి ఈ విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లకు సిద్ధం చేస్తున్నట్లు సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తూ ఏదైనా అవసరమైన నివేదికలను వెంటనే ఇవ్వాలని కోరారు.

మాస్టర్‌ప్లాన్‌కు సహకరించండి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో అమలు చేయనున్న మాస్టర్ ప్లాన్‌కు అడ్డంకిగా ఉన్న ఒకే ఒక భవనంకు సంబంధించి లబ్దిదారుడు సుముఖత వ్యక్తం చేసారని ఈ ప్రతిపాదన ప్రభుత్వానికి పంపి త్వరలోనే అనుమతి సాధించి మాస్టర్ ప్లాన్ అమలుకు సహకరించాలని కోరారు. నేడు ఆలయానికి వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని కాబట్టి ఇక్కడ మాస్టర్‌ప్లాన్ అమలు ఎంతో ముఖ్యమని ఒకే ఒక భవనం బాదితుని ఫైల్‌ను ప్రభుత్వానికి పంపి అనుమతి సాధించుటకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

# రైతుల కోసం సహాయ చర్యలు చేపట్టండి

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి**:రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. చేతికి వచ్చిన ఎన్నో పంటలు దెబ్బతినడంతో... రైతులు గగ్గోలు పెడుతు న్నారు. అయితే రీజినల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నేతలతో భారీ వర్షాలపై సిఎం వైఎస్ జగన్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో పాటు అనేక ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించాలని స్పష్టం చేశారు. ఇక రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వైసీపీ నేతలకు సూచించారు వైఎస్ జగన్. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలి. వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కళ్ళాల్లో, పొలాల్లో రైతుల వద్ద నున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపించిందని విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. ఖరీఫ్‌ర్షులో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఆర్డిటి నిధుల కొనసాగింపుపై సిఎం చంద్రబాబు ధోరణి సరికాదు

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో** ఆర్డిటికి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ అథారిటీ (ఎఫ్‌సిఆర్‌ఏ) రిజిస్ట్రేషన్ రెన్యూవల్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకునే ధోరణిలో వ్యవహరించడం సరికాదని, కేంద్రం దృష్టికి స్వయంగా సీఎం చంద్రబాబు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కొనసాగించాల్సిన బాధ్యత తీసుకోవాలని వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో పేదప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ కాదని, ఇక్కడ ప్రజల భావోద్వేగంతో కూడుకొని ఉ న్న సంస్థ అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వెళ్లి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజల కష్టాలను గట్టెక్కించేందుకై ఫ్ర్తాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటిని స్థాపించి దశాబ్దాల కాలంగా సేవలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికి నిధులను అందించే ఎఫ్‌సిఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేస్తున్న జాప్యం వల్ల జిల్లాలో ఆర్డిటి సేవలకు ప్రతి బంధకంగా మారాయన్నారు. దీంతో ఆర్డిటి సేవలు జాప్యం జరిగితే ప్రజా ఉద్యమంగా మారడం తథ్యమని హెచ్చరించారు. తాను ఓ పార్టీకి ప్రతినిధిగా ఈ మాటను చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా ఆర్డిటి ఇక్కడ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసిన వ్యక్తిగా మాట్లాడుతున్నానన్నారు. ఆర్డిటికి విదేశీ నిధుల కొనసాగింపుపై జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయలసీమ వాసిగా ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని ఆయన సూచించారు.



దీక్షలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# లిక్కర్ కేసులో ఎంపి కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు

## సిఎం చంద్రబాబుకు లేఖ రాసిన నాని

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ మాజీ ఎంపీ,వైసీపీ నేత కేశినేని నాని...సిట్టింగ్ ఎంపీ,టిడీపి నేత కేశినేని చిన్ని మధ్య ఆరోపణల పర్వం కొనసాగుతూనే ఉంది. కొంత కాలం నుంచి వీరు సామాజిక మాధ్యమాలు వేదికలుగా పరస్పర అభియోగాలు చేసుకుంటున్నారు. విశాఖలో భూ కేటాయింపుల విషయంలో తన సోదరుడు కేశినేని చిన్నిపై కేశినేని నాని ఆరోపణలు చేసారు. తాజా ఏపీలో రగులుతున్న లిక్కర్ కేసులోనూ తమ్ముడిపై ఆరోపణలు చేస్తున్నారు..దీనిపై నారాచంద్రబాబునాయుడుకు లేఖ రాస్తూ..ఎక్స్‌లో పోస్టు చేశారు కేశినేని నాని. ఏపీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన వ్యక్తులతో, ముఖ్యంగా కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, అతని సన్నిహిత సహాయకుడు దిలీప్ పైలాతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కి సంబంధం ఉన్న తీవ్రమైన నమ్మదగిన సమాచారాన్ని మీ దృష్టికి తీసుకురావడానికి ఈ లేఖ వ్రాస్తున్నానని పేర్కొన్న కేశినేని నాని....కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారు,ప్రస్తుతం మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు,ఎంపీ కేశినేని శివనాథ్ మరియు అతని భార్య జానకి లక్ష్మి కేసినేనితో కలిసి ప్రైడ్ ఇన్‌ఫ్రాకన్ ఎల్‌ఎల్‌పిలో నియమిత భాగస్వామిగా ఉన్నారు. ఈ కంపెనీ హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్, ప్లాట్ నెం.9,సర్వే నెం.403లో నమోదయ్యిందని పేర్కొన్నారు. కేసిరెడ్డి,దిలీప్ పైలా నిర్వహిస్తున్న ఎశ్వాని ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కూడ ఇదే చిరునామాను కలిగి ఉంది. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ప్రైడ్ ఇన్‌ఫ్రాకాన్ ఎల్‌ఎల్‌పి మరియు ఎశ్వాని ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రెండూ ఒకే అధికారిక ఈ మెయిల్ ఐడీని ఉపయోగిస్తున్నాయి అని దుయ్యబట్టారు. ఇది రెండు సంస్థల మధ్య సామీప్యత మాత్రమే కాకుండా, ఉద్దేశపూర్వక కార్యాచరణ సంబంధాన్ని స్పష్టంగా సూచిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కీలక వ్యక్తుల అరెస్ట్‌తో దర్యాప్తులో ఉండవచ్చని, ఒక సిట్టింగ్ ఎంపీతో నేరుగా సంబంధం ఉండటం రాజకీయ రక్షణ మరియు ఆర్థిక సమన్వయం గురించి తీవ్రమైన ఆందోళన కల్గిస్తోందన్నారు కేశినేని నాని...ఇక,విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరియు విదేశీ కంపెనీలలో అక్రమంగా మళ్ళించిన పెద్ద మొత్తంలో నిధులను పెట్టుబడి పెట్టారని నమ మ్మదగిన సమాచారం సూచిస్తోంది.ఇవి కుంభకోణంతో సంబంధ్రాం ఉన్న దేశీయ కార్యకలాపాల నుండి లెక్కలేనన్ని సంపదను లాండరింగ్ చేయడానికి మరియు నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు అనే అనుమానాలను లేవనెత్తారు. మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని...ఉన్నత స్థాయి దర్యాప్తును ఆదేశించాలని సిఎం చంద్రబాబును కోరారు. ఈ స్థాయిలో అధికార దుర్వినియోగం, నిందితులతో సామీప్యతను పరిశీలించకుండా వదిలివేయకూడదు. మీరు నిర్ణయాత్మకంగా చర్య తీసుకోవాలని, న్యాయాన్ని నిలబెట్టాలని... రాజకీయ సంబంధాలు జవాబుదారీతనానికి అడ్డంకిగా నిలవకుండా చూడాలని సిఎం చంద్రబాబుకు రాసిన లేఖలో మాజీ ఎంపి కేశినేని నాని.పేర్కొన్నారు.

# బిజెపి నేతలు కౌరవులతో సమానం : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** నేను కాదు గాంధారి.. మీరే కౌరవులు..బిజెపి నేతలు కౌరవులతో సమానం.అంటూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేసారు.,బీజేపీతో రాష్టానికి ఒక్క ప్రయోజనం జరిగింది అని నిరూపిస్తే,తాను గాంధారి అని ఒప్పుకుంటానన్నారు. ధరల స్థిరీకరణ కు 6 వేల కోట్లు ఖర్చు చేశారా ? శ్వేతపత్రం ఇవ్వండన్నారు..ఉభయగోదావరి జిల్లాలో చివరి గింజ వరకు ధాన్యం కొనాల్సిందేనన్నారు. విజయవాడ ఆంధ్రరత్న భవనంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర విషయంలో కూటమి ప్రభుత్వానిది మోసమన్నారు. సమావేశంలో ఆమె అనేక ప్రశ్నలు సంధించారు. అకాల వర్షాల వలన అస్థి, ప్రాణ, పంట నష్టం తీవ్రంగా జరిగింది క్కడ చూసినా తడిచిన ధాన్యం రాలిపోయిన మామిడి, కూలిపోయిన అరటి కనిపిస్తుంది దాదాపు 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అని అంచనా ఇప్పటి వరకు ఎంత నష్టం జరిగింది అని ఈ ప్రభుత్వం లెక్కలు కూడా తీయలేదు ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కడ చూసినా తడిచిన ధాన్యమే ఈ సారి దాదాపు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది కానీ ప్రభుత్వం కొన్నది మాత్రం కేవలం 13 లక్షల మెట్రిక్ టన్నులే ఇంకా 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల దగ్గరే ఉంది టార్గెట్ ముగిసింది అని కేంద్రాలు బంద్ పెట్టారు విదేశాల్లో డిమాండ్ లేదని మిల్లర్లు కూడా కొనడం లేదు పొలాల్లో వరి కుప్పలు పోసి నిరీక్షిస్తున్నారు ఇప్పుడు ఆ ధాన్యం ఎవరు కొనాలి ? చివరి గింజ వరకు కొంటాం అని ఇచ్చిన హామీ ఏమయింది ? మిల్లర్లు తక్కువ రేటుకు కొంటున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణలో ఇదే పరిస్థితి ఏర్పడితే... నేరుగా అక్కడ ప్రభుత్వం విదేశాలకు నేరుగా బియ్యం ఎక్స్పోర్ట్ చేస్తుంది ఫిలిప్పీన్స్, మలేషియా దేశాలతో నేరుగా తెలంగాణ ప్రభుత్వం లీవీగే చేసుకుంది.

# మోటారుబైక్, కారు ఢీకొని వ్యక్తి మృతి

**కావలిరూరల్ (నెల్లూరు), మే 5, ప్రభాతవార్త :** కావలి ముసునూరు జాతీయరహదారిపై బ్లూమూన్ డాబా వద్ద సోమవారం మోటారుబైక్‌ను కారు ఢీకొని వినుకొండ శ్రీనివాసులు (50) మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన వినుకొండ శ్రీనివాసులు, వింత శివకుమార్‌రెడ్డిలు కలిసి మోటారుబైక్‌పై గౌరవరం నుండి కావలికి వస్తుండగా మార్గంమద్యలో కావలి ముసునూరు జాతీయరహదారివద్దగల బ్లూమూన్ డాబా దగ్గర నెల్లూరు వైపునుంచి ఒంగోలు వైపుకు వెళుతున్న కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ముందు వెళుతున్న మోటారుబైక్‌ను ఢీకొనగా ఈ ప్రమాదంలో వినుకొండ శ్రీనివాసులుకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందని తెలియచేశారు. వింత శివకుమార్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారన్నారు. మృతిచెందిన వినుకొండ శ్రీనివాసులుకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వార్త

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.

-లావోసు

# ఎకానమీ కొత్త పుంతలు

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించే విధంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశాన్ని ప్రపంచ సాంస్కృతిక పర్యాటకానికి ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్ది, ఆరెంజ్ ఎకానమీ దిశగా పయనింపచేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. సంగీతం, సినిమాలు, కళలు, ఫ్యాషన్,డిజైనింగ్, ఆటలు, ఓటిటి, కామిక్స్, కృత్రిమ మేధను ఒకేసారి, డిజిటల్ మీడియాతో అనుసంధానిస్తూ మీడియా,వినోద, తదితర రంగాలలో సేవలు, ఉత్పత్తులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి త్వరగా దేశ ఆర్థిక వ్యవస్థను సముజ్వలంగా ప్రగతి పథంలో నిలబెట్టాలనేదే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఒటిటీ కంటెంట్లో 25 శాతం వీక్షకులు విదేశీయులే. భారతీయ చిత్ర,టీవీ, ఆన్లైన్ వీడియో సర్వీసు పరిశ్రమలు ఏ స్థాయిలో ఉన్నా వాటి వల్ల 26.4 లక్షలమందికి ఉపాధి ఉద్యోగాలు లభిస్తున్నాయి. 6.12వేల కోట్ల డాలర్లకు పైగా వార్షిక రాబడి లభిస్తోంది. సినిమా రంగాన్ని కేవలం ఆర్థిక వ్యవహారం దేశాల మధ్య సాంస్కృతిక వారధిగా తన వంతు సేవలు అందివ్వగలదు. మన దేశంలో 20 నుంచి 25 లక్షల మంది క్రియాశీలక డిజిటల్ క్రియేటర్స్ ఉన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ ( వేవ్స్) ప్రధాని ముంబైలో జరిగిన సదస్సులో శ్రీకారం చుట్టారు. చలనచిత్ర నిర్మాణం, కొత్త మీడియా సాంకేతికతలపై ప్రాధాన్యత నేటి యువతప్రయోజనాలకు అనుగుణం ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడింది. వేవ్స్ సమ్మిట్ యువతతో భాగస్వామ్య అంశాలను ప్రతిబింబించే అనేక మార్గాలను అన్వేషించింది. ఈ నేపథ్యంలోనే కృత్రిమ మేధ, వి ఎఫ్ ఎక్స్, గేమింగ్లో ఏటా 10 వేలమందికి పైగా యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. సృజనాత్మక సృష్టికర్తలు మాత్రమే దేశాల మధ్య ప్రయోజనాలను అనుసంధానపరచగలరన్న ఏకైక సూత్రం ఆధారంగా ఈ కార్యక్రమం రూపొందించారు. అడోబ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ యాక్సెంచర్తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. సృజనాత్మక కథలు సృష్టించడం ద్వారా ప్రపంచానికి మార్గదర్శనం చేయాలన్నదే" వేవ్స్ "సమ్మిట్కు ప్రధాని ఇస్తున్న సందేశం. ఈ నేపథ్యమే ఆరంజ్ ఆర్థికవ్యవస్థ ఆవిర్భావం .కావునసంస్కృతి,కళ మేధో విలువలతో కూడిన అంశాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. సేవలు ఉత్పత్తినే ఆరెంజ్ ఎకానమీ అంటారు. అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించుకుని సేవలు ఉత్పత్తిని పెంచటమే "వేవ్స్" ప్రధాన వ్యాపకం.ప్రపంచకేంద్రంగా భారత్లో ఆరెంజ్ ఎకానమీ అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. ఇందులో వచ్చే సత్ఫలితాలు చలనచిత్ర నిర్మాణం,డిజిటల్ కంటెంట్,గేమింగ్, ఫ్యాషన్, సంగీతం,స్టోరీ టెల్లింగ్, యానిమేషన్, ప్రత్యక్ష కచేరీలకు భారత్ కేంద్రంగా ప్రపంచానికి మార్గదర్శనం చేస్తాయని అన్నారు. పెట్టుబడిదారులు వేదికలపైనే కాదు, ప్రజలలో కూడా వారి క్రియేటివిటీను అందించాలి. భారతీయ యువత విజయగాథలు, కథలను ప్రపంచానికి చేరే విధంగా ఉండాలి కంటెంట్ సృష్టిలో యువత ప్రధాన పాత్ర వహించాలని ఆయన ఆకాంక్షించారు. యువతలో సృజనాత్మకతకు ఎవరూ అడ్డుకట్ట వెయ్యలేనిది. వారి శైలి,స్ఫూర్తికి ఎలాంటి హద్దులు ఉండవు కనుక వారే కంటెంట్ సృష్టి చేయగలరని వారిని మాత్రమే జనం నమ్ముతారని మోదీ విశ్లేషణ. వేవ్స్ ప్రపంచ ఆడియో విజువల్,వినోద సమ్మిట్ కంటే ఎక్కువే. బిలియన్ కంటే ఎక్కువ జనాభాఉన్న భారతదేశం బిలియన్ కంటేఎక్కువ కథలకు నిలయంగా ఉంది. ఈ సమ్మిట్లో భారతీయ చలనచిత్ర ఉద్దండ నటులు, ప్రముఖ పారిశ్రా మికవేత్త ముకేష్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. కంటెంట్ సృష్టికర్తలు అన్ని విభాగాల నుంచి అనుసంధా నించే లక్ష్యంతో మీడియా, వినోద రంగాలను విస్తరించింది. భారత్లో సృష్టించడానికి,ప్రపంచం కోసం సృష్టించడానికి ఇది సరైన సమయంగా ప్రధాని అభిప్రాయపడ్డారు. సృజనాత్మకత గేమింగ్, సంగీతం, చిత్ర నిర్మాణలలో తరచూ మనకి కనిపిస్తుంది. ఈ సృజనాత్మకతే భారతీయ జీడీపీని వృద్ధిచేస్తుందని అభిప్రాయపడ్డారు. యువత సామర్థ్యంపై పెట్టుబడి పెట్టాలని ప్రధాని పెట్టుబడిదారులను ఆహ్వానించడం గమనార్హం. ప్రపంచ ప్రేక్షకులు కథలు చెప్పే కొత్త మార్గాలను కోరుకుంటున్నారని,భారత్లో యువత దాన్ని సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు. భారతీయ సినిమాలు ప్రపంచ ప్రేక్షకులను చేరుకుంటున్నాయని,ఇటీవల ఓటీటీ ఫ్లాట్ ఫాంలు పదిరెట్లు పెరిగిన విషయం గుర్తు చేసారు. భారత దేశ కథలు ప్రపంచ నలుమూలలకు చేరేలా చూడాలన్నారు. రామాయణం, మహాభారతం వరకూ భారత్కు కథలు చెప్పేశక్తి ఏ దేశానికి లేదన్నారు.ఇవి భారత్తో పాటు ప్రపంచాన్ని ఒక్కటిగా ఉంచే శక్తి ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ రంగ ప్రవేశంతో ఆరెంజ్ ఎకానమీ రూపురేఖలు మారనున్నాయి. భారత్లో కటెంట్ సృష్టితో ఈ రంగం 100 బిలియన్ డాలర్లమార్క్ ను దాటడం ఖాయమని చెప్పవచ్చు. భారతదేశ సృజనాత్మక ఆర్థికవ్యవస్థను పెంచడం, ప్రతిభను పెంపొందించడం, నైపుణ్య అవకాశాలను అందించడంపై వేవ్స్ సమ్మిట్ దృష్టి సారించడం వల్ల దేశవ్యాప్త ప్రయోజనాలు నెరవేరతాయి. కంటెంట్ సృష్టి, చలనచిత్ర నిర్మాణం, కొత్త మీడియా సాంకేతికతలపై ప్రాధాన్యత నేటి యువకుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది, అతి త్వరలోనే ఆరంజ్ ఎకానమీ లక్ష్యం నెరవేరేందుకు మార్గం సుగమం అయ్యింది.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దేదే అసలైన విద్య.



రవీంద్రనాథ్ టాగూర్

ఏదైతే శారీరకంగా కానీ, మానసికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో, దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



## నెరవేరబోతున్న ఆకాంక్షలు

మేనెల 2వ తారీఖున ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీద ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిలో పున: ప్రారంభోత్సవంచేసారు. 49వేల కోట్లరూపాయలతో పునరుజ్జీవనం జరగడానికిచర్యలుమొదలయ్యాయి. ఈబ్రహుత్తరప్రాజెక్టు పూర్తి కావడానికి మూడు సంవత్సరాలు పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగింది. అలాగే గోదావరి నది మీద నిర్మిస్తున్న పోలవరం కూడా మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలనే సంకల్పంలో ప్రభుత్వం ఉన్నది. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తరువాతఆంధ్రప్రదేశ్ దేశంలోనేబీదరాష్ట్రంగా మారిపోయింది. అందుచేత అన్ని రంగాలలో రాష్ట్రాభివృద్ధికి కేంద్ర నుండి ఆర్థిక సహాయం తప్పని సరిగా కావాలి. కేంద్ర సహాయంతో ఆంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరబోతున్నాయి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వికలాంగుల సదస్సులు నిర్వహించాలి

2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వికలాంగుల సమస్యల సాధన కోసం ప్రభుత్వం సదస్సులు ఏర్పాటు చేయాలి. ఉద్యోగ వికలాంగులకు, నిరుద్యోగ వికలాంగులకు వేరువేరుగా సదస్సులను ఏర్పాటు చేయాలి. నిరుద్యోగ వికలాంగులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అమలు చేయడానికి సదస్సులను ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం నిధులు నియామకాలలో తప్పనిసరిగా 5 శాతం నిధులు వికలాంగులకు కేటాయించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## పోలీసుల నిఘా అవసరం

నేడు సామాజికమాధ్యమాల్లో వస్తున్నకొన్నికొన్ని పోస్టుల్ని చూస్తూంటే మనంమన భారతదేశంలోనే ఉన్నామా? అనే సందేహంకలుగుతోంది. ముఖ్యంగా, పెహల్గాంలో హిందూ పర్యాటకులపై పాక్ ఐ.ఎస్.ఐ.,ఎల్.ఇ. టి.లు కలిసి చేసిన దారుణమారణహోమాన్ని సమర్థించేలా, సైన్యం సాగిస్తున్న ఉగ్రవాదుల నిర్మూలననీ విమర్శించే లా కొందరు పెడుతున్న పోస్టులు చూస్తూంటే పైసందేహం కలుగుతోంది. దేశంలో సామాజికమాధ్యమాల పై పోలీస్ నిఘా అవసరం. కనుక రాష్ట్రప్రభుత్వాలుస్పందించి పాకిస్థాన్ ఉగ్రమూక దారుణాల్ని సర్దించేలా పోస్టులు పెడుతున్న వారిపై నిఘావేసి అవసరమైతే అరెస్ట్ చేయాలి.

-వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

## పాకిస్థాన్కి తగిన గుణపాఠం

జమ్మూకాశ్మీర్లోని పెహల్గాం ఉగ్రదాడికి చిమ్మిన రక్తపుటేరులకు ప్రతీకారంగా పాకిస్థాన్ జీవనాడులపై భారతదేశం తేరుకోలేని దెబ్బకొట్టింది. అదే సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. గతంలో పాకిస్థాన్తో 1965, 1971, కార్గిల్ యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగిన ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా నదుల జలాల సరఫరాలో పాకిస్థాన్కు ఎలాంటి ఇబ్బందులు రాకుండాఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఒప్పందం రద్దు కాకుండా భారత్ సహనం వహించింది. కానీ ఈసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర తోడేళ్ల ఘాతుకానికి అభమూ శుభమూ తెలియని పర్యాటకులు నెత్తుటి మడుగులో నేల కూలడం భారత్కు సహనం నశించి రక్తం మరిగి ఈ ప్రతీకార చర్య తీసుకుంది. ప్రపంచంలోనే అతి తక్కువ నీటి వనరులున్న దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. భారత దేశం నిర్ణయం వల్ల పాకిస్థాన్లో ఆహార ఉత్పత్తి దెబ్బతిని దానిఫలితంగా కొన్నిలక్షల మందికి ఆహారభద్రత లేకుండా పోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి

నవంబర్ 1, 2002కి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వహైస్కూల్స్లో గ్రేడ్1,గ్రేడ్2 తెలుగు/హిందీ పండిట్ పోస్టులు ప్రత్యేకంగా ఉండేవి. అదేవిధంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు ఆరు, ఏడుతరగతుల బోధనలో పాలుపంచుకునే వారు. కొన్ని హైస్కూల్స్లో బీఈడీ అసిస్టెంట్లు లేదా స్కూల్ అసిస్టెంట్లు పదవీ విరమణ కారణంగా పోస్టులు ఖాళీగా ఉండేవి. అటువంటిసందర్భాలలో,ఉన్నటీచర్లలో,ముఖ్యంగా గ్రేడ్2 తెలుగు/హిందీ పండిట్లు హైయర్ క్లాసుల బోధన (8వ తరగతి పైగా) చేపట్టేలా హెడ్మాస్టర్లు అధికారిక ఆదేశాల ద్వారా నియమించే వారు. ఈ విధంగా, వారు వాస్తవంగా స్కూల్ అసిస్టెంట్ విధులను నిర్వహించినప్పటికీ, నోషనల్గా అయినా స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

## మాతృభాషను కాపాడుకుందాం

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగు భాషను మనం మరుగున పడేస్తున్నాం. ఇదంతా భాష మీద మనకున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కులగణన చరిత్రాత్మక నిర్ణయం

**దేశవ్యాప్తంగా త్వరలో మొదలయ్యే జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఎక్కడ పర్యటించినా ప్రధానంగా కులగణన గురించి మాట్లాడుతున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్నివైపుల నుంచి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘాలు సుప్రీం కోర్టుకు కూడా వెళ్లాయి. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం తీసుకునీ ప్రతిపక్షాలకు మాస్టర్ స్రోక్ ఇచ్చిందనే విమర్శ కూడా ఉంది. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తం కానుంది.**

పాకాల శంకర్ గౌడ్

వేదకాలంలో సమాజంలో నాలుగు వర్ణాలు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్రులుగా ఉండేవి. వర్ణాల నుండే కులాల ఏర్పడ్డాయనే వాదన ఉంది. క్రీ.పూ 1500లో ఆర్యులు భారతదేశానికి వచ్చారు. సామాజిక చారిత్రక సిద్ధాంతం ప్రకారం భారతదేశంలో కుల వ్యవస్థ ఆర్యుల రాకతో ప్రారంభమైంది. కులం సమాజాన్ని, సామాజిక దొంతరలుగా విభజించే వ్యవస్థ. భారతీయ సమాజంలో కులం అంతర్భాగం. కులవ్యవస్థ వ్యక్తి పుట్టుకతో నిర్ణయించబడిన వర్గ నిర్మాణం. వ్యక్తిగత జీవనశైలి ద్వారా సాధించే సామాజిక గౌరవం ద్వారా కులం ప్రాథమికంగా నిర్వచించబడుతుంది. భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించినట్లు దేశంలో 3000కులాలు, 25000 ఉప కులాలు ఉన్నాయి. నిజానికి భారతదేశంలో మనం చూస్తున్న కుల వ్యవస్థను జాతి అంటారు. భారతీయ సమాజం సమగ్ర చిత్రాన్ని రూపొందించాలన్నా, సమాజంలో గల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్నా వనరుల సమాన పంపిణీ కోసం,పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరం. నవంబర్ 25, 1949లో నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చివరి ఉపన్యాసంలో ప్రతి మనిషికి ఒక ఓటు ప్రతి ఓటుకు సమాన విలువ ఇవ్వడం ద్వారా రాజకీయ రంగంలో సమానత్వాన్ని సాధించాం. సాంఘిక ఆర్థిక రంగాల్లో సమానత్వం సాధించాలి. భవిష్యత్తు పాలకులు అందుకు కృషి చేయాలి అని అన్నారు. సాంఘిక ఆర్థిక సమానత్వ కోసం కులగణన అవశ్యకం. భారత రాజ్యాంగం కుల గణనను చేయడాన్ని సమర్థిస్తోంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి, ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలకు సంబంధించి సిఫార్సులు చేయడానికి ఒక కమిషన్ను నియమించాలని ఆదేశించింది. భారతదేశంలో మొట్ట మొదటిసారిగా 1872లో జనాభా లెక్కలు ప్రారంభం అయ్యాయి. సామాజిక, ఆర్థిక కులగణన మొట్టమొదట 1931లో నిర్వహించారు. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని భారతీయ కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమాచారాన్ని సేకరించడం,లేమి సూచికలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. 1941లో కూడా కులగణన చేయాలనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించి సమాచారం సేకరించింది.కానీ రెండో ప్రపంచ యుద్ధం వల్ల ఆ సమాచారాన్ని బయటపెట్టలేకపోయింది. 1951 తర్వాత జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కుల గణన సేకరణను నిలిపివేయాలనీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1951 నుండి 2011 వరకు స్వతంత్ర భారతదేశంలోని ప్రతీ జనాభా గణనలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సమాచారం సేకరించి ప్రచురించారు. దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారన్న మండల్ కమిషన్ రిపోర్ట్ కూడా 1931 కుల గణన ఆధారంగా చేసుకుని చేసినవే. రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని నిబంధన దృష్టిలో ఉంచుకొని ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్లను మండల్ కమిషన్ సిఫారసు చేసింది. నేషనల్ శాంపిల్ సర్వే 2011-12 లెక్కల ప్రకారం అగ్రకులాలతో పోల్చినప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీలు చాలా వెనుకబడి ఉన్నారని తెలుస్తుంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2016-17 ప్రకారం దేశంలో 28శాతం ప్రజలు మల్టీ డైమెన్షనల్ పార్టీ పరిధిలో ఉన్నారు. ఎస్టీలు 50శాతం,ఎస్సీలు 33శాతం, ఒబిసిలు 27శాతం పేదరికంలో ఉన్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 2017-18 ప్రకారం విద్యారంగంలో ఎస్టీలు 3శాతం ఎస్సీలు, 4శాతం, ఒబిసిలు 6శాతం జన




రల్ క్యాటగిరి 12శాతం గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్స్లో జనరల్ కేటగిరిలో 3శాతం ఒబిసిలో 1 శాతం మాత్రమే ఉన్నారు. ఉపాధిరంగం జనరల్ కేటగిరిలో 30శాతం ఒబిసిలో 20శాతం, ఎస్టీలు 12 శాతం మాత్రమే స్థిరమైన ఉద్యోగాలు పొందుతున్నారు. రోజువారి కూలీలు ఎస్టీలు 29శాతం, ఎస్సీలు 38శాతం ఒబిసిలు 20శాతం జనరల్ కేటగిరీలో 11శాతం మాత్రమే ఉన్నారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 2021 లెక్కల ప్రకారం 52.7శాతం మంది జనరల్ కేటగిరి చెందిన వారే ఉన్నారు. అందులో కూడా అధిక వేతనం అందుకునే ఉన్నత ఉద్యోగాల్లో 64శాతం పైగా జనరల్ కేటగిరీ వారుఉన్నారు.ఈ గణాంకాలన్నీకేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సంస్థలు అధికారికంగా వెల్లడించినవే. వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తే అన్ని రంగాల్లో జనరల్ కేటగిరి వారితో పోల్చితే ఒబిసిలు, ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా సామాజికంగా చాలా వెనుకబడ్డారని మనకుఅర్థమవుతుంది. దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని బీసీల రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్‌పార్టీ గత పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. 2011లో నాటి యుపిఎ హయంలో కుల గణన కోసం ప్రణాళికలు తయారు చేసే నిధులు కూడా కేటాయించింది. కానీ కులగణనకు బదులుగా సామాజిక ఆర్థిక సర్వే 2011నిర్వహించారు. ఇప్పటివరకు ఆ నివేదికను కూడా బహిర్గతపరచలేదు. వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎంలు కులగణన మద్దతుగా తీర్మానాలు చేశాయి. కుల గణన వల్ల సమాజంలో కులవ్యవస్థను బలోపేతం అవుతుందని, కులాలవారీగా ప్రజలను వర్గీకరించడం అంటే వ్యక్తిగత హక్కులు హరించడమే అని,కులాలను నిర్వచించడం కష్టమని ఇది సమాజంలో గందరగోళం, వివాదాలకు దారి తీసి దేశ సమగ్రతకు భంగం కలిగిస్తుందనే వాదన కూడా ఉంది. కులగణనకు అనుకూలంగా,వ్యతిరేకంగా వాదనలు ఉన్నప్పటికీ, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి,వనరుల సమాన పంపిణీని నిర్ధారించడానికి వెనుకబడిన కులాల జనాభా సమాచారం అవసరం. సమగ్ర కులాల సమాచారం సామాజిక అసమానతలను పరిష్కరించడంలో, సమానత్వ సమాజాన్ని రూపొందించడంలో సహాయపడుతుంది. దేశంలో కులగణనకు బీహార్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని చెప్పవచ్చు. సామాజిక న్యాయం కోసం కులగణన జరిగి తీరాల్సిందేనని దేశవ్యాప్తంగా డిమాండ్లు ఉన్నా కేంద్ర ప్రభుత్వం గతంలో చర్యలు తీసుకోలేదు. ఆలస్యమైనా కూడా ఈసారి కేంద్ర ప్రభుత్వం రాబోయే జన గణనతోపాటు కులగణన చేయాలనే నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం. బీహార్లో 2023లో ఎన్డిఏ ప్రభుత్వం కులగణన చేసి 63.14శాతం ఓబిసిలు ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు కర్ణాటకలో కులగణన చేసి ఈబీసీలు 69.6శాతం ఉన్నారని లెక్క తేల్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వాటా 46.25శాతం, ముస్లిం మైనారిటీలను బీసీలను కలుపుకుంటే ఈ బీసీల వాటా 56.33శాతం ఉందని లెక్కలు తేల్చాయి. ఈ కులగణన ఫలితాల తర్వాత జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు కేవలం 27శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏ సామాజిక న్యాయం అనే చర్చ దేశవ్యాప్తంగా తీవ్రంగా జరుగుతుంది. 2018లో పార్లమెంట్ సాక్షిగా అప్పటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణనలో కులగణన తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా త్వరలో మొదలయ్యే జనాభా లెక్కలతో పాటు కులగణను చేపట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎక్కడ పర్యటించినా ప్రధానంగా కుల గణన గురించి మాట్లాడుతున్నారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్నివైపుల నుంచి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని బీసీ సంఘాలు సుప్రీంకోర్టుకు కూడా వెళ్లాయి.ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం కుల గణన నిర్ణయం తీసుకునీ ప్రతిపక్షాలకు మాస్టర్ స్రోక్ ఇచ్చిందనే విమర్శ కూడా ఉంది. శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సమాచారాన్ని సేకరించి పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈ కులగణన ఎంతో ఉపయుక్తం కానుంది. •

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువుల పట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క,పిల్లి, చేపలు, పక్షులు ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమైన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే మాంసం కోసం, వినోదం



కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించ డం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడేవారికి,జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతు వుల కాళ్లుకట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షను 428,429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరు ద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారెంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతుసంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. •

# భారత శక్తి భవితవ్యానికి గ్రీన్ ట్రాక్ వేస్తుందా?

డి జె మోహన రావు

దేశం పునరుత్పాదక శక్తుల వైపు అడుగులు వేస్తున్నఈ సంక్రమణ దశలో, జాతీయ హరిత హైడ్రోజన్‌మిషన్" అనేది భారత శక్తి రంగంలో ఊహించని మార్పులకు నాంది పలుకుతుంది. జల,వాయు మార్పులను ఎదుర్కొనడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి, శాశ్వత ఇంధనభద్రతకు దారితీసే ఈచర్య ఒక ద్రష్టవ్యమైన ముందడుగు. అయితే ఈ గమ్యానికి చేరే మార్గం ఎంత సులభం? ప్రయాణం ఎంత స్థిరంగా సాగుతోంది?అనేక అంశాలు విశ్లేషణకు ఉపక్రమిస్తున్నాయి. 2023 జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జాతీయ హరిత హైడ్రోజన్ మిషన్ లక్ష్యం 2030 నాటికి 5మిలియన్ మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్ను ఉత్పత్తి చేయడం. ఇది దేశానికి స్వచ్ఛమైన ఇంధన సాధన మాత్రమేకాక, ప్రపంచ హైడ్రోజన్ మార్కెట్లో భారత దేశం స్థానం కల్పించాల్సిన మిషన్గా మారింది. 125 గిగావాట్ల రిన్యూవబుల్ విద్యుత్ సామర్థ్యం ఏర్పాటునూ దీని ద్వారా సాధించాలన్నది కేంద్రం లక్ష్యం. దీని కోసం కేంద్రం రూ.19,744 కోట్ల బడ్జెట్ను కేటాయించింది. ఇందులో అత్యధికంగా సైట్ ( ఎస్ఐజిహెచ్‌టి స్ట్రాటజిక్ ఇంటర్వెన్షన్స్ ఫర్ గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ )ప్రోగ్రాంకు రూ.17,490 కోట్లు వెచ్చించబడతాయి. పైలట్ ప్రాజెక్టులు, పరిశోధన అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు మిగతా నిధులు కేటాయించబడ్డాయి. ప్రస్తుతం ఈ మిషన్ అమలు దశలో ఉన్నా, వేగం ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కొన్ని ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా వంటి రాష్ట్రాలు హరిత హైడ్రోజన్ హబ్‌ల ఏర్పాటుకు ముందంజలో ఉన్నాయి. విశాఖపట్నంలో హరిత హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. కానీ తెలంగాణ ఈ రంగంలో ఇంకా గణనీయమైన పాత్ర పోషించలేదు. ఇది సమయస్ఫూర్తి కలిగి ముందుకెళ్లాల్సిన సందర్భం. 2025-26 బడ్జెట్లో కేంద్రం ఈమిషన్‌కు రూ.600 కోట్లు కేటాయించింది. ఇది గత సంవత్సర కేటాయింపుతో పోలిస్తే రెండు రెట్లు అధికం. కానీ ఈ మొత్తం, ఈ మిషన్‌కి అవసరమైన వాస్తవిక వ్యయంతోపోల్చుకుంటే, సరిపడినదేనా అన్నదానిపై సందేహాలున్నాయి. ఇంకా,ఖర్చు ఆధారంగా ఇప్పటివరకు ఎంత నిధులు ఖర్చుఅయ్యాయన్న వివరాలు పూర్తిగా ప్రజల ముందు లేవు. ఈ మిషన్ అమ




లులో రాష్ట్రాల పాత్ర అమితమైనది. భూముల కేటాయింపు, నీటి వనరుల యాక్సెస్, పవర్ కనెక్షన్లు, పరిశ్రమల అనుమతులు, లోకల్ పొల్యూషన్ కంట్రోల్ నిబంధనలు ఇవన్నీ రాష్ట్రాల చేతిలోనే ఉన్నాయి. కేంద్రం లక్ష్యాలు ఎంత ఉన్నా, రాష్ట్రాలు సమన్వయం లేకుండా ముందుకు వెళ్లడం కష్టమే. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య స్పష్టమైన వ్యూహాత్మక వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ మిషన్ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ముందుగా చెప్పాల్సిందేమంటే హరిత హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు ఇప్పటికీ అధికంగా ఉంది. ప్రస్తుతం 1 కిలో హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి సగటున రూ.250-300 పడుతోంది. ఇది గ్రే హైడ్రోజన్‌తో పోల్చితే రెండింతలు. అయితే 2030 నాటికి దీన్ని రూ.100 లోపు తేలికగా ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం.అలానే, ఎలక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం భారత్‌లో ఇంకా తక్కువ స్థాయిలో ఉంది. ఎలక్ట్రోలైజర్‌లు తయారీలో ఆధారపడే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ విభాగంలో స్వదేశీ ఆవిష్కరణలు పెరగాలి. పరిష్కార దిశలు ఏమిటంటే - ప్రభుత్వ ప్రోత్సాహకాలు, గరిష్ఠంగా ప్రైవేట్ రంగం భాగస్వామ్యం, విదేశీ పెట్టుబడుల రాకకు అనుకూలమైన విధానాలు, విద్యుత్ వినియోగ ధరల్లో ఊరట,మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటివి చురుకుగా జరగాలి. ముఖ్యంగా పరిశోధన సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో దేశీయంగా ఎలక్ట్రోలైజర్ తయారీ కేంద్రాలను అభివృద్ధి చేయడం కీలకం. అంతేకాక, హైడ్రోజన్ స్టోరేజ్, రవాణా, భద్రత ప్రమాణాలపై ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఒక పెద్ద లోపంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టుల ముందుకెళ్లడాన్ని అడ్డుకుంటోంది. దీనిపై పరిశోధనా సంస్థలు వెంటనే చొరవ తీసుకోవాలి. ఈ హరిత హైడ్రోజన్ మిషన్‌పై విమర్శలు కూడా కొంత తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీన్ని మరొక "పబ్లిసిటీ డ్రైవ్"గా మార్చకుండా,ప్రామాణిక చర్యలతో, బాధ్యతాయుతమైన అమలుతో ముందుకు నడిపించాలి. లేకపోతే, ఇదీ అనేక శుద్ధ వాయు కల్మషంగా మిగిలే ప్రభుత్వ ప్రకటనల కోవలో చేర్చబడే ప్రమాదం ఉంది. మొత్తానికి, హరిత హైడ్రోజన్ మిషన్ భారతదేశానికి శక్తిస్వావలంబనతో పాటు వాతావరణ న్యాయం అందించే దిశగా ఒక ప్రగతిశీల అడుగు. కానీ, ఇది కేవలం వాగ్దానాల శ్రేణిగా మిగిలిపోవాలంటే కాదు. దృఢ సంకల్పంతో, వ్యూహాత్మక ప్రణాళికలతో, సమన్వితమైన చర్యలతో దీనిని కార్యరూపం దిద్దాలి. అప్పుడే దేశం కార్బన్ రహిత భవిష్యత్తు వైపు సుస్థిరంగా పయనిస్తుంది. అందుకోసం కేంద్రం, రాష్ట్రాలు, పరిశ్రమలు అంతా ఒక్కటై ముందుకు రావాలి. లక్ష్యాన్ని సాధించాలి. •

## చేరికలు లేని జనసేన.. అసలు రీజన్ ఇదేనంటగా..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

జనసేనలో చేరికలు నిలిచిపోయాయి. గత కొద్ది రోజుల నుంచి కార్పొరేటర్లు మినహాయించి అది అవసరమైన విశాఖ వంటి ప్రాంతాలను మాత్రమే చేరికలు జరిగాయి. అంతే తప్ప ఒక స్థాయి నేతలు ఎవరు జనసేనలోకి చేరకపోవడానికి కారణాలేమిటన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తొలి నాళలో జనసేనలో భారీ స్థాయిలో చేరికలు కొనసాగాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కామినేని ఉదయ్‌భాను, కిలారి రోశయ్య తదితరులు పార్టీలో చేరారు. దీంతో ఇంకా అనేక మంది క్యూలో ఉన్నారన్న ప్రచారం సాగింది. అయితే కొందరు నేతలు టీడీపీ వైపు వెళ్లిపోయారు. కాపు సామాజిక వర్గం అయిన ఆళ్ళ నాని టీడీపీలో చేరారు. అయితే చేరిన వారంతా పెద్దగా యాక్టివ్‌గా లేకపోవడంతో వారికి ప్రాధాన్యత కూడా దక్కడం లేదన్న అభిప్రాయం బలంగా ఏర్పడింది. జనసేనలో చేరితే అక్కడ పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లాలంటే ముందు చాలా మంది నేతలను దాటుకుని వెళ్లాల్సి ఉంటుందని, కండువా కప్పే సమయంలో తప్ప మరొక సారి ఆయనను కలిసే అవకాశం ఉండదని అర్థమైంది. వైసీపీలో జగన్ తరహాలో ఇక్కడ కూడా ఉండటంతో రెండింటికి పెద్ద తేడా ఏముందన్న ప్రశ్న అందరిలోనూ కలుగుతుంది. తోట త్రిమూర్తులతో పాటు అనేక మంది మాజీ ఎమ్మెల్యేలు వంటి వారు కూడా జనసేనలోకి వస్తారని, అంతే కాకుండా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి, ప్రకాశం, నెల్లూరు,గుంటూరు, చిత్తూరు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున నేతలు వచ్చి చేరిపోతారన్న ప్రచారం చివరకు ప్రచారంగానే పరిమితమైంది. కానీ చేరికకు పవన్ కళ్యాణ్ పెద్దగా ఆసక్తి కనపరచడం లేదని తెలిసింది. నేతలు ఎక్కువయ్యే కొద్ది అనవసర టెన్షన్ తప్ప మరొకటి ఉండదని భావించి పవన్ కళ్యాణ్ చేరికలకు సముఖంగా లేరంటున్నారు. ప్రస్తుతం సాఫీగా సాగుతున్న పార్టీలో కొత్త వారిని చేర్చుకుని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఆయన ఆలోచన చేస్తున్నారని అంటున్నట్లు సమాచారం. విశాఖ నేత, మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు జనసేనలో చేరేందుకు వైసీపీకి రాజీనామా చేసినప్పటికి పవన్ నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ఆయన టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఇలా అనేక మంది నేతలు జనసేనలో చేరేందుకు ప్రయత్నించినప్పటికి పవన్ కళ్యాణ్ నుంచి రెడ్ సిగ్నల్ రాకపోవడంతో వారు ప్రస్తుతం వైసీపీలోనే కొనసాగుతున్నట్లు సమాచారం. మరో వైపు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి బయలుదేరిందని, కేవలం అమరావతిమీదనే ఫోకస్ పెట్టడం, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించడం, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని, అందుకే జనసేన, టీడీపీలో చేరడం కంటే వైసీపీలో కొనసాగడమే మంచిదన్న ఆలోచనలో కూడా కొందరు ఉన్నారు. నేతలు అన్ని లెక్కలు వేసుకున్న తరువాత ఇతర పార్టీలో చేరడం కంటే ఉన్న పార్టీలో ఉండి తమ అదృష్టాన్ని పరిరక్షించుకోవచ్చు భావనలో ఉన్నారని చెబుతున్నారు. మొత్తం మీద జనసేనలో చేరికలు లేవని అంటున్నారు. మరి ఏది నిజమా అనేది వేచి చూడాల్సి.

## జిల్లాలో వైసీపీని పటిష్టపరచడానికి అందరూ సమైక్యంగా కృషి చేయాలి

### - చెవిరెడ్డి, కారుమూరి, బూచేపల్లి



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రకాశం జిల్లారీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు వైసీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ముందుగా నియోజకవర్గాల్లో వైసీపీ అన్ని మండలాల్లో అధ్యక్ష, అనుబంధ సంఘాల ను నియమించాలని కోరారు. అందుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు కృషి చేయాలన్నారు. జగన్ ఆదేశాల మేరకు ఇచ్చిన సమయంలోనే అన్ని భర్తీ చేయాలని వారు కోరారు. ప్రజావ్యతిరేక విధానాలను వైఎస్సార్‌సీపీ పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజల పక్షాన ఎప్పుడు వైఎస్సార్‌సీపీ ముందుంటుందని వారు తెలిపారు. భవిష్యత్తు వైఎస్సార్‌సీపీదేనని అన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పార్టీ అండదండలు తాము ఎల్లప్పుడూ మీవెంటే ఉంటామని వారు అన్నారు. కార్యకర్తలకు ఏమైనా జరిగితే అన్ని విధాల ఆదుకుంటామని వారు పేర్కొన్నారు. పార్టీని క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు తమ వంతు సహకారం కూడా అందిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీలో పార్టీ నియామకాల గురించి కూడా చర్చించడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను తప్పుడు కేసులు పెట్టి వేధిస్తే సహించేది లేదని, వారి కోసం న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ మాదాసి వెంకయ్య, కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, పలువురు మహిళా నాయకురాళ్లు, నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపుట నేరం : సిఐ సురేష్



**గిద్దలూరు, మే 5 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడుపట చట్టరిత్యా నేరమని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ అన్నారు. గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సెంటర్‌లో సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి సరైన పత్రాలు ఉన్నాయా లేదా అని చెక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం త్రాగి వాహనాలు నడుపట వలన ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు మద్యం సేవించిన సమయంలో వాహనాలు నడపకుండా ఉండాలని, వాహనదారులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని ఆయన తెలియజేశారు.

## సామాన్యులకు న్యాయ సేవలు అందాలి

### - హక్కులు పరిరక్షించబడాలి - హెల్ప్ రామ్‌మోహన్

**ఒంగోలు టౌన్, మే 5, ప్రభాతవార్త**

సామాను ్యలకు న్యాయ సేవలు అందుతూ హక్కులు పరిరక్షించబడితే ప్రజాస్వామ ్యం వర్థిల్లుతుందని హెల్ప్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ఎన్‌వీఎస్ రామ్‌మోహన్ అన్నారు. స్థానిక సంస్థ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాత్రికేయునిగా, సామాజిక కార్యకర్తగా తన అనుభవాన్ని 'అనంత సాగర ప్రయాణం-నా జీవన ప్రస్థానం' పుస్తకంలో వివరించానని, తన అంతరంగం భావితరాలను ఆలోచింప చేస్తుందని విశ్వసిస్తున్నానన్నారు. పాత్రికేయునిగా పేదల కష్టాలు చూశాక సామాజిక కార్యకర్తగా ప్రత్యక్ష కార్యాచరణలో ఉన్నానని, బాలల హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమం దిశగా చేసిన కృషి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సంస్థతో ఎదిగిన సాగర్ పారా లీగల్ వాలంటీర్‌గా మూడు పర్యాయాలు జాతీయ స్థాయిలో అవార్డు తీసుకోవడం గర్వకారణం అన్నారు. సంస్థ ప్రగతి తమకు స్ఫూర్తి అని, సమాజ సేవలో కొనసాగుతామన్నారు.



# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## పెన్సిల్ లెడ్‌పై ఋషుల గోత్రాలు



**ఒంగోలు టౌన్, మే 5, ప్రభాతవార్త**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారితో కలసి ఆత్మార్పణ చేసిన ఆర్యవైశ్యుల 102 ఋషి గోత్రీకుల పేర్లను పెన్సిల్ లెడ్‌పై అన్నం మహిత అద్భుతంగా లిఖించారు. స్థానిక కన ్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ మైక్రో ఆర్టిస్ట్ మహితను అభినందించి అమ్మవారి చీరను బహూకరించారు.

## ప్రకృతి విపత్తుల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదు

### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, ప్రభాతవార్త

ప్రకృతి విపత్తుల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దిశగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం,గాలి దుమారం ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సోమవారం అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇలాంటి విపత్తుల సమయంలో గ్రామ స్థాయి సిబ్బంది అందరూ క్షేత్ర స్థాయిలోనే ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పిడుగుపాటుకు దారి తీసే పరిస్థితులు ,ఆయా సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. డప్పు చాటింపుతో పాటు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ మార్పులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు వస్తున్న హెచ్చరికలను గమనించి ఆయా విషయాలను ప్రజలకు చేరవేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో బి.చిన్న ఓబులేషు, జిల్లా కేంద్రం నుంచి అన్నిశాఖల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి





**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రజాసమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ తమీమ్‌అన్సారియా అధికారులనుహెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్ర స్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి.చిన్న ఓబులేషు, డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, పార్థసారధి, వరకుమార్, విజయ జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై జగన్‌ది అసత్య ప్రచారం

- ప్రజా అవసరాల మేరకే విద్యుత్ ఒప్పందాలు
- పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో రాష్ట్రాభివృద్ధి
- యాక్సిస్‌తో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఖజానాకు పన్నుల లబ్ధి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బల్లికురవ, మే 5, ప్రభాతవార్త**

విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలపై రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.2.49కు మాత్రమే కొనుగోలు చేశామని జగన్ అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ విద్యుత్ ను దాదాపు రూ.5 కంటే ఎక్కువ ఖర్చు చేసి కొనుగోలు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. యాక్సిస్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంపై వైసీపీ నాయకులు సత్య దూరమైన మాటలు చెప్తున్నారని మంత్రి వివరించారు. యాక్సిస్‌తో చేసుకున్న ఒప్పందం వందకు వంద శాతం సక్రమమే అని పేర్కొన్నారు. యాక్సిస్ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపేణా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వలాభం కోసం



జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలకు, ప్రజా అవసరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసుకునే ఒప్పందాలకు చాలా తేడా ఉందని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసగించే ప్రయత్నం జగన్‌మోహన్‌రెడ్డి ఇకనైనా మానుకోవాలని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. అవినీతితో మునిగితేలిన జగన్‌కు కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసే మంచి కూడా వక్రంగానే కనిపిస్తుందని ఎద్దేవ చేశారు. సెకీ కేవలం సోలార్ ఎనర్జీ మాత్రమేనని తెలిపిన మంత్రి గొట్టిపాటి .. యాక్సిస్ కంపెనీ సోలార్, విండ్‌తో పాటు బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టులను కూడా నిర్వహిస్తుందని, దీని ద్వారా ప్రజావసరాలు, విద్యుత్ వినియోగం మేరకు అవసరమైన మేరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రానికి అన్ని విధాలా లబ్ధి కలిగే యాక్సిస్ విద్యుత్ ఒప్పందాలపై జగన్‌మోహన్‌రెడ్డి ఇకనైనా విష ప్రచారాలు ఆపాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అనైతిక విద్యుత్ ఒప్పందాలతో.. అత్యధిక విద్యుత్ వినియోగం(పీక్ అవర్స్) జరిగే సమయంలో ప్రస్తుతం యూనిట్‌కు రూ.8 నుంచి రూ.10 వరకు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి సమస్యలను అధిగమించేందుకు సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజీతో చేస్తున్న తొలి ప్రాజెక్టును త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

### - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

**పొన్నలూరు, మే 5, ప్రభాతవార్త**

క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న రెవెన్యూ తదితర ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం పొన్నలూరు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలు, సాగు, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క అర్జీని స్వయంగా స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి మండలాలవారీగా ప్రత్యేకగ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగా ఈనెల 3వ తేదీన మర్రిపూడి మండల కేంద్రంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించగా 250కి పైగా రెవెన్యూ సమస్యలేనని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రోజు పొన్నలూరులో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఇంటి పట్టాలు మంజూరు అక్రమ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పై అర్జీలు రావడం జరిగిందని, అలాగే విద్యుత్ కేబుల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, స్తంభాలు మార్పుపై, అలాగే పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి సైడు మురుగు కాలువలు నిర్మాణాలపై అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వచ్చిన అర్జీలనుక్షుణ్ణంగా పరిశీలన చేసి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. అర్జీల పరిష్కారానికి అవసరమైతే జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు లబ్దిదారులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. మండలాల వారీగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి పార్థసారధి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున నాయక్, వివిధ శాఖల అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**వెలిగండ్ల, మే 5, ప్రభాతవార్త**

లేబర్ కోడ్స్ రద్దు, వీఓఏ కాలపరిమితి సర్క్యులర్ రద్దు, కనీస వేతనం, ప్రమోషన్స్, హెచ్ఆర్ పాలసీ, ఇన్సూరెన్స్ దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని మండల వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం సీఐటీయు అధ్యక్షులు రమణ అలేఖ్య ఆధ్వర్యంలో సోమవారం వెలుగు కార్యాలయం అధికారి టి.జీవరత్నం కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయు నాయకులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ దేశమంతా ఒకే రమైన వేతనాలు ఇవ్వాలని, ధరల భారం పెరుగుతున్న నిరుద్యోగం నిర్మించాలని, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ సంక్షేమ పథకాలకు ఎసరు ఆపాలని ఆయన అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక హక్కులకై దేశములోని యావత్తు కార్మిక వర్గం సంఘటితంగా పోరాడుతుందని అందుకోసం మే 20జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో వెలుగు వీఓఏలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు. అనంతరం మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సమ్మె నోటీసు మండల రెవెన్యూ ఇన్‌ఛార్జీ తహశీల్దార్ ఎంవీ శ్రీనివాసరావుకి అందజేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల్లో వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని, నైట్ వాచ్‌మెన్, అటెండర్ పోస్టులు ఈఆర్ఏలతో భర్తీ చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మహాలక్షమ్మ, బాలంకమ్మ, లక్ష్మీదేవి, మండల రెవెన్యూ సహాయకుల సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకటయ్య, ఎస్కేమా, దేవమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే పనులు వేగవంతం చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**



**కనిగిరి, మే 5, ప్రభాతవార్త**

నడికుడి- శ్రీకాళహస్తి మధ్య నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. రాబోయే ఆగష్టు నెలలో రైల్వే లైన్ ప్రారంభం కావాల్సిన దృష్ట్యా అన్ని పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం కనిగిరి సమీపంలోని నిర్మాణంలో ఉన్న రైల్వే స్టేషన్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై ప్రాజెక్టు పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. కనిగిరి నియోజకవర్గంలో మూడు రైల్వే స్టేషన్లను యడవల్లి, గార్లపేట, కనిగిరిలో ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు స్టేషన్లు ప్రస్తుతం తది దశకు చేరుకున్నాయని వివరించారు. ఓవర్ బ్రిడ్జి, కవర్ ఓవర్ ప్లాట్ ఫారాలు, ప్యాసింజర్ వెయిటింగ్ హాల్స్ పనుల పురోగతిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేక వెయిటింగ్ గదులు, ఏసీ ప్రయాణికుల కోసం వసతి గదులు, జనరల్ క్లాస్ ప్రయాణికులకు మరింత అనుకూలంగా ఉండే వసతులు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి వర్యులు నారా లోకేష్ ఇటీవల కనిగిరిలో బయో గ్యాస్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆగష్టులో రైల్వేలైన్ ప్రారంభమవుతుందని ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. రైల్వే లైన్ ప్రారంభం వల్ల కనిగిరి నియోజకవర్గం ఆర్థికాభివృద్ధికి కీలక అడుగు వేయబడుతుంది. ప్రజలకు ప్రయాణ సౌకర్యం పెరగడమే కాదు, వాణిజ్య అభివృద్ధికి ఇది దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వాసవి మాత జయంతి మహోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, మే 5, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో గల శ్రీ సీతారామస్వామి వారి నిత్య భజన మందిరంలో ఈనెల 5న సోమవారం నుండి ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈనెల 7వ తేదీ వరకు వాసవి మాతాకు ఈ జయంతి మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఆర్యవైశ్య కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు కలశ స్థాపన, గణపతి పూజ అభిషేకములు, అర్చకులు జి.శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. జి.నిరంజన్ బాబు దంపతులు ఈ పూజల్లో కూర్చుకున్నారు. సాయంత్రం వేళల్లో అమ్మవారికి గీతా పారాయణం తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. దాతలు సీహెచ్ బ్రహ్మయ్య, కే.రాఘవరావులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈనెల 6న వాసవి మాతాకు లక్ష మల్లెల పూజ, 7న మధ్యాహ్నం సంతనూతలపాడు వాస్తవ్యులైన విజయవాడకు చెందిన శిఘాకొల్లి పాండురంగారావు, అనసూయ దంపతులు వారి కుమారులు సుందరేశ్వర్, రాధాకృష్ణలు ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలో భాగంగా ఈ ఏడాది వందలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. ఏడో తేదీ సాయంత్రం ఆర్యవైశ్య మహిళలచే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఘనంగా గ్రామోత్సవం జరగనున్నాయి. ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షులువేమామల్లేశ్వరరావు, సెక్రటరీపబ్బిశెట్టి ఆంజనేయులు,ఉపాధ్యక్షులు శిఘాకొల్లి సత్యనారాయణ, కోశాధికారి వేమా చిన్న వెంకట కృష్ణారావు, కమిటీ సభ్యులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు.

## ఎస్‌టి రిజర్వేషన్ వర్గీకరణతో యానాదులకు న్యాయం

**- వైఆర్‌పిఎస్ పెంచలయ్య**



**ఒంగోలు టౌన్, మే 5, ప్రభాతవార్త**

ఎస్‌టి రిజర్వేషన్ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ యానాది రిజరే ్వషన్ పోరాట సమితి పోరుబాట ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమంలో వైఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు అవుతున్నా యానాదుల జీవితాలలో వెలుగులు లేవని, రాజ్యాంగ ఫలాలు అందించడంలో పాలకులు వైఫల్యం చెందారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోద ముద్ర వేసిన దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చర్యలు ఆశిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ ఉదో ్యగాల విషయంలో యానాదులకు జరుగుతున్న అన్యాయం తెలిసిందేనని,ఎస్‌టి రిజర్వేషన్‌వర్గీకరణతోనే యానాదులకు మేలు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఎపి గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఈగ్రశ్రీనివాసరావు మాట్లాడుతూ యానాదులు చైతన్యం అవుతున్నారని, అభ్యున్నతి కోరుకుంటున్నారని ప్రభుత్వ పెద్దలు అర్థం చేసుకుని ఎస్‌టి రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలన్నారు.

## ఎస్పీ దామోదర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్సై, కానిస్టేబుళ్లు



**కొనకనమిట్ల, మే 5, ప్రభాతవార్త**

ఇటీవల పొదిలిలో జరిగిన భారీ దొంగతనాలలో ముగ్గురు దొంగలను పట్టుకున్న కేసులో కొనకనమిట్ల ఎస్సై రాజ్ కుమార్, ముగ్గురు కానిస్టేబుళ్లు సోమవారం ఒంగోలులో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కొనకనమిట్ల ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్ బండి మురళికృష్ణ, కానిస్టేబుళ్లు గురు ప్రసన్న, అంకయ్యలు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం

**- వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**



**గిద్దలూరు, మే 5, ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, తొలకరి చినుకులు పడగానే ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం మధ్యాహ్నం రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్ రెడ్డి రైతులకు తీపి కబురు తెలిపారు. పెట్టుబడి సహాయం క్రింద తొలకరి చినుకులు పడగానే రూ.7వేలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తర్వాత రెండు విడతల్లో రూ.7వేలు, రూ.6వేలు రైతులకు అందిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పంట నష్టం కూడా అందించిన దాఖలాలు లేవని అన్నారు. అడపాదడపా కొంతమందికి ఇచ్చి వారి వ్యక్తిగత మీడియలో ఆర్భాటంగా ప్రచారం చేశారని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గత ప్రభుత్వాన్ని విమర్శించారు. 96రకాల వ్యవసాయ పనిముట్లను గిద్దలూరు నియోజకవర్గంలో రైతులకు సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నిలబెట్టుకుందని బడులు తెరిచిన వెంటనే తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థి తల్లికి రూ.15వేలు అందించే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. ఇది రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతులకు మేలు చేసే ప్రభుత్వమని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ ఛైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, గిద్దలూరు అగ్రికల్చర్ ఏడిఏ బాలాజీ నాయక్, మండల ఏఓలు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, సొసైటీ బ్యాంకు ఛైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, కేతం శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేషా వలి, బోనేని వెంకటేశ్వర్లు, సోరెడ్డి మోహన్ రెడ్డి, తోట శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శిక్షణ

**సంతనూతలపాడు, మే 5, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జిల్లా పరిషత్ సీఈఓ సూచనల మేరకు నిజాం ఫిజియోథెరపి ఇనిస్టిట్యూషన్ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. ప్రతి ఒక్క ఉద్యోగి శారీరక వ్యాయామం, ఆహార అలవాట్లు పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు వినయ్ సూచించారు. శారీరక బలహీనతలు ఉన్నప్పుడు ఫిజియోథెరపీ చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వైద్యులు సూచనలు పాటించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎం.రమణమ్మ, నిజాం ఫిజియోథెరపీ ఇనిస్టిట్యూషన్ వైద్య ప్రతినిధులు, మండల స్థాయి సచివాలయాల సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి గ్రామ కమిటీల ఏర్పాటు

**- మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కృష్ణారావు**

**కొనకనమిట్ల, మే 5, ప్రభాతవార్త**

బీజేపీ బలోపేతానికి గ్రామ కమిటీలు కృషి చేయాలని ఆ దిశగా పార్టీ బలాన్ని నిరూపించేందుకు కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని మార్కాపురం నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జీ పీడీ కృష్ణారావు అన్నారు. పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్లలో సోమవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసి అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతన కమిటీలను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలాన్ని నిరూపించేందుకు కమిటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తూ బీజేపీపై అభిమానం ఉన్న వారి నుంచి సభ్యత్వం నమోదు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కే.శ్రీనివాస్ చౌదరి, ఇమామ్ కాశీం, మండల బీజేపీ కన్వీనర్ వెంకటేశ్వరరావు(కేవీఆర్), రంగస్వామి, నాయుడు, రాజస్థాన్ సింగ్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యలో రాణించాలంటే ప్రాక్టికల్ నాలెడ్జ్ అవసరం

**పొన్నలూరు, మే5, ప్రభాతవార్త**

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సావాలలో సంఘ్ చాలక్ మోహన్ భగవత్ జీ పిలుపు మేరకు స్పర్శ్, సర్వవ్యాప్తిలో భాగంగా కందుకూరు ఖండ పరిధిలోని పొన్నలూరు మండల కేంద్రంలో ఆదివారం 4వ తేదీ రాత్రి 8గంటలకు ఆర్ఎస్ఎస్ పొన్నలూరు శాఖ ఆధ్వర్యంలో సరస్వతీ బాల మందిర్, పొన్నలూరు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయంతో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన పొన్నలూరు విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆర్ఎస్ఎస్ శారీరక ప్రముఖ్ నాగశేఖర్ పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ పుస్తక నాలెడ్జ్ తో పాటుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకుంటే విద్యలో మీరు అనుకున్న స్థాయిని అందుకోగలరని విద్యార్థినీ, విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో సెకండ్ క్లాస్ విద్యార్థిని చలువాది తన్విశ్రీ తన భారత నాట్యంతో అందరిని అలరించింది. విద్యార్థులకు బహుమతిగా భరత మాత చిత్ర పటంతో పాటు ఒక పెన్ అందించడం జరిగింది. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## విద్యుదాఘాతంతో రైతు మృతి



**బల్లికురవ, మే 5, ప్రభాతవార్త**

మండలంలోని కూకట్లపల్లి గ్రామంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతుకు విద్యుత్ షాక్ తగలడంతో మరణించాడు. సోమవారం ఉదయం గ్రామానికి చెందిన సురభి నాగేశ్వరరావు(45) రోజు మాదిరిగానే పొలాల్లో పని చేసే పనులు చేసుకునేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో గడ్డి కోస్తూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై పొలంలోనే పడిపోయాడు. సమీపంలోని వారు గమనించి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అప్పటికే నాగేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఏసమ్మ ఫిర్యాదు మేరకు బల్లికురవ ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డీప్ బోరుకు శంకుస్థాపన



**మార్కాపురం, మే 5, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని 32వ వార్డులో గల చర్చి వద్ద నూతన డీప్ బోర్ నిర్మాణానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.వార్డు ప్రజలుతాగునీటి ఇబ్బంది విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే ఆయన స్పందించి డిప్ బోర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికిఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నని, అవసరమైన చోట డీప్ బోర్లను ఏర్పాటు చేసితీవ్రతరమైన నీటి సమస్యను పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని మహిళలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.మున్సిపల్ కమీషనర్ నారాయణ రావు ఇతరత్రా విభాగాల అధికారులతో ఎమ్మెల్యే చర్చించిఅక్కడికక్కడే సమస్యలను పరిష్కరించారు .ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, మున్సిపల్ కమీషనర్ నారాయణరావు, టీడీపీ నాయకులు కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం పౌరసేవల కొరకు వినూత్నంగా మనమిత్ర వాట్సప్

**- అద్దంకిలో విద్యుత్ శాఖలో ప్రధమంగా మన మిత్ర ద్వారా సేవలు**

**- ఏప్రియల్ నెలలో మనమిత్ర ద్వారా 38 సమస్యలు పరిష్కారం - నల్లూరి**



**అద్దంకి , మే 5, ప్రభాతవార్త**

ప్రభుత్వ పరంగా అన్నీ పౌరసేవలను అందించేందుకు మనమిత్ర వాట్సప్ గ్రూపు విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాల్సివుంది. అయితే అద్దంకిలో మాత్రం విద్యుత్ శాఖవారు మనమిత్ర యాప్ ద్వారా ఏప్రియల్ నెలలో 38 మందికి సేవలు అందించారు. సంబంధిత సమాచారాన్ని వాట్సప్ గ్రూపుల ద్వారా సంబంధిత వినియోగదారులకు, ఆర్జీదారులకు, సేవలు అందించారు. ఈ విషయాన్ని ట్రాన్స్‌కో ఈఈ మస్తాన్‌రావు సోమవారం తన చాంబర్‌లో జరిగిన సమావేశంలో వివరించారు. ఈ మనమిత్ర ద్వారా ఏప్రియల్ నెలలో డిపార్టుమెంటు ద్వారా లోఓల్టేజి, సమస్యలపై 10 దరఖాస్తులు, క్రొత్త సర్వీసులు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, తదితర 8దరఖాస్తులు, లైన్‌ల మార్పు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పులాంటి 3దరఖాస్తులు, వ్యవసాయ కనెక్షన్‌ల కొరకు 17దరఖాస్తులు, (అంటే 62మంది రైతులు ) మొత్తం 38దరఖాస్తులను ఏప్రియల్ నెలలో మనమిత్ర ద్వారా అర్జీదారులకు సేవలందించినట్లు ఈఈ వివరించారు. అద్దంకి డివిజన్ పరిధిలోనే మనమిత్ర యాప్‌ద్వారా సేవలు ప్రారంభించి విద్యుత్ వినియోగదారులకు సేవలందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, విద్యుత్‌శాఖ మంత్రిగా వున్న నేపద్యంలో ఆశాఖాపరమైన సేవలను మనమిత్ర ద్వార అందించడం ప్రారంభించామని ఆయన వివరించారు. దీంతో అద్దంకిలో వినూత్నస్థాయిలో సేవలందించడంలో విద్యుత్‌శాఖ ముందు వరుసలో వుంది అనడంలో సందేహం లేదు. ఇది ఇలా వుండగా వినియోగదారులకు అద్దంకిలో మనమిత్ర ద్వారా ఇప్పటి వరకు 38మందికి అందించిన సేవలు రాష్ట్ర స్థాయిలో వున్న విద్యుత్ సేవా కార్యాలయం నుండి కూడ మనమిత్ర ద్వారా సమాచారాం వస్తుందని కూడ ఈఈ పేర్కొన్నారు. ఏది ఏమైనా అద్దంకి విద్యుత్ శాఖ డివిజన్ తమ వినియోగదారులకు సేవలందించడంలో అన్నీ విధాల ముందు వరుసలో వుంది.

## 7 న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమం

**- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి - చిన్ని**



**అద్దంకి , మే 5, ప్రభాతవార్త**

శ్రీ చక్రసహిత శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమం ఈనెల 7వ తేదిన అత్యంత వైభవంగా జరుగుతుందని ఆలయ కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు తెలిపారు. అమ్మవారి ఆలయంలో జయంతిని పురస్కరించుకొని ఉదయం 4.30గంటలకు సుప్రభాత సేవ, 5గంటలకు గోపూజ, 6గంటలకు గుండిక నది వద్దకు, 9.30గంటలకు అభిషేకం, 11గంటలకు హోమం, 1గంటకు పూర్ణాహుతి, సాయంత్రం 6గంటలకు పుష్పయాగం, సాయంత్రం 7గంటలకు సామూహిక కుంకుమ పూజలు, నిర్వహించనున్నట్లు ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వాహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు తెలిపారు.

## రానున్న 3 రోజులు అప్రమత్తంగా ఉండాలి

**సంతనూతలపాడు, మే 5, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు రానున్న మూడు రోజులు ఈనెల 6,7,8వ తేదీల్లో మండలంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున పిడుగులు పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి సచివాలయంలో ప్లెక్సీలు వేయించి, ప్రజలలో అవగాహన కల్పించాలని సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అందుబాటులో ఉన్న చర్చిలు, దేవాలయాలు, మసీదులపై మైక్స్ ఉపయోగించుకుని పిడుగుపాటుపై దండోరా వేయించాలని, గ్రామాల్లో దండోరా వేసే వారితోనూ పిడుగు పాటుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు ఈ మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

# కొనసాగుతున్న సిహెచ్‌ఓల సమ్మె



**ఒంగోలు టౌన్, మే 5, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలంటూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చేపట్టిన సమ్మె సోమవారంతో 7వ రోజుకు చేరింది. దీక్షా శిబిరానికి ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. శరత్‌బాబు, ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిహెచ్‌ఓల న్యాయ పోరాటంపై ఆరోగ్యశాఖ మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, సమస్యలు పరిష్కారం అయ్యేదాకా అండగా నిలుస్తామని, 23శాతం హైక్, ఉద్యోగ భద్రత, ఎఫ్‌ఆర్‌ఎస్ నుంచి మినహాయింపు అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉందేనన్నారు. కార్యక్రమంలో ఎపిఎంసిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరుల కుటుంబాలను ఆదుకోవాలి

### - కిలారి పెద్దబ్బాయి డిమాండ్

**ఒంగోలు టౌన్, మే 5, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలం ఈదుమూడిలో, ఒంగోలు మండలం దేవరంపాడులో, చినగంజాం మండలం సోపిరాల సమీపంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.25లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఎపి గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మట్టి నమూనా సేకరణపై అవగాహన



**నాగులుప్పలపాడు, మే 5, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నాగులుప్పలపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి, రైతులకు మట్టి నమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.వెంకటరావు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా మూడు సంవత్సరాలకు ఒక సారి మట్టి పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. మట్టి పరీక్షల ఫలితాలు ప్రకారం మన భూమిలో సేంద్రీయ కర్బనము, స్థూల పోషకాలు సూక్ష్మ పోషకాలు, చౌడు లక్షణాల గురించి లవణ సూచిక గురించి తెలుసుకోవచ్చని తెలియజేశారు. రసాయన ఎరువులు మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా వాడుకోవాలని అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడకూడదని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం సూక్ష్మ పోషకాలు లోపాలు ఉన్న రైతులకు పూర్తి ఉచితంగా సూక్ష్మ పోషకాలు అందజేయనున్నట్లు తెలియజేశారు. నాగులుప్పలపాడు మండలంకు 2025-26 కి 1100 శాంపిల్స్ టార్గెట్‌గా ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించాలని అభ్యర్ధన

**చీరాల, మే 5,ప్రభాతవార్త**



అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ప్రకటించాలని ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని టీడీపీ నాయకుడు నక్కల వెంకట రమణారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే అమరావతిలో రూ.10,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆశల ప్రకారం రాజధానిని అమరావతిలో అభివృద్ధి చేయడం చాలా అవసరమని, దీని వల్ల భవిష్యత్తులో పరిపాలనలో స్థిరత్వం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. గుంటూరు- విజయవాడ- మంగళగిరి- తాడేపల్లి ప్రాంతాలను కలిపి గ్రేటర్ అమరావతిగా ప్రకటించాలనే సూచనను కూడా ఆయన వెల్లడించారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం కూడా అవసరమైన సహకారం అందించాలని కోరారు. అమరావతి విషయంలో స్పష్టత ఉండేలా, శాశ్వత రాజధానిగా ప్రకటించే పక్రియను ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వానికి నాయకత్వ సలహా ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌కు ఆర్ధిక సహాయం అందించిన సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి



**పెద్దదోర్నాల, మే 5, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం పెద్దబొమ్మలాపురం గ్రామానికి చెందిన బుట్టశేఖర్‌రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. స్పందించిన పెద్దదోర్నాల మండల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి తన యూనియన్ సభ్యులతో కలిసి పెద్దబొమ్మలాపురం వెళ్లి క్షతగాత్రుడు బట్టు శేఖర్‌రెడ్డి గృహాన్ని సందర్శించి అతని బాగోగులు అడిగి తెలుసుకుని మానవీయ కోణంలో తన వంతుగా రూ.5వేలు ఆర్ధిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి మాట్లాడుతూ తమ కుటుంబాల పోషణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రయాణికులను సురక్షితంగా ఇళ్లకు చేర్చి డ్రైవర్ల ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు లేదా వికలత్వం పొందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, అదృష్టవశాత్తు తీవ్ర గాయాలతో కోరుకుంటున్న డ్రైవర్ల కుటుంబాలకు పెద్దదోర్నాల సేఫ్టీ యూనియన్ అండగా నిలుస్తుందని, వారు ఆరోగ్య వంతులు అయ్యేంత వరకు తమ యూనియన్ సహాయ సహకారాలు అందజేస్తారని షేక్షావలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్ యూనియన్ సభ్యులు కాశయ్య, నారాయణ, బట్టు లక్ష్మీ నారాయణరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**దొనకొండ,మే 5,ప్రభాతవార్త**



దొనకొండ మండలం ఆరవల్లిపాడు గ్రామ సమీపంలో సోమవారం సుమారు మధ్యాహ్నము 12:30 గంటల సమయంలో త్రిపురాంతకం వారి సిబ్బందితో పేకాట ఆడుతున్నటు వంటి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 54,860/ రూపాయలను మరియు 4 ద్విచక్ర వాహనాలను,7 సెల్ ఫోన్స్‌ను స్వాధీన పరుచుకొని దొనకొండ పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళినారు.

# వేలం మా... లాటరియా.. లేదంటే మొత్తం బార్లన్ని రెన్యూవల్ చేద్దామా..?

- కొత్త పాలసీపై ప్రభుత్వం కసరత్తు
- వైసీపీ హయాంలో వేలంలో కేటాయింపు
- ఆగష్టుతో ముగియనున్న లైసెన్సుల గడువు
- ఈసారి ఫీజులు తగ్గించే యోచన
- ఆదాయ నష్టం, అక్రమాలు లేని పాలసీ దిశగా కార్యచరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**

ప్రభుత్వం కొత్త బారు పాలసీపై కసరత్తు చేస్తుంది. 2022లో వైసీపీ ప్రభుత్వం ఆడిన వేలంలో సాధించిన లైసెన్సుల గడువు ఆగస్టులో ముగుస్తుంది. కొత్త లైసెన్సుల కేటాయింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం లాటరీ లేదా వేలం విధానం ద్వారా కేటాయించాలా అని ఆలోచన చేస్తుంది. నూతన బార్ పాలసీపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా ఎలాంటి పాలసీ అయితే వివాదాలు లేకుండా ఉంటుందనే కోణంలో పలు ప్రతిపాదనలపై అధ్యయనం చేస్తుంది. అప్పట్లో 50 లక్షలు, రూ.35లక్షలు, రూ.15లక్షలతో మూడు స్లాబ్‌లతో బార్ పాలసీ ప్రకటించి వేలంనిర్ణయించి అత్యధిక ధరకు పాడిన వారికి కేటాయించారు. అంతక ముందు దాదాపు రెండు దశాబ్దాలుగా బార్లను రెన్యువల్ చేస్తూ వచ్చారు. దీంతో ప్రభుత్వాలు మారిన లైసెన్సీలు వారే ఉంటూ వచ్చారు. అయితే వారందరిని తీసేసి తమకు అనుకూలంగా ఉండే లైసెన్సీలు రావాలనే ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వం మొత్తం బార్ లైసెన్సులు రద్దు చేసింది. 2022లో వేలం ద్వారా కొత్త లైసెన్సులను ఎంపిక చేసింది. అయితే వారిలో పలువురు అతి భారి ధరకు వేలం పాడి బార్లు దక్కించుకున్నారు. రూ.15లక్షలు కనీస ధర ఉన్న బార్‌ను రూ.70లక్షల వరకు, రూ.35లక్షల బార్‌ను కోటికి పైగా పాడి వేలం దక్కించుకున్నారు. కానీ అంతంత ఎక్కువ ఫీజులతో వ్యాపారంలో నష్టం రావడంతో అనేక మంది మద్యలోనే లైసెన్సులు వదిలేసుకున్నారు. ఫలితంగా రాష్ట్రంలో ప్రస్తుతం 53 బార్‌లు ఖాళీగా మిగిలిపోయాయి. ఈ నేపధ్యంలో ఈ సారి గందరగోళం లేకుండా షాఫీగా పాలసీ ఉండేలా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ప్రధానంగా బార్లకు కొత్త లైసెన్సులు జారీ చేయాలా ఇప్పుడున్న వారికి రెన్యువల్ చేయాలా అనే దానిపై ఆలోచన చేస్తుంది. బార్లకు మళ్లీ కొత్తగా లైసెన్సులు కేటాయింపు అంటే వ్యాపారులు ఎక్కువ మంది ముందుకు రాకపోవచ్చనే వాదన వినిపిస్తుంది. ఎందుకంటే మద్యం షాపు అయితే ఒక షాపు తీసుకుని వెంటనే ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. లైసెన్సు గడువు ముగిశాక వెంటనే ఖాళీ చేస్తారు. కాని బార్ ఏర్పాటు చేయాలంటే రెస్టారెంట్ ఖచ్చితంగా ఉండాలి. నిర్దేశిత స్థలంలో బార్, అందులో కిచెన్ ఏర్పాటు చేయాలి. దీనికి ఎక్కువ పెట్టుబడి పెట్టాలి. ప్రతి మూడేళ్లకు కొత్తగా లైసెన్సులు ఎంపిక చేస్తే అంత పెట్టుబడి పెట్టేందుకు ఎక్కువ మంది ముందుకు రారు. అందుకే గతంలో బార్ లైసెన్సులు రెన్యువల్ చేసేవారు. అయితే వారంతా టీడీపీకి అనుకూలంగా ఉన్నారని, తమ అనుకూలమైన వ్యక్తులు ఉండాలనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం మొత్తం లైసెన్సులు రద్దు చేసి మూడేళ్ల కంటే ఈ ఏడాది ఆగష్టు వరకు కొత్త లైసెన్సులు మంజూరు చేసింది. ఇప్పుడు వాటిని రద్దు చేసి నూతనంగా లైసెన్సులు ఇస్తామంటే వ్యాపారులు వెనక్కితగ్గే అవకాశం ఉందని ప్రభుత్వం అనుకుంటుంది. ఒక వేళ కొత్త లైసెన్సులు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంటే ఈసారి ఎక్కువ కాలానికి లైసెన్సులు మంజూరు చేయాలనే ప్రతిపాదన కూడా వచ్చినట్లు తెలుస్తోంది. రెన్యువల్ కాకుండా కొత్త లైసెన్సులు జారీ చేయాలనుకుంటే లాటరీ లేదా వేలం కేటాయించాలి. గత ప్రభుత్వంలో షాపులు సర్కారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో బార్‌లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. కానీ ఇప్పుడు ప్రైవేటు షాపులు రావడంతో వ్యాపారం ఎక్కువ లాభసాటిగా ఉండకపోవచ్చనే అభిప్రాయం బార్ల వ్యాపారుల్లో ఉంది. అందుకే ఈ సారి లైసెన్సు ఫీజులు కూడా తగ్గించాలని ప్రభుత్వం భావిస్తుంది. స్టార్ హోటల్లోని బార్లకు కూడా భారీగా తగ్గించనున్నట్లు సమాచారం. మద్యం షాపులు, బార్‌లకు ఎక్సైజ్ శాఖ మద్యం సరఫరా చేస్తుంది. అయితే షాపులతో పోలిస్తే బార్లకు పది శాతం అదనపు ధరకు విక్రయిస్తుంది. బార్‌లు, షాపులకు ఒకే ధరకు మద్యం అమ్మాలని మద్యం వ్యాపారులు చాలా కాలం నుండి డిమాండ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల బార్ వ్యాపారులు షాపుల నుంచి మద్యం తీసుకువచ్చి అక్రమంగా విక్రయిస్తున్నారు. వీటిని అరికట్టాలంటే షాపులు, బార్లకు సరఫరా చేసే మద్యం ధరలు ఒకేలా ఉంచటం మేలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. మొత్తంగా ఆదాయం నష్టపోకుండా వ్యాపారంలో అక్రమాలు లేని పాలసీని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# ముప్పవపు వీరయ్య చౌదరి హత్య కేసులో అనుమానితులు అమ్మనబ్రోలు గ్రామవాసులు



**నాగులుప్పలపాడు, మే 5, ప్రభాతవార్త**

మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసులో ప్రధాన అనుమానిత నిందితుల అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వారు ఇప్పటికే పోలీసులు పలు దఫాలుగా విచారించి సమాచారం రాబట్టినట్లు తెలుస్తుంది. హత్య కేసులో పూర్వక్షంగా ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న వీరగందం దేవేంద్రనాథ్ చౌదరి, సాంబశివరావు సిద్దాంతి, ముప్పా సురేష్ వ్యాపారవేత్తతో పాటు మరి కొంత మంది అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన అనుమానితులను విచారించి నీకు తెలిసే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా హత్య కేసులో వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి, సిద్దాంతి, సాంబశివరావు, ముప్పా సురేష్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరందరూ ముప్పవరపు వీరయ్య చౌదరితో 2019 నుండి 24 వరకు వైసీపీ ప్రభుత్వం సానుభూతిపరులుగా పని చేసి అప్పటి ఎమ్మెల్యేలతో సాహిత్య ఏర్పరుచుకుని పంచాయతీ ఎన్నికల్లో వీరయ్య చౌదరి వర్గాన్ని ఓడించి వైసీపీ సానుభూతి పరులతో పంచాయతీని చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత కొన్ని నెలలకు జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో రెండు ఎంపీటీసీ స్థలాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుని వీరయ్య చౌదరి గ్రామంలో ఆదిపత్యాన్ని కొనసాగించారు. వ్యాపార లావాదేవీలు వ్యక్తిగత రాజకీయ వివాదాలు కలిసి ఆధిపత్యంతో ముప్పవరపు వీరయ్య చౌదరిపై కక్షపెంచుకున్నారు. అందులో భాగంగానే ఈ హత్యలో ప్రధాన పాత్ర ఉందని గ్రామస్తులు ముక్తకంఠంతో పోలీసులకు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో పోలీసులు కేసుని కోర్టుకి సమర్పించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. అమ్మనబ్రోలు గ్రామంలో ఈనెల 8న ముప్పవరపు వీరయ్య చౌదరి పెద్దకర్మ ఉండటంతో గ్రామంలో ముందస్తు శాంతి పద్దతిలో భాగంగా పోలీసు పికెట్ కొనసాగించడంతో పాటు మరో పికెటింగ్ సోమవారం కొనసాగిస్తున్నారు. అవసరమైతే 144 సెక్షన్ అమలు చేసే దిశగా పోలీసులు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**అమ్మనబ్రోలులో ఈదర :**

మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య వార్త తెలుసుకుని ఆయన మామయ్య మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు అస్వస్థతకు గురయ్యారు. ఆయన సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స కొనసాగించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పూర్తిగా కోలుకుని తిరిగి సోమవారం సాయంత్రం చేరుకున్నారు. ఆయన అల్లుడు ముప్పవరపు వీరయ్య చౌదరి పెద్దకర్మ ఈనెల 8న నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే హరిబాబును పరామర్శించేందుకు గ్రామస్తులు క్యూ కట్టారు.

# భక్తిశ్రద్ధలతో అభిషేక జల కలశ శోభాయాత్ర

## - 108 రకాల దివ్య పరిమళ పుష్ప ఫల ప్రసాదాలతో సారె సమర్పణ





**ఒంగోలు కల్చరల్,మే 5,ప్రభాతవార్త**

వాసవి కన్యకాపరమేశ్వరి వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో హిందూ మహిళలు సామూహికంగా108 కలశాలతో స్థానిక రంగారాయుడు చెరువు మంచినీటి తీర్థ జలముతో ఒంగోలు గాంధీ రోడ్డు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అర్చకస్వామి అమ్మవారి మూల విరాట్టుకు అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వినాయక పూజను ఉభయ దాతలచే అర్చకులు పూజాక్రతువులను జరిపించారు . అనంతరం దేవస్థానం నుండి హిందూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని 108 కలశాలను సిద్ధం చేసి అమ్మవారి నామస్మరణతో కలశాలను తలపై పెట్టుకుని గాంధీరోడ్డు, దక్షిణం బజార్, ఏనుగు చెట్టు వీధి, పప్పు బజార్, బంగారు వర్తక దుకాణ సముదాయాల మీదుగా ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల మీదుగా శోభాయమానంగా మంగళ వాయిద్యముల నడుమ రంగారాయుని చెరువు చేరుకుని గంగా మాతకు పూజ పూజ నిర్వహించి అభిషేక జలము సేకరించి ఆలయమునకు విచ్చేశారు. పువ్వాడ శ్రీమన్నారాయణ దేవస్థానంలో వాసవిపతాకమును ఎగురవేసి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మహిళలు ఒక్కొక్కరిగా అభిషేక జలమును అర్చకులకు అందించి అమ్మవారి అభిషేకంలో పాల్గొన్నారు. వాసవి క్లబ్ సభ్యులు శోభాయాత్రలో పాల్గొన్న భక్తుల అందరికీ మజ్జిగపంపిణీ చేశారు. సాయంత్రం ఆరు గంటలకు వాసవి కోలాట భజన మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు గాంధీ రోడ్డులోని కోదండ రామస్వామి దేవస్థానం వద్ద నుండి వాసవి మాతకు 108 రకాల దివ్య పరిమళ పుష్ప ఫల ప్రసాదాలతో ఊరేగింపుగా విచ్చేసి వాసవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పసుపు కుంకుమ గాజులు సారె సమర్పించి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ నుండి చెన్నై బయలుదేరిన వాసవిజ్యోతి ఆలయమునకు రాగా భక్తులు నీరాజనాలు సమర్పించారు. వాసవి కోలాట భజన మండలి వారిచే కోలాట నర్తనం,గుడి ఉత్సవం తీర్థ ప్రసాద వినిమయం జరిగినది.

# ఘనంగా ప్రారంభమైన వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు





**ఒంగోలు కల్చరల్,మే 5,ప్రభాతవార్త**

ఒంగోలు రంగారాయుడు చెరువు వద్ద గల గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో, కర్నూల్ రోడ్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో, శ్రీరామ్ కాలనీలోని బ్రహ్మంగారి మందిరంలో, మంగమూరు డొంక అచలానంద ఆశ్రమం లో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని బ్రహ్మంగారి దేవస్థానాల్లో ఆలయ అర్చకులు గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామికి అభిషేక కైంకర్యంలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గర్భాలయంలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్టుకు పాలు, పెరుగు, తేనె, నెయ్యి, వివిధ రకాల పండ్ల రసాలు, పరిమళ ద్రవ్యాలతో నేత్రోత్సవంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో పుష్పాలంకరణ గావించి మహా మంగళహారతులను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు విశేషంగా పాల్గొని అభిషేక జలాలను ప్రోక్షణ చేయించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త మండలి సభ్యులు, పాలక మండలి సభ్యులు, వేద పండితులు, అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు.

## మే 8 న విశాఖలో తలసేమియా రన్

### - పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి

**ఒంగోలు - ప్రభాతవార్త**

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమౌతోంది. 2025జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్ వైజాగ్"ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా 10ీ, 5ీ లేదా 3ీ రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు.ఈ సంవత్సరం తలసేమియాఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తలసేమియారన్ డాట్ కామ్‌లో



చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి,ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకంచేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం.లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు.ఇతర వివరాలకు +919652974235/9100433499 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణపై ఏపీటీఎఫ్ నిరసన

- ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రయోగశాలగా మారనివ్వొద్దు
- ఐ.విజయసారధి



**కనిగిరి, మే 5, (ప్రభాతవార్త**
విద్యా సంస్కరణల పేరిట చేపడుతున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణను వ్యతిరేకిస్తూ ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేకు కనిగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జోన్‌లోని ఆరు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ.విజయ సారధి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఎస్జీటీలు ఉండేలా చేయాలి. ప్రాథమిక తరగతులు ను హైస్కూల్‌కు అనుసంధానించడాన్ని వెంటనే ఉపసంహరించాలి. విద్యా రంగాన్ని ప్రయోగశాలగా మార్చకూడదు. ప్రాథమిక పాఠశాలలను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తొమ్మిది రకాలుగా పాఠశాలలను విభజించే విధానాన్ని రద్దు చేయాలి. ప్రతి హైస్కూల్లో విద్యార్థుల సంఖ్య 45 దాటినప్పుడు రెండవ సెక్షన్ మంజూరు చేయాలని కోరారు. కనిగిరి మండల శాఖ అధ్యక్షుడు ఏ.హజరత్‌రెడ్డి, సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్షుడు తోట.శ్రీనివాసులు,సీఎస్‌పురం నాయకుడు పి.మాలకొండయ్య తదితరులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పీఈ పోస్టులు రోల్‌తో సంబంధం లేకుండా కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, 12వ పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జోన్ నాయకులు కేవీ సుబ్బయ్య, షేక్ హుస్సేన్, కే.రామ్మోహన్, ఎన్వి నారాయణ, ఎన్.రమేష్‌బాబు, పి.అరుణ, ఎన్.సంధ్యారాణి, సయ్యద్ సల్మా, మవ్వ ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు మెమోరాండం అందజేశారు.



## బత్తుల బ్రహ్మనందరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, మే 5, (ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా సోమవారం ఒంగోలు వైఎస్సీ పార్టీ కార్యాలయంలో బత్తుల బ్రహ్మనందరెడ్డిని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, ఆవుల తిరుపతిరెడ్డి(ఏటీఆర్), చింతం శ్రీను, ముల్లంగి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రకృతి విపత్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ సంజీవరావు

**తాళ్లూరు, మే 5, (ప్రభాతవార్త**
ప్రకృతి విపత్తులు, పిడుగు పాటుకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు ఒక ప్రకటనలో కోరారు. ప్రకృతి విపత్తులు సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ దిశగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, గాలి దుమారం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపధ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులకు తహశీల్దార్ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి విపత్తుల సమయంలో గ్రామ స్థాయి సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పిడుగుపాటుకు దారి తీసే పరిస్థితులు, ఆయా సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. దప్పు చాటింపుతో పాటు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను దిశా నిర్దేశం చేశారు. వాతావరణ మార్పులపై ప్రభుత్వం నుంచి ఎప్పటికప్పుడు వస్తున్న హెచ్చరికలను గమనించి ఆయా విషయాలను ప్రజలకు చేరవేయాలని చెప్పారు.

## 8 రకాల పాఠశాలల ప్రతిపాదన విరమించుకోవాలి

- వాకా జనార్ధన్‌రెడ్డి



**దర్శి, మే 5, (ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించాలని, 8 రకాల పాఠశాలల ప్రతిపాదనను విరమించుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి స్థానిక తహశీల్దార్ ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలను అంటే ఒకటి నుండి ఐదు తరగతి వరకు మోడల్ ప్రాథమిక పాఠశాల లేదా బేసిక్ ప్రాథమిక పాఠశాలలుగా కొనసాగించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా రెండు ఎస్జీటీ పోస్టులు ఉండే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం, పీడీ పోస్టులుమంజూరు చేయాలని, 45 మంది విద్యార్థులు దాటిన పోట రెండవ సెక్షన్ ఇవ్వాలని అన్నారు. అనంతరం పలు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, ఉపాధ్యాయులు లేవి ప్రసాద్, రంగస్వామి, టి.శ్రీనివాసులు, మస్తాన్‌వలి, మంజుల, కోటేశ్వరమ్మ, ఎన్.జాన్, వేమా రమణయ్య, చక్రధర్, జి.వేణు, అమర శ్రీనివాసులు, లోకిరెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్కే భాష, కంట శ్రీనివాసులు, మాగులూరి శ్రీనివాసులు, పీవీ నారాయణ, సుబ్బు కృష్ణ, బండారి వెంకటేశ్వర్లు, నరసింహారావు, భోగి రెడ్డి శ్రీను, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్లకు ఆహ్వానించిన ఇన్‌ఛార్జీ దద్దాల



**కనిగిరి, మే5, (ప్రభాతవార్త**
పీసీపల్లి మండలం వెంగళా పురం గ్రామంలో ఈనెల 16వ తేదీ జరగనున్న శ్రీ పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవానికి జిల్లా వైసీపీ నాయకులను కనిగిరి వైఎస్సార్ సీపీ దద్దాల నారాయణయాదవ్ ఆహ్వానించారు. సోమవారం ఒంగోలు పార్టీకార్యాలయంలో రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మార్కాపురం ఇన్‌ఛార్జీ అన్నా రాంబాబు, ఒంగోలు ఇన్‌ఛార్జీ చుండూరి రవిలను మర్యాదపూర్వకంగా కలిసి పీసీపల్లి మండల వైసీపీ నాయకులతో కలిసి పూలబొకేలు, పుష్పగుచ్చాలు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీపల్లి మండల వైసీపీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, నాగోతు శ్రీకాంత్ చౌదరి, చెన్నుపాటి వెంకట్రావు చౌదరి, రేగుల బాలయ్య చౌదరి, ముల్లంగి రవీంద్రరెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, చింతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ బూచేపల్లి



**దర్శి, మే 5, (ప్రభాతవార్త**
మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో ఇటీవల ఆటో ప్రమాదంలో గాయపడి నరసరావుపేట హాస్పిటల్లో చికిత్స పొంది సోమవారం ఇంటికి వచ్చిన ఐదు మంది బాధితులకు దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. సోమవారం దర్శి మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర మున్సిపాలిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, దర్శి పట్టణ అధ్యక్షులు ముత్తినీడి సాంబయ్య, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ కొరివి కోటయ్యలు గ్రామంలో బాధితులకి సాయాన్ని అందించడం జరిగింది.

## పెద్ద పైపులైన్‌కి వెంటనే మరమ్మత్తులు చేపట్టిన

### మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు



**దర్శి, మే 5, (ప్రభాతవార్త**
దర్శిలోని కురిచేడు రోడ్డులో 600 డయ ఏసీ మెయిన్ పైపులైన్ డ్యామేజ్ జరగగా వెంటనే స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అక్కడకు చేరుకుని వెంటనే పైపులైన్‌కి మరమ్మత్తులను ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా వెంటనే పూర్తి చేయటం జరిగింది. ప్రజలు అధికారులు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు హనుమాన్‌బాబు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో భారీ దొంగతనాలలో దొంగలను పట్టుకున్న

### కేసులో సీఐ, ఎస్సై, కానిస్టేబుళ్ళను అభినందించిన ఎస్పీ

**కొనకనమిట్ల, మే 5, (ప్రభాతవార్త**
పొదిలిలో ఇటీవల జరిగిన భారీ దొంగతనం కేసులో ముగ్గురు దొంగలను చాకచక్యంగా పట్టుకున్న కేసులో పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు, ఎస్సై వి.వేమన, కానిస్టేబుళ్లను సోమవారం ఒంగోలులో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. పొదిలి సీఐ, ఎస్సైతో పాటు కానిస్టేబుళ్లు కోటి, షాకీర్‌లు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.





## బ్రహ్మోత్సవాలు వేలంలో 15,63,500 ఆదాయం



**సింగరాయకొండ, మే 5,(ప్రభాతవార్త**
మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జూన్ ఆరు నుండి పదహారు వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు సోమవారం వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కందుకూరు దేవస్థానం ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ కృష్ణ వేణి మాట్లాడుతు ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తులు వినోదం కొరకు నిర్వహించే జెయింట్ వీల్లు (రంగుల రట్నం) తిప్పుకొని హక్కుకు 12,లక్షలు 10 వేలు, టెంకాయలు అమ్ముకునే హక్కుకు 1 లక్ష 92 వేలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొని హక్కుకు 1లక్ష పదివేలు ,కళకండ,లడ్డు ప్రసాదం అమ్ముకోను హక్కుకు 52500 రూపాయలు వ్యాపారస్తులు ద్వారా మొత్తం 15,63,500 ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం 11 లక్షలు 89 వేలు రాగా, ఈ సంవత్సరం 3 లక్షలు 74 వేలు ఆదాయం పెరిగినట్లు తెలిపారు. కూల్‌డ్రింక్ దుకాణం ఏర్పాటుకు ఎవరు ముందుకు రాకపోవడంతో పాటను మళ్ళీ నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, మోతకాపులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన ఎస్సై కరుణాకర్



**ముండ్లమూరు, మే 5, (ప్రభాతవార్త**
ముండ్లమూరు యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం ప్రారంభించిన ఎస్సై కే.కమలాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో కూడా నైపుణ్యతని ఏర్పాటు చేసుకోవాలని, గెలుపు ఓటములని ప్రతి ఒక్కరు స్వీకరించాలన్నారు. ఈ టోర్నమెంట్‌కి ప్రథమ బహుమతి బేతపూడి రామారావు, రావూరి దుర్గా ప్రసాద్ రూ.25,116, ద్వితీయ బహుమతి మేదరమెట్ల వెంకట్రావు, మేదరమెట్ల అచ్చయ్య రూ.15,116, తృతీయ బహుమతి ఆనం నాగేశ్వరరావు రూ.10,116, బహుమతులని స్పాన్సర్ చేశారు. అదే విధంగా మేదరమెట్ల వీరనారాయణ టెన్నిస్ బాల్స్, కుమ్మిత పేరారెడ్డి టీషర్ట్స్, వీరపనేని శ్రీను టెంట్ హౌస్, తాతపూడి పెద్ద రోశయ్య మైక్, గంధం యాకోము మేన్ ఆఫ్ ద సిరిస్, తాతపూడి ప్రవీణ్ ప్రతి బ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, తాతపూడి సాలెం వాటర్, వీరందరూ స్పాన్సర్ చేయటం జరిగింది. ఈ మ్యాచ్‌లో ఎంట్రీ రూ.700లు చెల్లించాలని కమిటీ వారు తెలిపారు. నియమ నిబంధనలు కలవని, ఫైనల్ నిర్ణయం ఎంపేర్లు కమిటీ వారిదేనని అన్నారు. మొదటి రోజు మ్యాచ్ లో గంగవరం, శంకరాపురం గ్రామాలు తలపడగా గంగవరం టీము విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతపూడి రామారావు, యువకులు కమిటీ వారు పాల్గొన్నారు.

## ఆటపాటలతో వేసవి శిక్షణా తరగతులు



**గిద్దలూరు, మే 5 (ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా సోమవారం విద్యార్థులకు దేశభక్తి గేయాలు, నీతి కథలు, సంగీతం, క్యారమ్స్ యోగా ఓరుగామి, చెస్, డ్రాయింగ్ నందు శిక్షణనివ్వడం జరిగింది. విద్యార్థులు విరివిగా పాల్గొని వారి యొక్క అకాడమిక్ విద్యా విధానంతోపాటు మానసిక, సాంస్కృతిక అభివృద్ధిలో భాగంగా వినూత్న రీతిలో పిల్లల స్థాయికి తగ్గట్లు గ్రంధపాలకురాలు ఎన్ లక్ష్మీ ప్రసన్న మరియు ఉపాధ్యాయులు జెఎం శివప్రసాద్‌లు శిక్షణనిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

## ఒంటరిగా అడవిలోకి వెళ్లొద్దు

### : డిఆర్ఓ ప్రసాద్ రెడ్డి






**అర్ధవీడు, మే 5, (ప్రభాతవార్త**
అర్ధవీడు నల్లమల అటవీ ప్రాంతంలోకి ప్రజలు ఎవ్వరూ ఒంటరిగా వెళ్ళొద్దని మార్కాపురం డిప్యూటీ రేంజర్ ప్రసాద్ రెడ్డి ప్రజలను హెచ్చరించారు. అర్ధవీడు మండలంలో పెద్దపులి సంచరిస్తూ పశువులను చంపుతుండటంతో ఆయన ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజలకు సూచనలు చేశారు. అటవీ ప్రాంతంలోనికి సాయంత్రం 5గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు వెళ్ళకూడదని ఆయన స్పష్టం చేశారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధైర్య పడకుండా రాత్రి సమయాల్లో ఇళ్ళవద్దనే ఉండాలని, అటవీ ప్రాంతం వైపుకు వెళ్ళరాదని సూచించారు.

# నంబూరివారిపాలెంలో శరవేగంగా విద్యుత్ లైన్‌ల ఏర్పాటు

- మంత్రి ఆదేశాలతో ముమ్మరంగా పనులు
- 20లక్షల వ్యయంతో పనుల నిర్వహణ
- పనులను పరిశీలించిన ఈఈ మస్తాన్‌రావు
- విద్యుత్ సమస్యలు తీరాయి
- కాలనీవాసుల ఆనందం

**అద్దంకి , మే 5, (ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని నంబూరివారిపాలెం లో సుమారు 1972 ఆప్రాంతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు శిధిలావస్థకు చేరి, ఆకాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపద్యంలో ఏప్రియల్ 14వ తేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నంబూరివారిపాలెంకు వచ్చిన స్థానిక శాసనసభ్యులు, విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి విద్యుత్ లైన్‌ల సమస్యలు కాలనీ వాసులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాత స్తంభాల స్థానంలో కొత్తస్తంభాలను, నూతనంగా తీగలను లాగి త్వరగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్‌సమస్యను పరిష్కరించాలని ఆశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశం తడవుగా ఆశాఖ అధికారులు, యుద్ధప్రాతిపధికన నూతన స్తంభాలను ఏర్పాటు చేసి, లైన్‌లను లాగే కార్యక్రమాన్ని ప్రారంభించి, అపనులను తుది దశకు చేర్చారు. ఈ పనుల నిర్వహణను ట్రాన్స్‌కో ఈఈ నల్లూరి మస్తాన్‌రావు సోమవారం నంబూరివారిపాలెం సందర్శించి పరిశీలించారు. పాత నంబూరివారిపాలెంలో కూడ విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే సంబంధిత లైన్‌లు కూడ పూర్తిచేయాలని మస్తాన్‌రావు ఆదేశించారు. ఇప్పటికే 45స్తంభాలను ఏర్పాటు చేసినట్లు మరో 20స్తంభాలను ఏర్పాటు చేయాల్సివుందని త్వరలో ఈ పనులను పూర్తిచేస్తామని ఈఈ మస్తాన్‌రావు వెల్లడించారు. కాలనీలో విద్యుత్ లైన్‌ల ఆధునీకరణకు





మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవ నేపద్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం ఈపనులకు 20లక్షల దాక, నిధులు వెచ్చించినట్లు ఈఈ వివరించారు. ఈ నేపద్యంలో పనుల పరిశీలనకువచ్చిన ఈఈకి కాలనీవాసులు తమ సమస్య తీరందని మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆనందం వ్యక్తంచేశారు.

### ఇళ్ళ ఆవరణలో విద్యుత్ స్తంభాలతో ఇక్కట్లు

**ఏడుకొండలు**



కాలనీలో ఎప్పుడో వేసిన విద్యుత్ స్తంభాలు శిధిలావస్థకు చేరి, ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే ఆందోళన కాలనీవాసుల్లో వుంది. అయితే మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ఆ బెంగ తీరింది. మంత్రికి, ఆశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని కాలనీవాసి పెంచలమ్మ ప్రభాతవార్తతో అన్నారు.

### ఇళ్ళకు ఆనుకొని విద్యుత్ తీగలు

**పెంచలమ్మ**



కాలనీలో నివాస గృహాలకు ఆనుకొనే విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నాయి. విద్యుత్ స్తంభాల కూడ శిధిలావస్థకు చేరాయి. క్రొత్త స్తంభాలు తీగల ఏర్పాటుతో కాలనీలో విద్యుత్ సమస్యలు తీరాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అధికారులకు ప్రత్యేక నమస్కారాలు అని కాలనీవాసి ఏడుకొండలు ప్రభాతవార్తతో అన్నారు.

6-5Pg5exHMNWJQEP.qxd:6-5Pg5exHMNWJQEP.qxd 01/01/01 7:41 AM Page 1





## విదేశాల్లో నిర్మించే సినిమాలపై 100 శాతం టారిఫ్

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, మే 5:** టారిఫ్ బాంబుతో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లనూ అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వణికిస్తున్నారు. ఇప్పటికే సుంకాల మోతతో పలు రంగాలను కుదిపేసిన ఆయన.. సినీ పరిశ్రమనూ వదల్లేదు. విదేశాల్లో చిత్రీకరించి అమెరికాలో విడుదల చేసే సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు తాజాగా సంచలన ప్రకటన చేశారు. కొందరు హాలీవుడ్‌ను నాశనం చేస్తున్నారని, అందుకే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'అమెరికాలో సినీ పరిశ్రమ వేగంగా పతనమవుతోంది. మా దర్శక, నిర్మాతలు, స్టూడియోలను యునైటెడ్ స్టేట్స్ నుంచి దూరం చేసేందుకు ఇతర దేశాలు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. దీంతో హాలీవుడ్, ఇతర సినీరంగ విభాగాలు నాశనమవుతున్నాయి. ఇతర దేశాలు చేస్తున్న సమష్టి కుట్ర ఇది. దీన్ని దేశ భద్రతకు ముప్పుగా పరిగణిస్తున్నాం. అందువల్ల, విదేశీ గడ్డపై నిర్మించి మన దేశంలోకి వచ్చే సినిమాలపై 100 శాతం సుంకం విధించే ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా వాణిజ్య శాఖ, వాణిజ్య ప్రతినిధులకు అధికారాలు ఇస్తున్నా' అని ట్రంప్ రాసుకొచ్చారు. దీనిపై అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ స్పందిస్తూ 'మేం దానిపై పనిచేస్తున్నాం' అని సమాధానమిచ్చారు.

అయితే, అమెరికాలో సినిమాలను విడుదల చేసే విదేశీ నిర్మాణ సంస్థలకు ఈ టారిఫ్‌లు విధిస్తారా? ఓవర్సీస్‌లో నిర్మించే అమెరికా సినిమాలపై వేస్తారా అన్న దానిపై స్పష్టం లేదు. త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమాలను వస్తువుగా కాకుండా మేధో సంపత్తిగా పరిగణిస్తుండటంతో వీటిపై ఎలాంటి టారిఫ్‌లు విధించడం లేదు. అయితే, హాలీవుడ్ వెలుపల షూటింగ్‌లు చేసే సినిమాలు, టెలివిజన్ కార్యక్రమాలకు కొన్ని నగరాలు భారీ ఎత్తున పన్ను మినహాయింపులు కల్పిస్తున్నాయి.

దీంతో ఇటీవల కాలంలో చాలా నిర్మాణ సంస్థలు తమ కార్యకలాపాలను హాలీ వుడ్ నుంచి టొరంటో (కెనడా), డబ్లిన్ (ఐర్లాండ్) వంటి నగరాలకు తరలించాయి. ఈ క్రమంలోనే ట్రంప్ తాజా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## కెనడా నుంచి హిందువులను పంపించేయండి

### ఖలిస్థానీల దుష్ప్రచారం




**ఒట్టావా, మే 5:** కెనడాలో ఖలిస్థానీల దుశ్చర్యలు ఆగడం లేదు. తాజాగా ఆ దేశం నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించాలంటూ వేర్పాటువాదులు టొరంటోలోని మాల్టన్ గురుద్వారాలో ఓ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత ప్రధాని మోడీ, హోమ్‌మంత్రి అమిత్‌షా, విదేశాంగ మంత్రి జైశంకర్ బొమ్మలను అభ్యంతరకర రీతిలో ఓ బోనులో పెట్టి ప్రదర్శించారు. ఇటీవల ఖలిస్థానీ మద్దతుదారులు ఓ గురుద్వారా, మందిరంలో విధ్వంసం సృష్టించారు. ఆ తర్వాత ఈ కార్యక్రమం జరగడం గమనార్హం.

కెనడాలోని హిందూ సమాజానికి చెందిన ఓ నాయకుడు షవన్ బిండా ఈ విడియోను ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదు. ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న హిందూ వ్యతిరేకత ఇది. కెనడాలో జరిగిన అతి భయంకరమైన దాడికి ఈ గ్రూపే కారణం' అని రాసు కొచ్చారు. ఆయన కనిష్కా బాంబింగ్ ఘటనను గుర్తు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

కెనడాకు చెందిన విలేకరి డానియల్ బోర్డమన్ కూడా హిందూ వ్యతిరేకతను రెచ్చగొడుతూ ఖలిస్థానీలు నిర్వహించిన కార్యక్రమం విడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అంతేకాదు ఖలిస్థానీలపై చర్యలు తీసుకోవడంలో కొత్త ప్రధాని మార్క్ కార్నీకిక మాజీ ప్రధాని ట్రూడోకు ఏమైనా తేడా ఉందా అని ప్రశ్నించారు.

ఖలిస్థానీలు కేంద్ర మంత్రులను బెదరించడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల రైల్వే శాఖ సహాయ మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూను హత్య చేయడానికి వారు కుట్రలు పన్నుతున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో లీకైన కొన్ని స్క్రీన్‌షాట్లు తన దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షాపై కూడా ఖలిస్థానీ సంస్థ వారిస్ పంజాబ్‌దే నాయకులు కక్ష పెంచుకొన్నట్లు పేర్కొన్నారు



## అమెరికాలో భారతీయ విద్యార్థి అరెస్టు

**నార్త్‌కరోలినా, మే 5:** అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన ఓ భారతీయ యువకుడు కటకటాలపాలయ్యాడు. చట్టాన్ని అతిక్రమించి మోసానికి పాల్పడినట్లు తేలింది. నార్త్ కరోలినాలో చోటుచేసుకున్న ఈ ఘటనలో, 21 ఏళ్ల కిషన్ కుమార్ సింగ్ అనే యువకుడు గైల్‌ఫోర్డ్ కౌంటీ పోలీసులకు పట్టుబడ్డాడు. వృద్ధ మహిళను మోసం చేసేందుకు అతను ఫెడరల్ ఏజెంట్‌లా నటించినట్టు అధికారులు వెల్లడించారు. స్టోక్స్‌డేల్ అనే ప్రాంతంలో నివసించే 78 ఏళ్ల వృద్ధురాలికి కొన్ని అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చాయి. కాల్ చేసిన వ్యక్తులు తమను ఫెడరల్ అధికారులు అని చెబుతూ, ఆమె బ్యాంకు ఖాతా ఒక నేరంలో భాగమైందని భయపెట్టారు. వృద్ధురాలిని నమ్మబలికి, ఆమె డబ్బును తక్షణమే విత్‌డ్రా చేసి, భద్రత కోసం' తమకు అంద జేయాలని ఒత్తిడి చేశారు. ఈ క్రమం లో, ఆమె ఇంటికి ఫెడరల్ ఏజెంట్‌లా వేషధారణలో వచ్చిన వ్యక్తి కిషన్ కుమార్ సింగ్. డబ్బు తీసుకోవడానికి వచ్చిన క్షణానికే పోలీసులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. కిషన్ కుమార్ సింగ్ విద్యార్థి వీసాతో 2024లో అమెరికా వచ్చాడని పోలీసులు తెలిపారు. ఒహాయోలోని సిన్సినాటి ప్రాంతంలో నివాసముంటున్న అతడు నేరంలో నేరుగా పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. గైల్‌ఫోర్డ్ కౌంటీ షెరీఫ్ డానీ హెచ్. రోజర్స్ కూడా అరెస్ట్‌ను అధికారికంగా ధృవీకరించారు. ఈ కేసులో దోషిగా తేలితే, కిషన్ కుమార్ సింగ్‌కు అమెరికా చట్టాల ప్రకారం కఠిన శిక్షలు ఎదురవుతాయి. వీసా రద్దు కావడం, ఆయనపై దేశం నుంచి బహిష్కరణ వలె చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంచనా.

## నెలలతరబడి తీర్పులు పెండింగ్‌పై సుప్రీం అసహనం



**న్యూఢిల్లీ, మే 5:** రిజర్వులో ఉంచిన తీర్పుల ప్రకటనలో నెలల తరబడి జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్ లో ఉన్న తీర్పులపై నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని అన్ని హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం ఝార్ఖండ్‌కు చెందిన నలుగురు జీవిత ఖైదీల పిటిషన్‌ను విచారించిన సమయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 67 క్రిమినల్ కేసుల్లో తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత ప్రకటించకపోవడం పట్ల ఝార్ఖండ్ హైకోర్టుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో ఝార్ఖండ్ హైకోర్టు తమ క్రిమినల్ అప్పీళ్లపై తీర్పు రిజర్వ్ చేసిం దని, కానీ ప్రకటించలేదని నలుగురు జీవిత ఖైదీలు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయం విచారణ చేపట్టింది. ఈ పరిణామంపై తీవ్రమైన అసహనం వ్యక్తం చేసింది. ఆ అంశంపై కొన్ని మార్గదర్శకాలను చట్టబద్ధం చేస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వెల్లడించింది. 2025 జనవరి 31వ తేదీ లేదా అంతకుముందు వరకు తీర్పు రిజర్వ్ అయినప్పటికీ ప్రకటించని క్రిమినల్ కేసుల తోపాటు ఇంకా తీర్పు కోసం వేచి ఉన్న అన్ని కేసులకు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలి. అందులో క్రిమినల్, సివిల్ విషయాలు విడిగా ఉండాలి. అది సింగిల్ లేదా డివిజన్ బెంచ్ అనే విషయం అయినా క్లారిటీగా ఉండాలి అంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఝార్ఖండ్ హైకోర్టు నివేదికను పరిశీలించిన తర్వాత సుప్రీంకోర్టు ఆ ఆదేశాలను జారీ చేసింది. 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు డివిజన్ బెంచ్ విచారించిన 56 క్రిమినల్ కేసుల్లో రిజర్వ్ అయినా తీర్పు ప్రకటించలేదని నివేదికలో హైకోర్టు పేర్కొంది. అంతకుముందు 11 క్రిమినల్ కేసుల్లో తీర్పు ప్రకటించలేదని తెలిపింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో కూడా సకాలంలో తీర్పులు ప్రకటించకపోవడంపై హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతకాలం క్రితం, అనిల్ రాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో జోక్యం చేసుకుంది.

# పాకిస్థాన్‌కు భారత్ వరుస షాక్‌లు

### తాజాగా సలాల్ డ్యామ్ నీటిసరఫరా నిలిపివేత



**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. ఇప్పటికే బాగ్‌లిహార్ డ్యామ్ నీటిని ఆపేయగా తాజాగా సలాల్ డ్యామ్‌ను కూడా మూసివేసింది. ఈ రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టుల రిజర్వాయర్ల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన పూడికతీత పనులు చేపట్టింది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో దీనికి సంబంధించిన సమాచారాన్ని పాక్‌కు వెల్లడించలేదు. తొలిసారి ఆ ఒప్పందానికి భిన్నంగా భారత్ తీసుకొన్న తొలిచర్యగా నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో జమ్ముకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జమ్ములోని రాంబన్‌లో చినాబ్ నదిపై ఉన్న బాగ్‌లిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీటిని వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు అందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. జీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతేకాకుండా జమ్ము కశ్మీర్‌లోని డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునే పనులను భారత్ వేగవంతం చేస్తోంది. బాగ్‌లిహార్, సలాల్ డ్యామ్‌లలో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇలాంటి చర్యలపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పేది. సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాక్‌కు చెప్పకుండానే ఇప్పుడు భారత్, డ్యాంల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారత్ పెంచుకునే వీలు ఉంటుంది. గతవారంనుంచే రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను భారత్ మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌హెచ్‌పిసి పర్యవేక్షిస్తోంది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజను కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఇదే విధంగా పూడికతీత పనులు భారత్ చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం తగ్గుతుంది. పాకిస్థాన్‌లో వ్యవసాయ రంగం 80 శాతం సింధూ నదీ జలాలపైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ తీసుకుంటున్న చర్యలు దాయాదిపై పెను ప్రభావాన్ని చూపుతాయి. బురద తొలగింపు పనుల కోసం డ్యాంలలో ఉన్న నీటిని ఒకేసారి కిందకు వదలాల్సి వస్తుంది. అందుకే ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చీనాబ్ నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. పాకిస్థాన్ వైపు వరద లాంటి పరిస్థితి సంభవించింది. సలాల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 690 మెగావాట్లు. బాగ్‌లిహార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 900 మెగావాట్లు. సలాల్ డ్యామ్‌ను 1987లో, బాగ్‌లిహార్‌ను 2009లో ప్రారంభించారు. అయితే వీటిలో బురద తొలగింపునకు గతంలో పాకిస్థాన్ ఒప్పుకోకపోవడం వల్ల వీటి సామర్థ్యం కంటే తక్కువగానే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంలో పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా కేంద్రం వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ ఆరు పూర్తయిన తర్వాత, జమ్ము కశ్మీర్ 10 వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది.

సింధు జలాల ఒప్పందం ప్రకారం పాక్‌కు కేటాయించిన మూడు నదుల్లో విద్యుత్ ఉత్పత్తి డ్యాంలను మాత్రమే నిర్మించే అవకాశం భారత్‌కు ఉండేది. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టడంతో భారత్ పెద్ద ఎత్తున నీటి నిల్వ ప్రాజెక్టులు చేపట్టవచ్చు. సింధూ జలాల ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.

## స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన పాకిస్థాన్



**ఇస్లామాబాద్, మే 5:** 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించిన పాకిస్థాన్ పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి క్షిపణి ప్రయోగంతో పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. భూతలంపైకి 120 కి.మీ లక్ష్యం ఛేదించే ఫతా క్షిపణిని ప్రయోగించింది. ఈ మేరకు స్థానిక టెలివిజన్ ఛానల్ పీటీవీ న్యూస్ తెలిపింది. ప్రయోగ పరీక్ష విజువల్స్‌ను కూడా ప్రసారం చేసింది. సైనికుల కార్యాచరణ, సంసిద్ధతను నిర్ధరించడం, క్షిపణుల అధునాతన నావిగేషన్ వ్యవస్థ సహా కీలకమైన సాంకేతిక పరిమితులను ధ్రువీకరించడమే లక్ష్యంగా తాజా ప్రయోగం చేపట్టినట్లు పాకిస్థాన్ తెలిపింది. అయితే ఇటీవలే 450 కి.మీ లక్ష్యం ఛేదించే అబ్దాలి క్షిపణిని ప్రయోగించింది దాయాది దేశం. ఇప్పుడు ఫతా సిరీస్ బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాన్ని చేపట్టింది. అయితే ఏప్రిల్ 24, 25 తేదీల్లో కరాచీ తీరం వెంబడి ఎకనామిక్ ఎక్స్‌క్లూవ్ జోన్‌లో భూతలం నుంచి భూతలంపైకి క్షిపణి ప్రయోగాలు నిర్వహించేందుకు పాకిస్థాన్ నోటిఫికేషన్ జారీ చేసింది. అనంతరం ఏప్రిల్ 2627 మధ్య మరోసారి అలాంటి ప్రకటనే చేసింది. ఇటీవల ఏప్రిల్ 30 మే 2 మధ్య మరోసారి పరీక్షలు చేపడుతున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు 120 కి.మీ లక్ష్యం ఛేదించే క్షిపణిని ప్రయోగించింది. పహల్గాం దాడి తరువాత భారత ప్రభుత్వం పాక్‌తో సంబంధాలను తెంచుకోవడానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో 11 రోజులుగా వాస్తవాధీన రేఖ వెంబడి పాక్ సైన్యం వరుసగా కాల్పులు జరుపుతోంది. ఉగ్రదాడి అనంతరం భారత్ తమపై ప్రతీకార దాడి చేసే అవకాశం ఉందని పాక్ మంత్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం తమ సరిహద్దులో భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గగనతల రక్షణ, ఫిరంగి వ్యవస్థలను సిద్ధం చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఏప్రిల్ 23న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించింది. పాక్ హైకమిషన్ అధికారులను పర్సనాలిటీ నాన్ గ్రాటాగా ప్రకటించింది. వారంలోపు భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద అందించిన వీసాలను రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. పాక్‌కు చెందిన వస్తువుల ప్రత్యక్ష లేదా పరోక్ష దిగుమతులపై తక్షణ నిషేధం విధించింది.

## పాకిస్థాన్ నిధుల్లో కోత పెట్టండి..

### ఎడిబి అధ్యక్షుడితో సమావేశంలో కేంద్ర మంత్రి నిర్మల డిమాండ్



**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్‌పై భారత్ అన్ని రకాల చర్యలను చేపడుతోంది. దాని ఆర్థిక మూలాలను దెబ్బతీసే ప్రయత్నాలను భారత సర్కారు వేగవంతంగా చేసింది. ఈక్రమంలోనే ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) అధ్యక్షుడు మసాతో కందాతో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్తాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని ఆమె కోరారు. పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి ఉగ్రవాద సంస్థలకు నిధులు మళ్లుతున్నాయని నిర్మల పేర్కొన్నారు. ఫలితంగా ఉగ్రవాదం వ్యాప్తి జరుగుతోందన్నారు. ఇటలీ ఆర్థిక మంత్రి గియాన్‌కార్లో జియోర్గెట్టితో జరిగిన భేటీలోనూ ఇదే అంశాన్ని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారని అధికార వర్గాలు తెలిపాయి. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) గ్రేలిస్టులో మళ్లీ పాక్‌ను చేర్చాలని ఆమె కోరారని పేర్కొన్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ ప్రస్తుతం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి), అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి రోజులు వెళ్లదీస్తోంది. వివిధ రంగాల అభ్యున్నతి కోసమని చెబుతూ ఈ సంస్థల నుంచి పాకిస్తాన్ అప్పులు తీసుకుంటోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాక్‌ను చేరిస్తే 2024 జులైలో మూడేళ్ల కాల వ్యవధి కోసం రూ.59వేల కోట్ల (7 బిలియన్ డాలర్ల) రుణ ప్యాకేజీని పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ మంజూరు చేసింది. దీనిపైనా ఐఎంఎఫ్ ఎదుట ఆందోళన వ్యక్తం చేయాలని భారత సర్కారు యోచి స్తోంది. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో మళ్లీ పాకిస్తాన్‌ను చేర్చాలని ఐరోపాదేశాలను భారత్ బలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు అనుకూలంగా నిర్ణయం వెలువడితే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం కలుగుతుంది. ఆ దేశం అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అంతర్జాతీయ స్థాయిలో పాకిస్తాన్ ఆర్థిక ప్రతిష్ఠ దెబ్బతింటుంది. పాకిస్తాన్‌కు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అందించే నిధుల వినియోగంలో పారదర్శకత అవసరమని భారత్‌వాదిస్తోంది. తద్వారా పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు నిధులు చేరకుండా నిలువరించొచ్చని భారత సర్కారు సూచిస్తోంది. దీనివల్ల ప్రాంతీయసుస్థిరత సాధ్యమవుతుందని అంటోంది.

## జైళ్లు టార్గెట్‌గా మరో ఉగ్రదాడికి కుట్ర

### జమ్ము కాశ్మీర్‌లో జైళ్ల భద్రత పెంపు



**శ్రీనగర్, మే 5:** జమ్ముకశ్మీర్‌లో మరోభారీ ఉగ్రదాడి జరిగే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు భద్రతా బలగాలను అప్రమత్తం చేశాయి. ఈసారి ముష్కరులు జైళ్లను లక్ష్యంగా చేసుకోనున్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ జైళ్లలో ఉన్న కీలక ఉగ్రవాద నాయకులను విడిపించేందుకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిఘా వర్గాల హెచ్చరికలతో శ్రీనగర్ సెంట్రల్ జైల్, కోట్ బాల్వాల్ జైల్, జమ్ములోని జైళ్లకు భారీ ఎత్తున భద్రత కల్పించారు. పహల్గాం ఉగ్రదాడి దర్యాప్తులో భాగంగా చాలా మంది స్లీపర్ సెల్స్, ఓవర్ గ్రౌండ్ వర్కర్లను తీసుకొచ్చి ఈ జైళ్లలో ఉంచారు. వీరితో పాటు సైనిక వాహనంపై దాడికేసులో నిందితులైన నిస్సార్, ముష్తాక్ సహచరులను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రశ్నిస్తోంది. ఈనేపథ్యంలో జైళ్లపై దాడి జరగొచ్చనే సమాచారం నిఘా వర్గాలకు సమాచారం అందింది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) డీజీ శ్రీనగర్‌లో ఉన్నతాధికారులతో ఇందుకోసమే సమావేశమైనట్లు సమాచారం. 2023నుంచి జమ్ముకశ్మీర్‌లో జైళ్ల భద్రతను సీఐఎస్ఎఫ్ జవాన్లే చూసుకుంటున్నారు. ఇదే సమయంలో జమ్ము కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో సోమవారం భద్రతా దళాలు ముష్కరులు పన్నిన కుట్రను ఛేదించాయి. సైనిక బలగాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఉగ్రవాదులు దాచిన కమ్యూనికేషన్ పరికరాలు, ఐదు ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ స్థావరం సురాన్ కోట్ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే ఉంది. భద్రతా దళాలు, జమ్ముకశ్మీర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లోనే ఈ స్థావరాన్ని గుర్తించి, ధ్వంసం చేసినట్లు అధికారులు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సరిహద్దుల్లో కవ్వింపులు కొనసాగిస్తూనే ఉంది. గత 11 రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు జరుపుతున్న పాక్, మే 4,5 తేదీల్లో అర్ధరాత్రి దాటినతర్వాత కాల్పులకు దిగారు. పలు చెక్‌పోస్టుల వద్ద చిన్న ఆయుధాలతో పాక్ రేంజర్లు కాల్పులు జరిపినట్లు భారత సైన్యం తెలిపింది. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, రాజౌరి, నౌషెరా, సుందర్బని, అఖ్నూర్ సెక్టార్లలో కాల్పులు జరిగాయని వెల్లడించింది. పాక్ రేంజర్ల కాల్పులకు తగిన రీతిలో భారత్ బదులిచ్చినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.



## ఉద్రిక్తతలు కొనసాగితే భారత్ కంటే పాక్‌కే ఎక్కువ నష్టం

### మూడీస్ సర్వే

**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొన సాగితే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింటుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ హెచ్చరించింది. ఉద్రిక్తతల వల్ల భారత్‌తో పోల్చు కుంటే పాకిస్థానే తీవ్రంగా నష్టపోతుందని తెలి పింది. ఉద్రిక్తతల కారణంగా పాకిస్థాన్ వృద్ధి రేటు మందగించడం, నిధుల సేకరణకు పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ఇబ్బందులు వంటివి తలెత్తుతాయని మూడీస్ పేర్కొంది. పాకిస్థాన్‌కు బాహ్య అప్పుల లభ్యత పరిమితమై పోవడంతోపాటు ఆ దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోతాయని మూడీస్ హెచ్చరిం చింది. ఇప్పుడు విదేశీ అప్పుల చెల్లింపులకు అవి సరిపోని పరిస్థితి నెలకొన్నట్లు వెల్లడించింది. ఈ పరిస్థితుల్లో కూడా పాకిస్థాన్ ఐఎంఎఫ్ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. అదేవిధంగా భారత ఆర్థికవ్యవస్థ బలంగానే ఉంటుందని, స్థిరమైన వృద్ధిరేటును నమోదు చేస్తుందని మూడీస్ తెలిపింది. దీనికి తోడు నాణ్యమైన ప్రభుత్వ వ్యయాలు, ప్రజల వినిమయ శక్తి చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉంటా యంది. ప్రస్తుతప్రాంతీయ ఉద్రిక్తతల ప్రభావం అతిస్వల్పంగానే ఉంటుందని పేర్కొంది. భారత ఆర్థిక కార్యకలాపాల్లో పెద్దగా ఇబ్బందులు ఉం టాయని అనుకోబోమని, ఎందుకంటే భారత్‌కు పాక్‌తో ఉన్న ఆర్థిక సంబంధాలు అతి తక్కువని, భారత్ మొత్తం ఎగుమతుల్లో ఇస్లామాబాద్‌కు వెళ్లేవి 0.5శాతం మాత్రమేనని మూడీస్ వెల్లడిం చింది. 'ఇక మా జియోపొలిటికల్ అంచనా ప్రకా రం భారత్-పాక్ మధ్య పరిమిత స్థాయిలోనే సైనిక ప్రతిస్పందనలు ఉండవచ్చు. ఇక సమయాన్ని బట్టి అప్పుడప్పుడు ఇవి ఎగసిపడ వచ్చు. ఇరు దేశాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇలానే జరుగుతోంది. అంతేకాని విస్తృతస్థాయి సైనిక ఘర్షణకు ఇవి దారితీయవు' అని మూడీస్ రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది.




## గుండీలు ఎక్కువ ఉన్నాయని నీట్‌కు నో..

### సకాలంలో స్పందించిన కానిస్టేబుల్

**చెన్నై, మే 5:** వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2025 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. అయితే పరీక్ష రాసేందుకు వచ్చిన తమిళనాడులోని ఓ విద్యార్థినికి వింత అనుభవం ఎదురైంది. తాను వేసుకున్న డ్రెస్‌కు ఎక్కువ బటన్స్ ఉన్నాయని పరీక్షకు అనుమతి ఇవ్వలేదు. కానీ, అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ కానిస్టేబుల్ చేసిన సాయం వల్ల పరీక్షను రాయగలిగింది. తిరుప్పూర్ జిల్లాలోని ఏవీపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ కూడా నీట్ పరీక్ష కేంద్రంగా ఉంది. విద్యార్థులను అధికారులు చెక్ చేసిన తర్వాత లోపలికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలోనే కనిమొళి అనే విద్యార్థి పరీక్ష రాయడానికి అక్కడికి వచ్చింది. హాల్ టికెట్, ఫొటోను పరీక్షించారు. ఆ తర్వాత ఆమె ధరించిన డ్రెస్‌కు ఎక్కువ బటన్స్ ఉన్నాయని, అది నిబంధనలకు విరుద్ధమని విద్యార్థిని లోపలికి అనుమతించలేదు. దీంతో ఆ విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు కలిసి బటన్స్ తొలగించేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలోనే అక్కడే విధుల్లో ఉన్న ఓ మహిళ కానిస్టేబుల్ ఆ విద్యార్థికి జరిగింది చూసింది. వెంటనే ఆమె దగ్గరకు వచ్చి తన స్కూటీపై షాప్‌కు తీసుకెళ్లింది. అక్కడ ఓ కొత్త డ్రెస్ కొనుగోలు చేసి ఇచ్చింది. పరీక్షా సమయం లోపే విద్యార్థిని కేంద్రానికి తీసుకొచ్చింది. సకాలంలో విద్యార్థినికి సాయం చేసినందుకు మహిళ కానిస్టేబుల్‌ను అందరూ అభినందిస్తున్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటలకు వరకు నీట్ పరీక్ష జరిగింది. దేశ వ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు నియమాలు కఠినంగానే ఉంటాయి. మధ్యాహ్నం 1.30 లోపే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతి ఇచ్చారు. నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు లోపలికి అనుమతి ఉండదు. ఉదయం 11 గంటల నుంచే లోపలికి అనుమతించారు. నిమిషం నిబంధనం కారణంగా పలు కేంద్రాల్లో ఆలస్యంగా వచ్చిన కొంతమంది విద్యార్థులను లోనికి అనుమతించలేని ఘటనలు కూడా కొన్ని చోట్ల జరిగాయి. ఉంగరాలు, చెవిపోగులు, గొలుసులు వంటివి ధరించకూడదని, అబ్బాయిలు అయితే ఫుల్ హ్యాండ్స్ ఉన్న షర్ట్‌లు వేసుకోకూడదన్న నిబంధనలు ఉన్నాయి.

## పాక్ ఆర్మీచీఫ్ మేకపోతు గాంభీర్యం



**కరాచి, మే 5:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌లో వణుకు బయల్దేరి పైకి మేకపోతు గాంభీర్యంతో ఉంది. ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ కూడా అదే బాటలో ఉన్నారు. భారత్ మాపై దాడులకు పూనుకుంటే ధీటుగా బదులిస్తామంటూ చెపుతున్నాడు. తాము ప్రాంతీయ శాంతికి కట్టుబడి ఉన్నప్పటికీ జాతీయ ప్రయోజనాలను దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోడానికి మాసైనికులు సిద్ధంగా ఉన్నారంటూ మునీర్ చెప్పుకొచ్చాడు. పహల్గాం దాడికి వారం ముందు మునీర్ పాకిస్థాన్‌లో చేసిన కాశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమని భారత నిఘా వర్గాలు అనుమానించాయి. ఓవర్సీస్ పాకిస్థాన్‌కన్వెన్షన్‌లో మాట్లాడుతూ మన ఉద్దేశ్యం స్పష్టం కాశ్మీర్ గతంలోను మన జీవనాడిగా ఉంది. భవిష్యత్తులోనూ ఉంటుందని దానిని మనంఎ ప్పటికీ మరిచిపోలేం. కశ్మీరీ సోదరుల పోరాటంలో వారిని ఒంటరిగా వదిలేయలేం. మనజీవితంలోని ప్రతి అంశం లోనూ హిందువులకంటే భిన్నమని భావించిన మనపూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారుగుర్తుంచుకుంటారని అన్నాడు. ఈ వ్యాఖ్యల తర్వాతనే పహల్గాం దాడిచోటుచేసుకుంది. అదే సమయంలో పాక్ వాయుసేనకు చెందిన రవాణా నిఘా విమానాలను కరాచినుంచి లాహోర్, రావల్పిండి బేస్‌లకు తరలించడం అనుమానాలను బలపరుస్తోంది. 2019లో పుల్వామాలో సీఆర్‌పిఎఫ్ వాహనంపై దాడిజరిగినపుడు మునీర్‌పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అధిపతిగా ఉన్నారు. ఆ దాడి ఆయన కనుసన్నల్లోనే జరిగిం దని చెపుతారు. ఇపుడు ఆయనే ఆర్మీచీఫ్ కావడంతో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకను ఉసిగొలుపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

# మైనింగ్ దోపిడిలో కాకాణి, అనిల్ తోడు దొంగలు

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త :** అక్రమ మైనింగ్ దోపిడిలో కాకాణి, అనిల్ దోడు దొంగలు అని, ఒకరికి ఒకరు అండగా నిలవడంలో ఆశ్చర్యమేమి లేదని శాసనమండలి సభ్యులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం శాసనమండలి సభ్యులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాకాణిపై విచారణ, అరెస్టు ఉత్తర్వులో ఉలిక్కిపడిన అనిల్ తానూ మైనింగ్, ఇరిగేషన్ శాఖ అక్రమాలపై విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని ముందే ఎదురుదాడికి దిగారని అనిపిస్తోందని అన్నారు. అక్రమ మైనింగ్ చేశారు కాబట్టే కాకాణి పారిపోయారు.. తప్పు చేయకపోతే ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారు కదా అని అన్నారు. వీపీఆర్ కుటుంబం మైనింగ్ వ్యాపారం మొదలు పెట్టిన 10 ఏళ్ల తర్వాత అనిల్ పుట్టారు, జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిదని అన్నారు. కాకాణిపై పెట్టిన అక్రమ కేసులకు, కూటమి వేదింపులకు భయపడం, వెనుకడుగు వేయమని నిన్నటి రోజున మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఆయనలోని అభద్రతాభావంను స్పష్టం చేస్తున్నాయన్నారు. కాకాణిపై కేసులు పెట్టింది ఎవరు అనిల్..? కాకాణి అక్రమ మైనింగ్‌పై నాటి వైసీపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు చోద్యం చూస్తూ చేతులు ముడుచుకుంటే సోమిరెడ్డి ఫిర్యాదుతో జోక్యం చేసుకున్నది కేంద్ర మైనింగ్ శాఖ కాదా.? నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీల నుండి కేంద్ర మైనింగ్ శాఖ వారు సమాచారం తెప్పించుకుని కాకాణి అక్రమ మైనింగ్ చేస్తున్నారని నిర్ధారించుకున్న మాట వాస్తవం కాదా..? వైసీపీ ప్రభుత్వంలో ఏనాడైనా మైనింగ్ వ్యాపారులు కోర్టుకు వెళ్ళారా అని ప్రశ్నించిన అనిల్.. మీ భ్రుత్వంలో జరిగిన దౌర్జన్యం గురించి మేము చెప్పాలా..? గజగజా వణకడం తప్ప కోర్టు మెట్లు ఎక్కే దైర్యం ఉందా నాడు వ్యాపారులకు..? నామైన్ లోకి చొరుబడి అక్రమంగా మైనింగ్ తవ్వుకుంటున్నారని, అమ్ముకుంటున్నారని రుస్తు మైన్స్ వారు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెస్తే నాటి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఎస్పీ పట్టించుకున్నారా..? అన్నారు. తోడేరులోని 5 ప్రాంతాలలో మాజీ మంత్రి కాకాణి అక్రమంగా మైనింగ్‌ను తవ్వి, తన మైన్స్‌లో తెచ్చిపోసి, వారిది నాది అంతా కలిపి అమ్ముకుంటున్నారని రుస్తుం యాజమాన్యం గగ్గోలు పెడితే సీఎం, చీఫ్ సెక్రటరీ, డీజీపీ కార్యాలయాలు నాడు స్పందించాయా అని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ చేస్తున్న చిత్రాలు, 14 ప్రొక్లెయిన్లు, 30 డంపర్‌లు, గౌడన్ల నిండా ఉన్న జిలెటిన్ స్టిక్స్‌ను వీడియోలు తీసి కేంద్ర మైనింగ్ సెక్రటరీకి పంపితే తప్ప నాడు అక్రమ మైనింగ్ ఆగలేదు అన్నారు. 5 ఏళ్ల పాటు సోమిరెడ్డి మొదలుకొని క్రింది స్థాయి కార్యకర్త వరకు అక్రమ కేసులతో వేధించడమే కాక అక్రమ మైనింగ్, అరాచకాలు, దౌర్జన్యాలు చేసిన కాకాణిపై కేసులు పెట్టక జై కొట్టాలా అనిల్ అని అన్నారు. వీపీఆర్ తండ్రి వేమిరెడ్డి కోటారెడ్డి 50 ఏళ్ల క్రితం నుండే మైనింగ్ వ్యాపారంలో ఉన్నారు.

బత్తనపల్లి, అమ్మవారి పాలెం, బాల దుర్గ గని, మాటా గని, జానకి రామ్ తదితర మైన్‌లు నిర్వహించారు. ఆఫ్రికా, ఇండోనేషియాతో సహా ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ వ్యాపారం చేసిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిది. జగన్ తాత రాజారెడ్డికి మైన్స్ అమ్మిన కుటుంబం వీపీఆర్‌ది.

# గాంధీ జయంతి నాటికి స్వచ్ఛ ఆంధ్ర సాధన

## మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు, మే 5, ప్రభాతవార్త - వైద్యం** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో పేరుకున్న చెత్తను తొలగించేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం డంపింగ్ యార్డు వద్ద బయోమైనింగ్ రీసైక్లింగ్ యూనిట్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో వేగంగా రీ సైక్లింగ్ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, పది లక్షల అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త మిగిల్చి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో 6500 టన్నుల చెత్త ప్రతి నిత్యం వస్తుందన్నారు. చెత్త తొలగింపు కాంట్రాక్టులో కూడా వైఎస్సార్‌సీపీ నిర్లక్ష్యం వహించిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే పారదర్శకంగా టెండర్లు పిలిచామన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో దొంతాలిలో డంపింగ్ యార్డులో 3 లక్షల టన్నులు, అల్లీపురం డంపింగ్ యార్డులో 30 వేల టన్నులు చెత్త ఉందన్నారు. అల్లీపురం డంపింగ్ యార్డులో తొలగింపుకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి 20 ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారన్నారు. అల్లీపురం డంపింగ్ యార్డులో ఇప్పటికే 5 వేల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేశారన్నారు. మరో రెండు నెలల్లో మొత్తం చెత్త తొలగించి అన్ని హంగులతో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెత్తను తొలగించి రీ సైక్లింగ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, టీడీపీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారులకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. సభ నిర్వహణ బాధ్యతలు నిర్వర్తించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో సమావేశమయ్యారు. ఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు. భవిష్యత్‌లోనూ ఇదే తరహాలో సమిష్టిగా సమన్వయంతో పని చేసి ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమయ్యేలా చూడాలని సూచించారు. పర్యటన ఆసాంతం సక్సెస్ అయ్యేలా సమన్వయం కోసం అన్ని స్థాయిల్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవడం, విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం ద్వారా సభ సజావుగా సాగిందని అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంత్రి నారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 6 నుండి ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు మూసివేత

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు. భక్తులు దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి చేరుకోవాలన్నారు. అలాగే విశాఖ, చెన్నై నుండి వాహనాల ద్వారా వచ్చేవారు తమ వాహనాలను సీతమ్మవారి పాదాల వద్ద పార్కింగ్ చేసుకుని అక్కడినుండి ఉచిత బస్సులో ఆలయానికి రావాలన్నారు. హైదరబాద్ మార్గం నుండి వచ్చేవారు పున్నమి ఘాట్ వద్ద తమ వాహనాలు పార్కింగ్ చేసుకుని అక్కడినుండి దేవస్థానం వారి ఉచిత బస్సుల్లో ఆలయానికి రావాలన్నారు.

# వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

## -7న బ్రహ్మోత్సవాలు ప్రారంభం -11న శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవం

**జగ్గయ్యపేట, మే 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో యుగాల నుండి వేంచేసివున్న శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు పూర్తిచేసింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరపున కెసిపి సిమెంట్స్ ఏజిఎం రామ్‌ప్రసాదు సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డిని కలుసుకుని వేదాద్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఇఓ సురేష్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7 తేదీన శ్రీస్వామి వారిని పెండ్లి కుమారుని చేస్తామని, 8వ తేదీన అంకురార్పణ, ధ్వజారోహణ, 9న శేషవాహన సేవ, 10న హనుమంతసేవ, 11న శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం, 12న తెప్పోత్సవం, 13న చూర్ణోత్సవం (చక్రతీర్థం) వసంతోత్సవం, పూర్ణాహుతి, ధ్వజావరోహణ, 14న పవళింపు సేవలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. పావనకృష్ణ నదీ తీరమునా కొలువుదీరిన నరసింహ క్షేత్రములో వేదాద్రి పుణ్యక్షేత్రం ఒకటి. విజయవాడ-హైదరాబాదు ప్రధాన రహదారిలో చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో ఈక్షేత్రం వుంది. పంచనారసింహ (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహామూర్తు)లు క్షేత్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తూ ప్రఖ్యాత చెందియున్నది. సుప్రసిద్ధ పౌరాణిక క్షేత్రమునకు చారిత్ర ప్రసిద్ధివుంది. ఈఆలయం ప్రాకారాదుసుమారు తొమ్మిది వందల సంవత్సరములకు పూర్వం రెడ్డి రాజులతో నిర్మాణమయ్యింది. ఆలయాంగణ శిల్ప వైభవములతో, సర్వాంగసుందరంగాతీర్చిదిద్దబడి సర్వతోముఖాభివృద్ధిచెంది భాసిల్లుతోంది. ఈక్షేత్రం కవిత్రయంలో ఒకరైన ఎర్రాప్రగడ, కవిసార్వభౌముడు శ్రీనాధుడు మహాకవులు నారాయణతీర్థులు, వాగ్గేయకారులు దర్శించి కృతార్థులైనట్లు చారిత్రప్రశస్థివుంది. ప్రశాంతమైన వాతావరణం కృష్ణవేణి తరంగనాదములతో ప్రకృతి సహజ సౌందర్యములను నిండుగా అలంకరించుకొని భక్తకోటికి ముక్తిమార్గమై అలరారుతుంది. ఈదేవాలయమునకు ప్రస్తుత వంశపారంపర్య ధర్మకర్తలు డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు ధార్మిక కృషి చేస్తున్నారు. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్రనామార్చన, రాత్రి గం.7.30లకు శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.



దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డికి వేదాద్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు

# జస్టిస్ వర్మ నోట్లకట్టల కేసులో సుప్రీంకు నివేదిక ఇచ్చిన కమిటీ!



**న్యూఢిల్లీ, మే 5:** జస్టిస్ యశ్వంత్‌వర్మ ఇంట్లో నోట్లకట్టలు లభించిన వైనంపై సుప్రీంకోర్టు నియమించిన ముగ్గురు న్యాయమూర్తుల విచారణ కమిటీ 40 రోజుల తర్వాత తన నివేదికను చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు అంద చేసింది. ఇక నగదు రికవరీ అంశానికి సంబంధించి కూడా కమిటీ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచిందని సమాచారం. గడచిన మార్చి 25వ తేదీ సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించింది. జస్టిస్ షీల్‌నాగు, జస్టిస్ జిఎస్ సంధావాలియా, జస్టిస్ అనుశివరామన్ అను విభిన్న రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తులను ఈ కమిటీలో నియమించింది. జస్టిస్ వర్మకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలన్నింటిపైనా విచారణ చేయాలని ఆదేశించిన సుప్రీంకోర్టు ప్రస్తుతం వర్మను అలహాబాద్ హైకోర్టు సిట్టింగ్ జడ్జిగా నియమించింది. జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో కూడా ఈ కమిటీ సోదాలు చేసింది. కమిటీ ముందు జస్టిస్ వర్మ తనపై ఉన్న ఆరోపణలన్నీ అవాస్తవాలని పేర్కొన్నారు. తన ఇంట్లో లభించినట్లు చెపుతున్న నగదు తన ఇంటి ఔట్‌హౌస్‌లో లభించిందని, ప్రధాన నివాసంలో కాదని తన కుటుంబం నివసిస్తున్న భవనంలో కానేకాదని వాదించారు. స్టోర్ రూమ్‌లో ఎప్పుడూ కూడా తాను నగదును దాచిపెట్టడం అనేది తన జీవితంలోనే లేదని అన్నారు. ఇదొక కుట్ర పూరితంగా మాత్రమే జరిగినట్లు భావిస్తున్నానని, ముందస్తు వ్యూహంతోనే తనపై కొందరు కుట్రలు చేసినట్లు తెలుస్తోందని చెప్పారు. ఎవరైనా అందరూ తిరుగాడే స్టోర్‌రూమ్‌లో బహిరంగంగా నగదును భద్రపరుచుకుంటారా అని ప్రశ్నించారు. తన లివింగ్ రూమ్‌కు పూర్తిగా దూరంగా ఉన్న ప్రాంతంలో జరిగిందని, మధ్యలో అడ్డుగోడ కూడా ఉందని, ఈలోపు మీడియా కూడా సొంత విచారణ జరిపి అప్రతిష్టపాలు చేసిందన్నారు.

# కొత్తగా గిరిజన హాస్టళ్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో కొత్తగా గిరి జన హాస్టళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ హాస్టళ్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమవుతాయి. తొలుత హైదరాబాద్ లోని బేగంపేట, రామంతపూర్ ప్రాంతాల్లో గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. వీటికోసం కోసం రూ.20 లక్షలు, రూ. 1.33 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**సిరిపూర్‌కాగజ్‌నగర్, (ఆదిలాబాద్), ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కొమరంభీమ్ ఆసీఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో ఆయన సోమవారం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని ఉన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. 3,900 కోట్ల రూపాయల విలువైన పనులను మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం పిఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే నాలుగు అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టిందని, రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగమార్గాలు నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టారని, సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుందని. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు ఆయన వివరించారు. జగిత్యాల - కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే చేపడతామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారని అందులో భాగంగా అంబర్‌పేటలో నిర్మించిన పైవంతెనను కూడా ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సిఎన్‌జీ వాహనాలను కేంద్రం ప్రోత్సహిస్తోందని, పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు రైతు అంటే కేవలం ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి చేసేవారని, ప్రస్తుతం రైతు అంటే విద్యుత్ దాత, ఇందన దాత, పవన విద్యుత్ దాత, బిట్యుమిన్, హైడ్రోజన్ దాతలుగా మారారని అన్నారు. విదర్భలో రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు అమృత్ సరోవర్ కింద చెరువల నిర్మాణ చేపట్టారని, దీని ద్వారా పంటలకు సమృద్ధిగా నీటిని అందించినట్లు వివరించారు. అదేవిధంగా తెలంగాణలో కూడా నీటిని నిల్వ చేసుకుని రైతులకు, భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలని ఆయన సూచించారు.

సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లా డుతూ కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు కనెక్టి విటీని పెంచడం మోడీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలం గాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.3,900 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. ప్రారంభోత్సవాలు చేశారు.





సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

### ఆర్‌టిసి సమ్మె నేపథ్యంలో

# మంత్రి పొన్నంతో పలు సంఘాల నేతల చర్చలు

## సమ్మెకు వెళ్లొద్దని మంత్రి సూచన

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఈ నెల 7 నుంచి(6 అర్థరాత్రి) నుంచి సమ్మెకి కొన్ని సంఘాలు వెళుతున్న నేపథ్యంలో సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కొన్ని సంఘాలు చర్చలు జరిపాయి. మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్‌టిసిలోని పలువురు సంఘాల నేతలు కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఆర్‌టిసి జేపిసి ఛైర్మన్ టిఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామ రెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామికుమార్, ఎస్‌టిఎంయు జనరల్ సెక్రెటరీ పున్న హరి కృష్ణ ఉన్నారు. ఆర్‌టిసిలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి గారి దృష్టికి సంఘాల నేతలు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంఘాల నాయకులతో మాట్లాడుతూ.. ఆర్‌టిసి సమస్యలపై సంస్థ సంక్షేమం కోరే ఎవరైనా, ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని.. ఎల్లప్పుడూ మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటానని మంత్రి తెలిపారు. సమస్యలు వినడానికి తాను, ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటోందని, సమస్యలు తొలుగుతు న్నాయని.. ఈ సమయంలో సమ్మె చేయవద్దని ఆర్‌టిసి కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నట్టు మంత్రి పొన్నం తెలిపారు. కార్మికులు, సిబ్బంది సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకుపోయి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. ఆర్‌టిసికి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలుగా ఆర్‌టిసిని గత పాలకులు నిర్వీర్యం చేశారని.. ఒక్క బస్సు కొనుగోలు చేయలేదు. ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదు, సిసిఎస్, పిఎఫ్ పైసలు వాడుకున్నారని మంత్రి పొన్నం మండిపడ్డారు. ఆర్‌టిసి ఉద్యోగులకు 2013 నుండి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించింది కాంగ్రెస్ సర్కారేనని గుర్తు చేశారు. 2017 పే స్కేల్ 21 శాతం ఇచ్చింది.. సంవత్సరానికి రూ. 412 కోట్లు భారం పడుతుందన్నారు. పిఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘ కాలంగ పెండింగ్‌లో ఉన్న రూ. 1039 కోట్లు చెల్లించాం. నెలవారీ పిఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి 2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసిఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు చెల్లించామన్నారు. నెలవారీ సిసిఎస్ కంట్రిబ్యూషన్ జనవరి2024 నుండి క్రమం తప్పకుండా చెల్లించబడుతుందని.. 1500 మంది కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు. ప్రభుత్వం ఆర్‌టిసిలో 3038 మంది ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేయడానికి అనుమతి ఇచ్చిందన్నారు.

**సమ్మె జయప్రదం చేయాలని జెఎసి కవాతు**

ఆర్‌టిసిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7(6అర్థరాత్రి) నుంచి సమ్మె చేయతలపెట్టిన జెఎసి అధ్వర్యంలో సోమవారం సాయంత్రం కార్మికులు కవాతు నిర్వహించారు. కార్మికుల కవాతు ప్రభుత్వ, యాజమాన్యాలకు కనువిప్పు కలగాలని.. సమ్మెలో పేర్కొన్న డిమాండ్స్ పరిష్కరింప చేయాలని కోరారు. ఇప్పుడు కాక పోతే ఇంకెప్పుడు ఉద్యమం చేసే అవకాశం ఉండదు. ఇదే చివరి అవకాశం, ఇదే చివరి పోరాటం, రండి కదలండి, కదిలించండి, బాంచెన్ బతుకులు వీడండి.. భరిగేసి బరిలోదిగండి.. సమ్మె సమరభేరి మ్రోగించండి అంటూ నినాదాలు చేస్తూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఆర్‌టిసి కళాభవన్ నుంచి ఆర్‌టిసి బస్ భవన్ వరకు కార్మికులు జెఎసి అధ్వర్యంలో కవాతు నిర్వహించారు.

# శ్రవణ్‌రావు మధ్యంతర బెయిల్ రద్దుకు పిటిషన్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సుప్రీంకోర్టు నుంచి అరెస్టు కాకుండా మధ్యంతర బెయిల్ పొందిన మీడియా అధినేత శ్రవణ్‌రావు విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులు నిర్ణయించారు. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల ప్రకారం పోలీసుల విచారణకు సహకరించాల్సిన శ్రవణ్‌రావు దానికి భిన్నంగా వ్యవహరిస్తుండడంతో ఆయనకున్న బెయిల్‌ను రద్దు చేయించేందుకు సిట్ పోలీసులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగు చూడకముందు అమెరికాకు వెళ్లిపోయిన శ్రవణ్‌రావు సుప్రీంకోర్టులో పోలీసుల అరెస్టు నుంచి లభించిన మధ్యంతర బెయిల్ తరువాతే భారత్‌కు రావడం తెలిసిందే. దీని తరువాత ఆయనను పోలీసులు మూడుసార్లు విచారించడం తెలిసిందే. అయితే పోలీసుల విచారణలో ఆయన పెద్దగా సహకరించలేదని తెలిసింది. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వాడిన ఫోన్లను అప్పగించాలని కోరినా శ్రవణ్‌రావు పట్టించుకోలేదని తెలిసింది. పోలీసులు కోరిన ఫోన్లకు బదులు వేరే ఫోన్లను ఆయన ఇవ్వడంతో సిట్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా శ్రవణ్‌రావు వైఖరి, ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఆయనుకున్న మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయించాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

# రక్షణ శాఖ కార్యదర్శితో ప్రధాని మోడీ భేటీ

## ఉద్రిక్తతల తాజా పరిస్థితిపై చర్చలు





**న్యూఢిల్లీ, మే 5:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అదే సమయంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఏ క్షణమైనా దాడి చేయొచ్చన్న ఊహాగానాలు వెలువడుతున్న వేళ, ప్రధాని నరేంద్రమోడీతో భారత రక్షణ కార్యదర్శి రాజేశ్‌కుమార్‌సింగ్ సోమవారం మధ్యాహ్నాం సమావేశమయ్యారు. ఆదివారం వైమానికదళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, శనివారం నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠితో ప్రధాని మాట్లాడారు. ఈ ఇద్దరితో మోడీ భద్రతా పరిస్థితిపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని క్లిష్టమైన మార్గాల్లోని పరిస్థితిని ప్రధానికి నేవీచీఫ్ త్రిపాఠి వివరించారు. వైమానికదళ చీఫ్, నేవీ చీఫ్‌తో మాట్లాడిన మోడీ, తాజాగా రక్షణ కార్యదర్శితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాంలో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రం ఇప్పటికే ప్రతిన బూనింది. ఈ క్రమంలో గత మంగళవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఆర్మీకి పూర్తి స్వేచ్ఛనివ్వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. దీంతో భద్రతా ఉన్నతాధికారులతో ఇప్పుడు వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

యుద్ధ సన్నద్ధత చర్యలు ప్రారంభించామని సంకేతాలు న్నట్లుగా గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై జెట్ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలు కూడా చేసింది. త్రివిధ దళాధిపతులతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించిన తర్వాత ఇపుడు కొత్త రక్షణశాఖ కార్యదర్శితో జరిగిన సమావేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. నేరుగా రంగంలోకి దిగి దాడులు చేయకపోయినా పాకిస్థాన్‌ను నలువైపులా దిగ్బంధం చేస్తున్న భారత్ సింధు జలాల నిలిపివేత, బగలిహార్, సలాల్‌డ్యామ్‌లలో నీటిని నిలిపివేసింది. ఎగుమతి దిగుమతులు కూడా రద్దు చేసుకుంది. అదే క్రమంలో పాక్ ఓడలను కూడా నిషేధించింది. భారత్ ఓడలను పాక్‌వైపు వెళ్లవద్దని కూడా ఆదేశాలు జారీ చేసింది. భారత్ గగనతలాన్ని పాక్ విమానాలకు మూసివేసింది. అలాగే పాక్ కూడా భారత విమానసర్వీసులను తమ గగనతలంలోకి అనుమతించడం లేదు. సరిహద్దుల్లో ఇప్పటికీ కవ్వింపు కాల్పులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ వేరువేరుగా నిర్వహిస్తున్న సమావేశాలు అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

ఇదిలా ఉంటే భారత్‌పై పాకిస్థాన్ సైబర్ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. భారత రక్షణ వైబ్‌సైట్లు లక్ష్యంగా పాకిస్థానీ హ్యాకర్లు సైబర్ దాడులు చేసినట్లు సమాచారం. ఇండియన్ మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్, మనోహర్ పారికర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ సంస్థలపై హ్యాకింగ్ చేసి విలువైన సమాచారాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నట్లు చెప్పాయి. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌ను శాశ్వతంగా క్లోజ్ అయ్యేలా హ్యాకర్లు ప్రయత్నించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో వెబ్‌సైట్‌ను క్షుణ్ణంగా ఉద్దేశపూర్వకంగా ఆడిట్ చేయడానికి ఆఫ్‌లైన్‌లో ఉంచినట్లు చెప్పాయి. అదే సమయంలో సైబర్ భద్రతా నిపుణులు, ఏజెన్సీలు చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నాయి. భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, డిజిటల్ రక్షణను బలోపేతం చేయడానికి, తదుపరి చొరబాటు ప్రయత్నాల నుంచి రక్షణ కల్పించడానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. భవిష్యత్తులో సైబర్ బెదరింపుల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడించాయి

6-5P g7exHMNWJQE.qxd:6-5P g7exHMNWJQE.qxd 06/05/25 11:58 PM Page 1



# దేశ ఆర్థికాభివృద్ధికి రైతు వెన్నెముక

## బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**నందిగామ, మే 5, ప్రభాతవార్త:** దేశఆర్థిక అభివృద్ధికి రైతే వెన్నెముక అని, మారుతున్న నేటి ఆధునిక ప్రపంచంలో బయోచార్ కోర్ సేంద్రియ విధానం రైతులకు తెలియాల్సి న అవసరం ఎంతైనా ఉందని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలం కన్హా శాంతివనంలో బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ కేంద్రాన్ని కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ప్రారంభించారు. బయోచార్ కోల్ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూ రుతుందని, దీనితోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వారమవుతామని అన్నారు. హర్ట్‌ఫుల్‌నెస్ కన్హా శాంతివనంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో హర్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పాటిల్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు డి శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిలు డికె అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, స్థానిక బిజెపి, కాంగ్రెస్ నాయ కులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కొమ్ము కృష్ణ, ఎఎంసి డైరెక్టర్ సి నర్సింలు, మంకాల శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఆర్‌టిసి ఆస్పత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులు

## మూడు విభాగాల్లో సీట్ల మంజూరు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) అధ్వర్యంలో తార్నాకలో ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికుల కోసం ఆసుపత్రి కొనసాగుతోంది. తార్నాకలో కొనసాగుతున్న ఆసుపత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకి అనుమతులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ తార్నాకలోని టిజిఎస్‌ఆర్‌టిసి ఆసుపత్రిలో డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ (డిఎన్‌బి) పిజి మెడికల్ కోర్సులకు అనుమతి లభించింది. మూడు విభాగాల్లో ఏడు సీట్లను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్(ఎన్‌బీఈఎంఎస్) మంజూరు చేసింది. డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి కోరుతూ ఎన్‌బీఈఎంఎస్‌కు టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం దరఖాస్తు చేసింది. సంస్థలోని ఉద్యోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రిలో పిజి మెడికల్ కోర్సులకు అక్రిడిటేషన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. దరఖాస్తును సమగ్రంగా పరిశీలించిన ఎన్‌బీఈఎంఎస్.. జనరల్ మెడిసిన్‌లో 3 సీట్లను, జనరల్ సర్జరీలో 2 సీట్లను, ఆర్థోపెడిక్ సర్జరీలో 2 సీట్లను మంజూరు చేసింది. 3 సంవత్సరాల పిజి కోర్సులకు నీట్ ఆధారంగా, 2 సంవత్సరాల డిప్లొమా కోర్సులకు డీఎన్‌బీపీడీసీఈటీ ద్వారా ప్రవేశాలు జరుగుతాయి. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ కోర్సులు ప్రారంభం కానున్నాయి. తార్నాక ఆసుపత్రిలో డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి లభించడంపై టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. డిఎన్‌బి పిజి కోర్సులకు అనుమతి లభించడంతో .. ఆసుపత్రిలో వైద్య సేవలు మరింతగా బలోపేతమవుతాయని సంస్థ ఎండి విసి సజ్జనార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కోర్సుల వల్ల నాణ్యమైన వైద్యులు ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేస్తారని, ఇది ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పతిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా ఆర్‌టిసి యాజమాన్యం తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలను అందించి సంపూర్ణ ఆరోగ్య ఆర్‌టిసిగా మార్చేందుకు యాజమాన్యం కృతనిశ్చయంతో ఉందన్నారు. డిఎన్‌బి పిజి మెడికల్ కోర్సులకు అనుమతి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిన మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, మాజీ ఓఎస్‌డీ డాక్టర్ సైదిరెడ్డి.. డాక్టర్లు సుస్మిత, ప్రమోద్ కుమార్, ప్రదీప్ కుమార్, రాజ్ కుమార్‌లను టిజిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో సోమవారం ఆర్‌టిసి ఉన్నతాధికారులతో కలిసి ఎండి విసి సజ్జనార్ సన్మానించారు. కార్యక్రమంలో ఈడీ మునిశేఖర్, సీపీఎం ఉషాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి అక్రమాల్లో ఏడుగురు కార్యదర్శుల సస్పెన్షన్

## 120 మంది ఉద్యోగులకు నోటీసులు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** పత్తి కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో పలువురు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఉద్యోగులు తారెత్తుతున్నారు. ఈ కుంభకోణానికి సంబంధించి వరంగల్ వ్యవసాయ మార్కెట్, జనగామ, చిన్నకోడూరు, చెన్నూర్, భద్రాచలం, పెద్దపల్లి, ఆదిలాబాద్ కు చెందిన ఏడుగురు వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శులు సస్పెండయ్యారు. అలాగే మరో 120 మంది కింది స్థాయి సిబ్బందికి నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం పత్తి కొనుగోళ్ల అక్రమాలపై విచారణను వేగవంతం చేయడంతో మరి కొందరు అక్రమార్కుల గుండెల్లో గుబులు మొదలైంది. కాగా రైతులకు తెలియకుండా నకిలీ పత్రాలతో పత్తి అమ్మకాలు చేసి అక్రమాలకు పాల్పడిన విషయమై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. పత్తి సాగు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయటంతో పాటు, నకిలీ టీఆర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ పుస్తకాలు ముద్రించి జిన్నింగ్ మిల్లర్లకు అప్పజెప్పటం, ఒక మండలంలో పనిచేస్తూ మరో మండలానికి చెందిన రైతుల పేరిట ధ్రువపత్రాలు ఇవ్వడం వంటి పలు అక్రమాలు జరిగినట్లు గుర్తించింది. ఈ అవినీతి అక్రమాల్లో కొందరు మార్కెటింగ్, వ్యవసాయ శాఖ ఏఈవోలు, ఏవోల పాత్ర ఉన్నట్లు బయటపడింది. వ్యవసాయ శాఖ జారీ చేసిన వేలాది సాగు ధ్రువీకరణ పత్రాలతో రైతుల నుంచి తక్కువ ధరకు పత్తి కొని, కనీస మద్దతు ధరకు సీసీఐకు అమ్మి అక్రమార్కులు లాభపడ్డారు. ఆదిలాబాద్, కొత్తగూడెం తదితర జిల్లాలో పత్తి సాగు చేసిన విస్తీర్ణానికి మించి విక్రయాలు జరిగాయి.

# 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల రాతపరీక్ష ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్ష ఫలితాలను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సోమవారం విడుదల చేసింది. నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు 42,244 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 40,423 మంది రాతపరీక్షకు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థుల మార్కుల వివరాలను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్‌లో సోమవారం అప్‌లోడ్ చేశారు. మెడికల్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో మార్కులను అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ మార్కుల వివరాలను చెక్ చేసుకోవాలని బోర్డు సోమవారం ప్రకటనలో తెలిపింది. త్వరలోనే ప్రొవిజనల్ మెరిట్‌లిస్టును విడుదల చేస్తామని మెడికల్ బోర్డు ప్రకటించింది.

# సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

## టిఎన్‌జిఒ కేంద్ర సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట్ సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని టిఎన్‌జిఒ కేంద్ర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విధినిర్వహణలో ఉన్నా పెద్దఅంబర్‌పేట్ సబ్‌రిజిస్ట్రార్ ఎల్ రవీందర్‌పై సోమవారం శ్రీనివాస్‌యాదవ్ అనే వ్యక్తి దుర్భాషలాడుతూ దాడిచేసి అగౌరవపరిచిన ఘటనను సంఘం తీవ్రంగా ఖండించింది. అతనికి అభ్యంతరాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ దాడి చేయడం హేయమైన చర్య అని టిఎన్‌జిఒ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్‌ఎం హుస్సేని ముజీబ్ మండిపడ్డారు. సబ్‌రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెంకటరాజేశ్‌కు వినతిపత్రం సమర్పించినట్లు టిఎన్‌జిఒ నేతలు తెలిపారు. మంగళవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)ని కూడా కలిసి ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్‌చేసి చర్యలు తీసుకోవాలని టిఎన్‌జిఒ నేతలు డిమాండ్ చేశారు.

# రైతుల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వ ప్రోత్సాహం

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## పాల్గొన్న వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, మే 5, ప్రభాతవార్త:** రైతులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభాపతి, వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ, అన్నం పెట్టే అన్నదాతలకు కాపాడుకోవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసేలా శాస్త్రవేత్తలు, అధికారులు అవగాహన కల్పించాలని వారు తెలిపారు. రైతులకు నాణ్యమైన వంగడాల ు అందించినట్లయితే నష్టాల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి ఉంటారని, రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు చేస్తూ పంట మార్పిడి వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు శాస్త్రీయ పరిజ్ఞానంతో పంటలు పండించాలని, యూరియా, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని వారు సూచించారు. రైతులు ఉద్యానవన పంటల ు వేసే విధంగా ప్రోత్స హించాలని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటిక ుగుణంగా పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పంట బీమా ను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికీ రైతు బీమా, రైతు భరోసా కింద 33 వేల కోట్ల నిధుల ు మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, ధరణి వల్ల లక్షల మంది భూమి హక్కు ను కోల్పోయారని, ఎన్నికల సమయంలో ధరణి స్థానంలో సమగ్ర రెవె న్యూ చట్టం తీసుక ువస్తామన్న మాట నిలబెట్టుకొని భూభారతి చట్టం ద్వారా భూమి హక్కులు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి, జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వాయిస్ ఛాన్సలర్ జానయ్య, అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మోహన్ రెడ్డి, రైతు సంక్షేమ కమిటీ సభ్యులు భూమి సునీల్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 40 రోజులపాటు మరమ్మతులు

# రామగుండంలో ఎరువుల ఉత్పత్తికి బ్రేక్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగానికి యూరియాను అందించే రామగుండం ఎరువుల కర్మాగారం ఈ నెల 6వ తేది నుంచి ఉత్పత్తి నిలిపివేస్తోంది. వార్షిక మరమ్మతుల కార ణంగా ప్లాంట్‌ను షట్‌డౌన్ చేస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే షట్‌డౌన్ చేయాల్సి ఉండగా ఉత్పత్తి అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని ఇప్పటి వరకూ పొడిగించారు. ప్లాంట్‌లో కీలకమైన హీట్ ట్రాన్స్ ఫర్ రిఫార్మర్ (హెచ్‌టీఆర్), అమ్మోనియా పైప్‌లైన్లు, ఇతర యంత్రాల మరమ్మతులు చేయనున్నారు. ఈ మరమ్మతు పనులను హెచ్‌టీఆర్‌కు సంబంధించి గోద్రేజ్ సంస్థ నిర్వహించ నుంది. సుమారు 30 నుంచి 40రోజుల పాటు ఈ మరమ్మతులు జరుగను న్నాయి. జూన్ 6 నుంచి 15వ తేదీలోగా ప్లాంట్‌లో తిరిగి ఉత్పత్తి దశలోకి వచ్చే అవకాశం ఉనట్లు ప్లాంటు అధికవర్గాలు వెల్లడించాయి. వర్షాకాల సీజన్ ప్రారంభ సమయానికి కానీ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. కాగా గతేడాది రామగుండం ఎరువుల కర్మాగారంలో 11.94లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగితే రాష్ట్రానికే 4.68లక్షల టన్నులు సరఫరా చేసింది. మిగతా యూరియాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేశారు. రామగుండం షట్‌డౌన్‌తో ఉత్పత్తి నిలిపి వేయడంతో వ్యవసాయశాఖలో కొంత టెన్షన్ మొదలైంది. సాధారణంగా ఏప్రిల్‌లో షట్‌డౌన్ చేసుకున్నా మే మాసంలో ఉత్పత్తి జరుగుతుంది కనుక వర్షాకాల సీజన్‌కు యూరియా అందుతుంది. ఈసారి మేలో షట్‌డౌన్ చేశారు.

## అర్హతలతో సంబంధం లేకుండా పూర్వ విఆర్‌ఎ, విఆర్‌ఒలకు

# జిపిఒలుగా అవకాశం కల్పించాలి

## ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన టిజిఆర్‌ఎస్‌ఎ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** అర్హతలతో సంబంధం లేకుండా.. పూర్వ విఆర్‌ఎ, విఆర్‌ఒలకు జిపిఒలుగా అవకాశం కల్పించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసి యేషన్(టిజిఆర్‌ఎస్‌ఎ) నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టిజిఆర్‌ఎస్‌ఎ గౌరవ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి సమక్షంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.భిక్షం సోమవారం రెవెన్యూ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. రెవెన్యూ విభాగంలో నేరుగా వీఆర్‌ఏలుగా నియామకమై 2018-19లలో వీఆర్‌ఓలుగా 250 మంది పదోన్నతి పొందినట్టుగా గుర్తు చేశారు. వీరంతా కూడా ప్రస్తుతం వివిధ విభాగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. వీరంతా మళ్లీ రెవెన్యూ శాఖలోకి వచ్చి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ జిపిఒల నియామకానికి సంబంధించిన జిఒలో పేర్కొన్న కొన్ని నిబంధనలు అడ్డుగా ఉన్నా యన్నారు. ఐదేళ్ల సర్వీసు అనే నిబంధన వీరికి తీవ్రఆటంకంగా మారిందని గుర్తు చేశారు. చాలామంది వీర్వోలు పదో తరగతి విద్య అర్హతతో అనేక సంవత్సరాల సేవలు అందించాంని, రెవెన్యూ శాఖలో వారి అనుభవాన్ని ఉపయోగించుకోవడానికి వారిని రెవెన్యూ శాఖలో జిపివోలుగా అవకాశం కల్పించాలన్నారు.

పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలలో చాలామంది ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిల వరకు విద్యార్హతలను కలిగి ఉన్నారన్నారు. గతంలో వారు రెవెన్యూ శాఖలో కొనసాగిన సమయంలో విధుల్లో సమగ్ర అనుభవాన్ని కలిగి ఉన్నారన్నారు.

భూ పరిపాలనతో వారికి పరిచయం ఉండటం వలన వారికి జీపీఓలుగా అవకాశం కల్పిస్తే అంకితభావంతో పనిచేస్తూ ముఖ్యంగా భూ భారతి చట్టం వచ్చిన నేపథ్యంలో వారు సమర్థవంతంగా పని చేస్తారన్నారు.

చాలామంది పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలు జీపీఓ పోస్టులకు వివిధ సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. ఇలాంటి కేసులను జిల్లా కలెక్టర్, సీసీఎల్‌ఏ పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాల సర్వీసు లేనప్పటికీ ఇతరత్రా అర్హత కలిగి ఉన్నవారందరికీ, పూర్వ వీఆర్‌ఓలకు జీపీఓలు చేసేందుకు కనీస విద్యార్హత పదో తరగతి చేయాలన్నారు. టీజీఆర్‌ఎస్‌ఏ వినతి పత్రంలో పేర్కొన్న అన్ని రకాల అంశాల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించారన్నారు.

అతి త్వరలోనే అధికారంగా ప్రకటన రానున్నట్టుగా తెలిపారు. పూర్వ వీఆర్‌ఏ, వీఆర్‌ఓలకు అర్హతలతో సంబంధం లేకుండా గ్రామ పాలన అధికారులుగా(జీపీఓ) అవకాశం కల్పించాలని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసి యేషన్(టీజీఆర్‌ఎస్‌ఏ) కోరింది.

# ఆన్‌లైన్‌లో నీరా ఉత్పత్తులు

## త్వరలో అందుబాటులోకి రానున్న వెబ్‌సైట్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త :** నీరా, ఇతర తాటి ఉత్పత్తుల అమ్మకాల ద్వారా కల్లు గీత వృత్తి దారులకు లబ్ధి చేకూర్చేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలోనే ఈ నీరా ఈ పథకం ఉన్నా.. దాని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంటి వద్దకే నీరా వచ్చేలా ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొ రేషన్ సంస్థ ఈకొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ర్యాపిడో, ఓలా వంటి ఈబైక్ సర్వీసెస్‌లోఈ పార్సిల్ సర్వీసుల ద్వారా వినియోగదారులు కోరుకున్న చోటుకు నీరా డెలివరీ చేయ నున్నట్టు తెలిపారు. నీరా కావల్సిన వారు 9121815883, 9666988888 నంబర్లకు కాల్ చేసి, ఎంత కావాలో చెప్పి, యూపీఐ ద్వారా నగదు విక్రయానికి సిద్ధంగా ఉన్న నీరా టిన్లుచెల్లించి, లొకేషన్ పెడితే అక్కడికే తేనీరాను పంపుతామన్నారు. గతంలో బాటిళ్లలో వీరాను సరఫరా చేయగా, ప్రస్తుతం కోక్ మాదిరిగా 250 ఎంఎల్. 500 ఎంఎల్ టిన్ల మాదిరిగా సరఫరా చేస్తామంటున్నారు. ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఈ టిన్స్ తోపాటు అవసరమైతే లీటర్ బాటిళ్లలో సరఫరా చేస్తున్నారు.

అవసరమైతే పబ్స్, రెస్టారెంట్లుకూ సరఫరా చేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. త్వరలో తేనీరా కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందిస్తామని, ఉప ఉత్పత్తుల అమ్మకాలు చీరాతోపాటు ఇతర తాటి ఉత్ప త్తుల అమ్మకాల చేపట్టనున్నట్టు నిర్వా హకులు తెలిపారు. తాటి, ఈత బెల్లం, తాటి, ఈత సిరప్ పామ్ బూస్ట్, పామ్ గ్రా న్యూల్స్, తాటి ముంజలు, తాటి, ఈత పండ్లు, గేగులతోపాటు, ప్రత్యేకంగా తాటాకు, ఈతాకులతో తయారుచేసిన చాపలు, బుట్టలు, విసన కర్రలు, ఇంటి అలంకరణ వస్తువులను కూడా ఆన్లైన్ ద్వారా కూడా విక్రయిస్తామంటున్నారు. వీటి విక్రయంతో మరింత మంది గౌడ వృత్తిదారులకు ఉపాధి దొరుకుతుందని భావిస్తున్నామంటున్నారు. తాటి ఉత్పత్తుల విక్రయానికి సోషల్ మీడి యాను ఉపయోగించుకుంటామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మద్యం అమ్మకాలకు ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని నిర్ణయం తీసకున్న విషయం తెలిసిందే.

# మంత్రులకు 10 శాతం కమీషన్లు ఇవ్వాల్సిందేనా?




సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

## కాంట్రాక్టర్లు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా తప్పదా?

## కాంగ్రెస్ కార్యకర్తలకేనా ఇందిరమ్మ ఇళ్లు?

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్య పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ వాటిని చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అయినప్పటికీ మంత్రులకు మాత్రం 10 శాతం కమీషన్ ఇస్తున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు.

అయినప్పటికీ వారు బిల్లులు పొందలేక గగ్గోలు పెడు తున్నారన్నారు. పోలీస్‌శాఖ, ఆర్‌టిసి ఉద్యోగులు దాచుకున్న తమ డబ్బులు తీసుకోలేని స్థితిలో ఉన్నారు. రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత అసమర్థ పాలన సాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కుదించేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు ఎక్కడుంది? అంటూ ప్రశ్నించారు. వృద్ధాప్య, దివ్యాంగులకు కొత్త పెన్షన్ల విషయం దేవుడెరుగు రాష్ట్రంలో పాత పెన్షన్లు రద్దు చేయడమే గానీ, కొత్త పెన్షన్లకు దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా, నిజమైన అర్హులకు ఇళ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తారని హెచ్చరిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందని, రైతులు తీవ్ర నష్టంతో కన్నీళ్లు పెడుతున్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేంద్రం నిధులతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు భూమిపూజలు, ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయన్నారు. అమృత్ నగరాల పేరిట కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. కొంపల్లి ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదన అందిస్తామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను మరింత తగ్గించేందుకు కేంద్రాన్ని మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతామన్నారు.

బిసి జనాభా రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్నా, కాంగ్రెస్ ఇటీవల చేసిన కులగణనలో వారి సంఖ్యను తక్కువగా చూపించి అన్యాయం చేసిందన్నారు. దేశానికి ఓబిసిని ప్రధానమంత్రిగా అందించిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థులు, రైతులు, పేదల పట్ల ప్రయారిటీ లేదు. రెసిడెన్షియల్ స్కూళ్లను కిరాయికి తీసుకుని నడుపుతూ, వాటికీ కిరాయిలు చెల్లించని దౌర్భాగ్య స్థితి నెలకొందని మండిపడ్డారు.



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

# గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిసి సంఘాల భేటీ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఎలాంటి సవరణలు లేకుండా యధావిధిగా ఆమోదించి రాష్ట్రపతికి పంపించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలోని బీసీ సంఘాల ప్రతినిధులు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, అలాగే దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు జాజుల వెల్లడించారు.

గవర్నర్ గారిని కలిసిన బీసీ ప్రతినిధి బృం దంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మణి మంజరిసాగర్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కక్షతోనే ఎసిబికి పట్టించారు..

## తెలంగాణ నాన్ గెజిటెడ్ సంఘం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** వికారాబాద్ ఇఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌ను కక్షపూరితంగా ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ ఎసిబికి పట్టించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ నాన్ గెజి టెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు తెలిపారు. సోమవారం ఎక్సైజ్ భవన్‌లోని సమావేశ మందిరంలో ఎక్సైజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికారాబాద్‌లో ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయంలో పని చేసే శ్రీధర్‌కు హెడ్ కానిస్టేబుల్ టీఏ బిల్లులను మంజూరు ఫిబ్రవరిలో ఇవ్వగా ,మార్చిలో 3న హెడ్ కానిస్టేబుల్ బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడ్డాయన్నారు సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌ను హెడ్ కానిస్టేబుల్ ఉద్దేశ పూర్వకంగా ఏసీబీకి ఏప్రిల్‌లో పట్టిడంపై టీఎన్జీఓస్ సంఘం నాయకులు వ్యతిరేకించారు. ఎస్‌టివో కార్యాలయంలో బిల్లుల మంజూరులకు అందరు కానిస్టేబుళ్లు ఇచ్చిన రీతిలో మీరు డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు శ్రీధర్‌ను ఏసీబీకి పట్టించడం సరికాదంటున్నారు. ఎక్సైజ్ శాఖలో అందరు కలిసిమెలిసి ముందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి ఘటన ఉద్యోగులందరిలో భయాందోళనలు చోటు చేసుకున్నాయని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఎక్సైజ్ శాఖలోని ఇక నుంచి ఎవ్వరి టీఏ బిల్లులను మినిస్టీరియల్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సూపరిండెంట్లు చేయమని నిర్ణయం తీసుకున్నట్లు టిఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తెలిపారు.




సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

# 60 యేళ్లు పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు చేయలేదు?

## తెలంగాణలో కులగణన అంతంతమాత్రమే

## బిజెపి ఎంపి ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కులగణన చేపట్టాలని బిసి సంఘాల నేతలుగా తాము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2010లో కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి, తూతూ మంత్రంగా సర్వేచేసి వదిలి పెట్టారన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిననాటి నుంచి ఈ విషయంపై ప్రధాని మోడీని పలు మార్లు కలిసి విన్నవించామని అన్నారు. నరేంద్రమోడీ సర్కారు జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని తెలిపారు. అంతేగాక దేశం కోసం, దేశ ప్రజల కోసం నరేంద్ర మోడీ సర్కారు ఇంత చేస్తుంటే ఇదంతా మా ఒత్తిడి వల్లే జరిగిందని కాంగ్రెస్ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను కాంగ్రెస్ నాయకులను ఒకటే అడుగుతున్నానని, 60 యేళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు చేయలేదు? అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అనేకసార్లు ధర్నాలు, నిరసనలు జరిగినా కాంగ్రెస్ కులగణన సర్వే ఎందుకు చేపట్టలేదు? అని ఆర్.కృష్ణయ్య నిలదీశారు.

# అందాల పోటీల మీదున్న శ్రద్ధ సిఎం రేవంత్‌రెడ్డికి రైతు అవస్థలపై లేదు

## పంటలు నష్టపోయిన వారిని వెంటనే ఆదుకోవాలి

## మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అందాల పోటీలమీద ఉన్న శ్రద్ధ సిఎం రేవంత్‌రెడ్డికి రైతుల అవస్థలపై లేదని.. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ము మ్మాటికి ప్రభుత్వ హత్యలేనని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్‌యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం పరిశీలించి రైతులను పరామర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతుల మరణాలకు సిఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి నాగేశ్వరరావే బాధ్యులన్నారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతుల గుండెకోత వినిపించడం లేదా అని ప్రశ్నించారు. బోనస్ భారం తగ్గించేందుకు కొర్రీలు పెడుతున్నారని.. సర్కారు, మిల్లర్లు కలిసి డబుల్‌గేమ్ ఆడుతూ రైతులను నిండా ముంచుతున్నారని తెలిపారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.500 కోట్ల పంట బోనస్ తక్షణమే విడుదల చేయాలన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.

# సెంచరీ ముందు బోల్తా


ఆయూష్ మాత్రే


ప్రభ్ సిమ్రనే


రియాన్ పరాగ్

## ముగ్గురు యంగ్‌స్టర్స్ మిస్

## మూడు మ్యాచుల్లో పరిణామం

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, సీజను 18 రసవత్తరంగా సాగుతోంది. హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్‌లు అభిమానులకు ఫుల్ మజానిస్తున్నాయి. యంగ్ ప్లేయర్ల నుంచి సీనియర్ల వరకూ సత్తా చాటుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ప్రతీ బంతిని బౌండరీ దాటించాలని ప్రయత్నిస్తున్నారు. సెంచరీ బాదేసి ప్రపంచానికి తమ సత్తా ఏంటో చూపించాలని తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో 48 గంటల్లో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో ముగ్గురు యంగ్‌స్టర్లు సెంచరీ ముంగిట బోల్తా పడ్డారు. చిన్న స్వామి వేదికగా ఆర్సీబీతో ఈ నెల 3న జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ సంచలనం ఆయూష్ మాత్రే అదరగొట్టాడు. 214 పరుగుల భారీ ఛేదనలో ఆయూష్ పోరాటం వల్లే సీఎస్కే విజయం అంచుల దాకా వెళ్లింది. 17 ఏళ్ల ఆయూష్ ఐపిఎల్‌లో ఆడుతుంది నాలుగో మ్యాచే అయినా ఛేజింగ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఒత్తిడిలో పరిస్థితులను తట్టుకొని మరీ అదరగొట్టాడు. మాత్రే 48 బంతుల్లోనే 94 పరుగులు చేశాడు. ఎంగ్డి బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచౌట్ అయ్యాడు. అలా కెరీర్‌లో తొలి సెంచరీని 6 పరుగుల తేడాతో మిస్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సిఎస్కే పరుగుల తేడాతో ఓడింది. ఇక రాజస్థాన్ రాయల్స్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ ఆదివారం నాటి కోల్‌కతా మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 207 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 8 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ దశలో పరాగ్ సూపర్ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్‌ను మళ్లీ గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అద్భుత బ్యాటింగ్‌తో జట్టును విజయం వైపునకు నడిపించాడు. ఈ క్రమంలోనే 90ల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. పరాగ్ క్రీజులో ఉన్నంతసేపు రాజస్థాన్‌దే విజయం. కానీ 95 వ్యక్తిగత పరుగుల వద్ద పరాగ్‌ను హర్షిత్ రానా చక్కటి బంతితో బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు. దీంతో పరాగ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఐపీఎల్‌లో తొలి సెంచరీకి 5 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఆఖర్లో కోల్‌కతా అద్భుతంగా బౌలింగ్ చేసి 1 పరుగు తేడాతో విజయం సాధించింది. కాగా సొంతగడ్డపై ఈ నెల 4న జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై పంజాబ్ ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 236 పరుగులు చేసింది. పవర్ ప్లే లోనే 2 వికెట్లు పడినా పంజాబ్ ఈ స్థాయి స్కోరు సాధించిందంటే కారణం ప్రభ్ సిమ్రనే. ఓపెనర్‌గా వచ్చిన ఈ యువ సంచలనం మొదట్నుంచి బాదుడు మీదే ఉన్నాడు. రన్‌రేట్ 10కి తగ్గకుండా చూసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే సెంచరీకి చేరువయ్యాడు.

అయితే 91 వ్యక్తిగత పరుగుల వద్ద ప్రభ్‌ను దిగ్వేశ్ రాఠీ పెవిలియన్ చేర్చాడు. చివర్లో శశాంక్ సింగ్ మెరుపులతో పంజాబ్ భారీ స్కోర్ నమోదు చేసింది.



## మాడ్రిడ్ ఓపెన్ సబలెంకా సొంతం

### కోకో గౌఫ్‌పై సంచలన విజయం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్ కోకో గౌఫ్‌తో జరిగిన పోరులో అరినా సబలెంకా సంచలన విజయం సాధించింది. కోకో గౌఫ్‌పై 6-3, 7-6 (7-3) తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో తన మూడవ మాడ్రిడ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. గౌఫ ఇగా స్వియాటెక్‌పై ఫైనల్‌లో అద్భుతమైన విజయం సాధించడం ద్వారా ఆకట్టుకుంది. దీంతో మూడు మాడ్రిడ్ ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్న ఏకైక క్రీడాకారిణిగా పెట్రా క్విటోవాతో అరినా సబలెంకా చేరింది. ప్రపంచ నంబర్ వన్ సబలెంకా తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించింది, కానీ హెచ్చుతగ్గుల మధ్య సాగిన రెండో సెట్‌లో గౌఫ్ బలవంతంగా టైబ్రేక్ ఇవ్వడంతో ఛాంపియన్‌షిప్ పాయింట్‌ను వృధా చేసుకుంది. దీంతో 30 తేడాతో గౌఫ్ కోలుకుని 3-3తో ఆధిక్యంలోకి వెళ్లడంతో మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు ఇరువురూ తీవ్ర యత్నాలు చేశారు. కానీ డబుల్ ఫాల్ట్ 26 ఏళ్ల సబలెంకాకు విజయాన్ని అందించింది. ఫలితంగా బెలారసియన్ సబలెంకా ప్రపంచంలోనే అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. ఇక సబలెంకా అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది, ఇందులో వరుసగా 17 పాయింట్లు గెలిచింది, కానీ గౌఫ్ ధైర్యంగా కోలుకోవడంతో ఆమె రెండవ సెట్‌లో 5-3 ఆధిక్యంలోకి వచ్చింది. 21 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి ఆరు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని సబలెంకా 5-5తో ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత ఆమె పునరాగమనాన్ని అడ్డుకుంది. కానీ సబలెంకా 2025లో ఇప్పటివరకు ఆరోసారి జరిగిన ఫైనల్లో ఒత్తిడిలో తన పట్టును నిలుపుకుంది, బ్రిస్బేన్ మరియు మియామిలలో ఆమె విజయాలకు మాడ్రిడ్ టైటిల్‌ను జోడించింది. కాగా మాడ్రిడ్‌లో ఆమె మునుపటి విజయాలు 2021 మరియు 2023లోవచ్చాయి. అలాగే ఆమె 2024లో స్వియాటెక్‌తో రన్నరప్‌గానిలిచింది. టోర్నమెంట్‌లో అత్యధిక విజయాల కోసం ఆమె చెక్ క్రీడాకారిణి పెట్రా క్విటోవా (2011, 2015, 2018)తో సమానంగా ఉంది. ప్రపంచ నంబర్ 1 11,000 కంటే ఎక్కువ ర్యాంకింగ్ పాయింట్లను సాధించిన మూడవ మహిళగా సబలెంకా అవతరించింది.

## తెలంగాణ అమ్మాయికి 3 పతకాలు

### జిమ్నాస్టిక్స్‌లో రెండు స్వర్ణాలు, ఒక రజతం



**న్యూఢిల్లీ:** తెలంగాణకు చెందిన యువక్రీడాకారిణి, జిమ్నాస్టిక్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. పుణెలో జరిగిన జాతీయ సీనియర్ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్ చాంపియన్‌షిప్‌లో, ఒకే రోజు మూడు పతకాలు గెలిచి నిష్క అగర్వాల్ సంచలనం సృష్టించింది. నిష్క అగర్వాల్ వాల్టింగ్ టేబుల్, ఫ్లోర్ ఎక్సర్‌సైజ్, బ్యాలెన్సింగ్ బీమ్ విభాగాల్లో స్వర్ణం మరియు రజత పతకాలు గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్ సహా, మూడు పతకాలను సాధించి తన సత్తా చాటింది. ఢిల్లీలో ముగిసిన ఈ మెగా టోర్నీలో నాలుగు ఈవెంట్లలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ మూడింటిలో పతకాలు గెలిచింది. ఫ్లోర్ ఎక్సర్సైజ్ విభాగంలో 11.433 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ నెగ్గింది. తర్వాత ఇదే చాంపియన్‌షిప్‌లో వాల్టింగ్ టేబుల్ విభాగంలో మంచి ఆధిక్యత కనపరచి 12.883 స్కోరుతో మరో స్వర్ణ పతకాన్ని ఖాతాలో వేసుకుంది. వీటితో పాటు, మరో మారు బ్యాలెన్సింగ్ బీమ్ విభాగంలో పోటీ పడ్డ నిష్క అగర్వాల్ 10.967 స్కోరుతో రెండో ప్లేస్‌తో సిల్వర్ మెడల్‌ను గెలిచింది. కాగా డెహ్రాడూన్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో నిష్క అరంగేట్రం చేసింది. టేబుల్ వాల్ట్‌లో స్వర్ణం, జిమ్నాస్టిక్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించింది. అలాగే ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్‌లో నిష్క టేబుల్ వాల్ట్ ఈవెంట్‌లో ఆమె స్వర్ణం గెలిచింది. ఇక జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియాలో జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ చాంపియన్‌షిప్‌కి ఎంపికైంది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో..

## టి20, వన్డేల్లో టాప్‌లో భారత్

### టెస్టుల్లో ఆస్ట్రేలియాదే పైచేయి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో టీమిండియా, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) సోమవారం విడుదల చేసిన వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం గత ఏడాది మే నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి ఈ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టి20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసంచేసుకుంది. వన్డేల్లో భారత్ 124రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తు న్నాయి. ఈజాబితాలో దక్షి ణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టి20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టి20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షి ణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరు నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపి యన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయిం ట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగాఉంది. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షి ణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి.

## ఆస్ట్రేలియా పర్యటనలో..

## భారత్ మహిళా జట్టుకు ఒక విజయం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడో గేమ్‌లో నవనీత్ కౌర్ ఏకైక గోల్ చేయడంతో భారత మహిళా హాకీ జట్టు ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఆస్ట్రేలియా జట్టును 10 తేడాతో ఓడించి ఆస్ట్రేలియా పర్యటనను ముగించింది. భారత ఫార్వర్డ్ నవనీత్ కౌర్ 21వ నిమిషంలో ఏకైక గోల్ చేసి ఈ పర్యటనలో ఏకైక విజయాన్ని నమోదు చేసింది. మొదటి క్వార్టర్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం చెలాయించడంతో పాటు, రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. అయితే, భారత రక్షణ 0-0తో స్కోరును నిలుపుకునేందుకు బలంగా నిలిచింది. రెండవ క్వార్టర్‌లో నవనీత్ ఆటలోని ఏకైక గేమ్‌ను స్కోర్ చేయడంతో భారతదేశం ఆధిక్యంలో నిలిచింది. రెండవ అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ సాధించాలని తీవ్ర ప్రయత్నాలు చేశాయి, కానీ భారత్ జట్టు పట్టుదలతో గోల్ చేసి తమ స్వల్ప ఆధిక్యాన్ని విజయవంతంగా కాపాడుకుంది. చివరి క్వార్టర్‌లో, ఆస్ట్రేలియాకు కీలకమైన పెనాల్టీ కార్నర్ లభించింది, అయితే, వారు స్కోరును సమం చేసే అవకాశాన్ని వృధా చేసుకుని, విజయాన్ని భారత్ జట్టుకు అప్పగించింది. కాగా ఆస్ట్రేలియా మహిళల హాకీ జట్టుతో జరిగిన మొదటి రెండు ఆటల్లో భారత్ 0-2 మరియు 2-3 తేడాతో ఓడిపోయింది.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో మగిశాయి. విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా వాణిజ్య ఘర్షణలు తగ్గుముఖం పట్టిన వేళ మన సూచీలు రాణించాయి. భారత్ అమెరికా మధ్య కూడా త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ సరఫరాను పెంచేందుకు ఒపెక్‌ప్లస్ దేశాలు నిర్ణయించడంతో చమురు ధరలు భారీగా తగ్గాయి. ఇది కూడా సెంటిమెంట్‌ను బలపరిచింది. అదానీ గ్రూప్ షేర్లతో పాటు ఎంపిక చేసిన బ్యాంక్, ఆటో షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,661.62 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,049.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 294.85 పాయింట్ల లాభంతో 80,796.84 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 114 పాయింట్ల లాభంతో 24,461.15 వద్ద స్థిరపడిం ది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.27గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా, ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు ధర 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఇక అమెరికాకు భారత్ 'ఆపిల్'

**వాషింగ్టన్, మే 5:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల కారణంగా ఆ దేశ మార్కెట్‌ను భారత్ తయారీ ఆపిల్ ఫోన్లు ఆక్రమించ నున్నాయి. ఈ ఏడాది జూన్ త్రైమాసికం నాటికి భారత్‌లోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రా నిక్స్ ఫ్యాక్టరీల నుంచి కనీసం 12 14 బిలియన్ డాలర్ల ఫోన్లను అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ త్రైమాసికం తర్వాత కూడా ఇదే స్థాయిలో ఎగుమతులు చేయగలిగితే 2026 ఆర్థిక సంవత్సరానికి 40 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లు భారత్ ఎగుమతి చేసినట్లు అవుతుంది. మన దేశంలో తయారయ్యే 100 యాపిల్ ఫోన్లలో 80 ఫోన్లు అమెరికాకే చేరనున్నాయి. 2024లో జూన్ త్రైమాసి కంలో దాదాపు 1.1 కోట్ల ఐఫోన్లు విక్రయించాం. అంటే సగటున ఒక దాని ధర 1,100 బిలి యన్ డాలర్లు అనుకొన్నా దాని విలువ 12.1 బిలియన్ డాలర్లు. వాస్తవానికి ఆపిల్ అతి తక్కువ విక్రయాలు జరిపింది ఆ త్రైమాసికం లోనే. అంటే ఈసారి 12 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విక్రయిం చొచ్చు. ఇక భారత మార్కెట్లో ఈ ఫోన్ల డిమాండ్ చాలా వేగంగా పెరుగుతోంది అని ఓ నిపుణుడువెల్లడించాడు. ఇటీవల కంపెనీ సీఈవో టిమ్‌కుక్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా మార్కెట్లో జూన్ త్రైమాసికంలో విక్రయించే ఐఫోన్లలో అత్యధికంగా భారత్‌లో తయారైనవే ఉంటాయని.. అదేఐపాడ్స్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్‌లు, ఎయిర్‌పాడ్స్ వంటివి మాత్రం వియత్నాంనుంచి దిగుమతి చేసుకొంటామన్నారు. గతంలో భారత్‌లో తయారు చేసిన ఐఫోన్లు యూకే, తుర్కియే, జపాన్ వంటి మార్కెట్లకువెళ్లేవి. కానీ, వాటిని ఇప్పుడు రీరూట్ చేశారు. ఇప్పుడు ఎగుమతుల డిమాండ్‌ను అందుకోవా లంటే యాపిల్ భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 22 బిలియన్ డాలర్ల నుంచి గణనీయంగా పెంచాల్సి ఉంటుంది.

## అతిథ్య రంగంలో కోటిన్నర ఉద్యోగాలు



**న్యూఢిల్లీ, మే 5:** ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభిస్తే దేశీయంగా రెస్టారెంట్ రంగం 2028 నాటికి 1.5 కోట్ల మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలదని నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఎఐ) వైస్ ప్రెసిడెంట్ జొరావర్ కల్రా తెలిపారు. ఇందుకోసం పరిశ్రమ హోదా కల్పించాలని, జీఎస్టిపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాల్లాంటివి ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం 85లక్షల మంది ఈ రంగంలో ఉద్యోగావకాశాలు పొందుతున్నా రు. ఎన్ఆర్ఎఐలో సుమారు 5 లక్షల రెస్టారెంట్లకు సభ్యత్వం ఉంది. సొంత ప్రైవేట్- లేబుల్ బ్రాండ్లతో క్విక్ కామర్స్ విభాగం లో దూసుకెళ్లిపోతున్న స్విగ్గీ, జొమాటో లాంటి ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్లతో నెలకొన్న వివాదం సామరస్యంగా సద్దుమణుగుతుందని కల్రా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఇండియా ఫుడ్‌సర్వీ సెస్ రిపోర్ట్ 2024అంచనా ప్రకారం ఈరంగం విలువ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.5,69 లక్షల కోట్లు. ఇది 2028 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.7.76 లక్షల కోట్లకు పెరుగు తుందని అంచనా వేసింది. రెస్టారెంట్ రంగా న్ని అభివృద్ధి చేసే సాంకే తిక అంశాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ రంగం ప్రపంచ ఆర్థికవ్యవస్థలో డైనమిక్‌గా వ్యవహరిస్తోం ది. వీటి కార్యకలాపాలను పెంచడంలో సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుంది. డిజిటల్ పేమెంట్ సొల్యూషన్స్, ఇది క్లౌడ్-ఆధారిత నిర్వహణ సాఫ్ట్‌వేర్‌లో ట్రాకింగ్‌ను క్రమబద్ధీకరించడానికి, వ్యర్థాలు, నిర్వహణ ఖర్చులను తగ్గించడానికి సహాయపడుతుంది.

## డాలర్‌కు ప్రమాదం: వారెన్ బఫెట్

**ముంబై, మే 5:** ప్రపంచ దిగ్గజ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ తాజాగా జరిగిన తన కంపెనీ బర్క్‌షైర్ హాత్‌వే వాటాదారుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అమెరికా ఆర్థిక లోటుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పెట్టుబడిదారులు అమెరికా డాలర్‌ను కాకుండా ఇతర కరెన్సీల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. అమెరికా ఆర్థికలోటు సమస్య ఎప్పటి నుంచో పరిష్కారం లేకుండా పోయిందని, భవిష్యత్తులోనూ మరో 2లేదా 20 యేళ్లయినా ఇలాగే ఉంటుందేమో అన్నారు. అమెరికా ఆర్థిక లోటు నిలకడలేనిదని, నియం త్రించలేని స్థాయికి చేరిందని వారెన్ బఫెట్ వాటాదారు లతో చెప్పారు. ప్రస్తుతం అమెరికా ఆర్థికలోటు 7శాతం ఉంది. ట్రంప్ ప్రభుత్వాన్ని ప్రస్తావించకుండానే, వాణిజ్యాన్ని ఆయుధంగా ఉపయోగించకూడదని బఫెట్ అభిప్రాయపడ్డారు. డాలర్‌కు సంబంధించి, పతనమయ్యే అవకాశంఉన్న కరెన్సీని ఏపెట్టుబడిదారులు కొనలేరు. చాలామంది ఇన్వెస్టర్లలో ఇతర కరెన్సీని ఏ పెట్టుబడి పెట్టాలనే ఆలోచన పెరిగిందని తెలిపారు. అమెరికా ఆర్థిక విధానాలు, పెరుగుతున్న అధికార అసమర్థత, వాణిజ్య విధానం రాజకీయ ఆయుధంగా మారుతుండడం వంటిఅంశాలు డాలర్‌పై ప్రతి కూల ప్రభావం చూపుతున్నాయని బఫెట్ వివరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps